www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్  సంపుటి : 16  సంచిక : 189  శనివారం, ఏప్రిల్ 04, 2026 , పేజీలు - 12  వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## ఉమ్మడి పౌరస్మృతితో చొరబాటు దారులకు చెక్



### వారు ఇక్కడ నాలుగేసి పెళ్లిళ్లు చేసుకోకుండా అడ్డుకట్ట

### అసోం ఎన్నికల ప్రచారంలో అమిత్ షా

**గువాహటి, ఏప్రిల్ 3 :** చొరబాటుదారులు నాలుగు పెళ్లిళ్లు చేసుకోకుండా ఉమ్మడి పౌరస్మృతి తో అడ్డుకునే వీలుంటుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. అస్సాంలోని గోల్‌పాడాలో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో అమిత్‌షా మాట్లాడుతూ, తిరిగి తాము అధికారంలోకి వస్తే అక్రమ చొరబాట్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. గిరిజనాభివృద్ధికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అస్సాం ముఖ్యమంత్రి హిమంత

మిగతా2లో...

## గ్రూప్–1 ఆశావహులకు ఊరట

- సుప్రీం తీర్పును స్వాగతించిన సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 3 :** తెలంగాణ గ్రూప్–1 ఉద్యోగ నియామకాల విషయంలో భారత అత్యున్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నానని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇది ఉద్యోగ నియామకాల పట్ల తమ ప్రభుత్వ పారదర్శకతకు, చిత్తశుద్ధికి గుర్తింపుగా భావిస్తున్నానని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొలువుల కోసం ఏండ్లకు ఏండ్లు కండ్లు కాయలు కాచేలా ఎదురుచూసి,

మిగతా2లో...

## ఎపిలో ఒక్కసారిగా మారిన వాతావరణం

### పలు జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం

### ఈదురుగాలులు కూడా ఉంటాయని హెచ్చరిక



**అమరావతి, ఏప్రిల్ 3 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అత్యవసర హెచ్చరిక జారీ చేసింది. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు,

మిగతా2లో...

## టెక్స్‌టైల్ రంగంలో తెలంగాణ అగ్రగామి

- ఇక్కడ పెట్టుబడులు పెట్టేవారికి ప్రోత్సహిస్తాం
- చేనేత, ముత్యాలకు పెట్టింది పేరు తెలంగాణ
- ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్



**హైదరాబాద్, ఏప్రిల్ 3 :** తెలంగాణ రైజింగ్‌లో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఉత్తమ వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉంది. అనేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా కొనసాగుతోంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే మా లక్ష్యం. పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలూ కల్పిస్తాం. టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదు.. చేనేతలకు జీవితం. దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతాం. ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారింది. చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తాం. పర్యావరణ పరిరక్షణెళి మా తొలి ప్రాధాన్యం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన టెక్స్‌టైల్ రంగ ప్రముఖులకు స్వాగతం పలుకుతూ, తెలంగాణను ప్రపంచ వస్త్ర రంగ పటంలో అగ్రస్థానంలో

మిగతా2లో...



## కల్తీ మామిడి పండ్లతో జాగ్రత్త

### - కార్బైడ్ మామిడి పల్లను గుర్తించండి: సజ్జన్నార్

**హైదరాబాద్, ఏప్రిల్ 3 :** మామిడిపండ్ల సీజన్ ప్రారంభం అయ్యింది. నగరంలో నోరూరించే పళ్లు కనిపిస్తున్నారు. ఇదే అదనుగా కొందరు వ్యక్తులు కల్తీ మామిడి విక్రయాలకు పాల్పడటం ఆందోళనకు గురిచేసే విషయం. మామిడి పండ్లను కాల్షియం కార్బైడ్ రసాయనాలతో

మిగతా2లో...

## రాఘవచద్దాను తొలగిస్తూ ఆప్ నిర్ణయం

- సభలో మాట్లాడే అవకాశం ఇవ్వరాదని లేఖ
- ఆప్ తీరుపై మండిపడ్డ రాఘవ్ చద్దా
- ప్రజా సమస్యలపై గొంతెత్తితే తట్టుకోలేరా?
- వీడియో విడుదల చేసిన రాఘవ్ చద్దా



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 :** రాజ్యసభలో ఆమ్‌ఆద్మీ పార్టీ ఉపనేతగా ఉన్న రాఘవ్ చద్దాను ఆ పదవి నుంచి ఆప్ తొలగించడం తీవ్ర వివాదాస్పదమైంది. దీనిపై ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా తాజాగా స్పందించారు. తానేం తప్పు చేశానంటూ పార్టీని బహిరంగంగా ప్రశ్నించారు. ఇలాంటి ప్రయత్నాలతో తన గళాన్ని అణచివేయగలరేమో

మిగతా2లో...



## భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో అస్త్రం

### అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' జలప్రవేశం

### విశాఖలో ప్రారంభించిన కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

**విశాఖపట్నం, ఏప్రిల్ 3 :** భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో అస్త్రం చేరింది. అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' శుక్రవారం జలప్రవేశం చేసింది. విశాఖ నేవల్ డాక్ యార్డులో జరిగిన కార్యక్రమంలో

మిగతా2లో...

## స్కూల్ ఫీజుల నియంత్రణ చట్టం చేయాలి

- ఆనాడు మాట్లాడినా రేవంత్ ఇప్పుడు మాట్లాడడం లేదు
- టిఆర్ఎస్ పేరు ఖాళీగా ఉంది..ఎవరైనా వాడుకోవచ్చు
- జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్,ఏప్రిల్ 3 :** రాష్ట్రంలో స్కూల్ ఫీజుల గొడవ నడుస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లా డుతూ.. రాష్ట్రంలో 39,640 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. వీటిలో 12,061 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయన్నారు. సీబీఎస్సీ సెంట్రల్ సిలబస్ ఉన్న స్కూల్స్‌లో 25 నుంచి 30 శాతం ఫీజులు పెంచి ఇప్పటినుంచే

మిగతా2లో...

## గిరిజనుల రిజర్వేషన్లు పెంచాం

### - తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చాం

### ఫీజు రియంబర్స్‌మెంట్ కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం: బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



**నారాయణపేట,ఏప్రిల్ 3 :** గిరిజనులకు ఉన్న 6 శాతం రిజర్వేషన్‌ని 10 శాతానికి పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనతా ఆయనకే దక్కుతుందన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం బావోజీ జాతరకు మాజీ మంత్రులు హరీశ్ రావు, శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..'లోక్ మసంద్ మహారాజ్ జాతరకు రావడం సంతోషంగా ఉంది. ఈ ప్రాంతానికి రూ. 8 కోట్లతో బ్రిడ్జి వేయించింది మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి. ఈ దేవాలయ అభివృద్ధికి, గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ ఎంతో చేశారు. మా తండాలో

మిగతా2లో...

## రెండో విడత రైతుభరోసాకు రంగం సిద్ధం

పంపిణీ కోసం సుమారు రూ. 2,650 కోట్లు అవసరం నిధులు సమకూర్చాలని సిఎం రేవంత్ ఆదేశం



**హైదరాబాద్, ఏప్రిల్ 3 :** తెలంగాణలోని సాగునీటి అవసరాలు, పెట్టుబడి కోసం ఎదురు చూస్తున్న రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఊరటనిచ్చే నిర్ణయం తీసుకుంది. యాసంగి సీజన్ పెట్టుబడి సాయం కింద అందించే 'రైతు భరోసా' రెండో విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ముహూర్తం ఖరారైంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఒత్తిడిలో ఉన్నప్పటికీ, రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ అడుగు వేస్తోంది. రెండో విడత పంపిణీ కోసం సుమారు రూ. 2,650 కోట్ల భారీ మొత్తాన్ని సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు, రుణాల చెల్లింపులు పూర్తయిన వెంటనే..

మిగతా2లో...

# ఎపిలో ఒక్కసారిగా మారిన వాతావరణం

(మొదటి పేజీ తరువాయి)

పోలవరం జిల్లాల్లో వర్ష ప్రభావం ఎక్కువగా ఉండనుందని, ఆయా జిల్లాల యంత్రాంగం ఇప్పటికే అప్రమత్తమైంది.వర్షంతో పాటు గంటకు 40 నుండి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపంలో ఉండవద్దని సూచించారు. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాల్లో ఉన్నవారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, పొలాల్లో పనిచేసే రైతులు, పశువుల కాపరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అత్యవసర పనులు ఉంటే తప్ప బయటకు రావొద్దని, ప్రయాణాలను వాయిదా వేసుకోవడం ఉత్తమమని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు, నదీ పరివాహక ప్రాంతాల వారు స్థానిక అధికారుల సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మరో వైపు తెలంగాణలోనూ రానున్న 3 రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవనున్నాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. శుక్రవారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉంది. శనివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, సిరిసిల్ల, జనగామ జిల్లాల్లో వర్షం పడే అవకాశముంది. ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, జనగామ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# రాఘవచద్దాను తొలగిస్తూ ఆప్ నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

గానీ.. తనను ఓడించలేరంటూ ఓ వీడియో సందేశం విడుదల చేశారు. పార్లమెంట్‌లో నాకు ఎప్పుడు మాట్లాడే అవకాశం లభించినా.. ప్రజా సమస్యలనే లేవనెత్తుతా. బహుశా నేను ప్రస్తావించే అంశాలను సభలో సాధారణంగా చర్చించరేమో. కానీ, ప్రజా సమస్యలను ఎత్తిచూపడం ఏమైనా నేరమా అని నిలదీశారు. నేనేమైనా తప్పు చేశానా? పార్లమెంట్‌లో నాకు మాట్లాడే అవకాశం ఇవ్వొద్దని మా పార్టీ స్వయంగా రాజ్యసభ సెక్రటరీకి చెప్పింది. అందుకే ఈ రోజు నేను ఈ ప్రశ్నలు అడగాల్సి వచ్చింది. ఎయిర్‌పోర్టుల్లో ఆహార ధరలు, గిగ్ వర్కర్ల సమస్యలు, టోల్ ప్లాజా దోపిడీ, టెలికాం కంపెనీల రీఛార్జ్ విధానాల సమస్యలను లేవనెత్తితే.. అది ఆమ్‌ఆద్మీ పార్టీకే ప్రయోజనం కదా అని అన్నారు. మొన్నటికి మొన్న వివిధ రకాల పన్నులుపై నిలదీశారు. దీనివల్ల పార్టీకి ఏం నష్టం జరుగుతోంది? ఎందుకు నన్ను మాట్లాడకుండా అడ్డుకుంటున్నారు? ఇలాంటి చర్యలతో నా గళాన్ని మీరు అణచివేయగలరు. కాని, ఇది నా ఓటమి కాదు. ప్రజలు నా పక్షాన ఉన్నారు. వారికోసం ఎంత దూరమైనా వెళ్తా. నేను నది లాంటి వాడిని. సమయం వచ్చినప్పుడు వరదలా విరుచుకుపడతా అని రాఘవ్ చద్దా తన వీడియోలో పేర్కొన్నారు. రాజ్యసభలో ఆమ్‌ఆద్మీ పార్టీ డిప్యూటీ లీడర్‌గా రాఘవ్ చద్దాను తొలగించిన ఆప్.. ఆ హోదాలో మరో ఎంపీ అశోక్ మిత్తల్‌ను నియమించింది. ఆప్ నిర్వహిస్తున్న కార్యకలాపాలకు చద్దా దూరంగా ఉంటుండటం, పార్టీ కార్యక్రమాలపై స్పందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. రాఘవ్ చద్దా భాజపాలో చేరనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తోన్న వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం తీవ్ర చర్చనీయాంశ మైంది.ఎంపి రాఘవ చద్దాని ఉపనాయకుడి పదవి నుంచి తొలగించాలని గురువారం రాజ్యసభ సచివాలయానికి ఆ పార్టీ లేఖ రాసింది. సభలో రాఘవ చద్దాని మాట్లాడనివ్వకూడదని కూడా ఆ లేఖలో ఆప్ పేర్కొంది. దీనిపై ఆప్ ఎంపి రాఘవ్‌చద్దా శుక్రవారం స్పందించారు. పార్లమెంటులో ప్రజా సమస్యలను లేవనెత్తడం నేరమా? నేను ఏదైనా తప్పు చేశానా? అని ఆప్‌ని ప్రశ్నించారు. ఈ మేరకు ఓ వీడియోను ఆయన శుక్రవారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. నాకు ప్రజల మద్దతు ఉంది. నా మౌనాన్ని నా ఓటమిగా పొరపాటు పడకండి అని రాఘవ్ చద్దా వీడియోలో తెలిపారు.

# భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో అస్త్రం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా దీన్ని కమిషన్ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్, నౌకాదళ అధిపతి దినేశ్ కె.త్రిపాఠి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టెల్త్ సాంకేతికతతో రూపొందించిన ఈ ఫ్రిగేట్ భారత సముద్ర సరిహద్దు రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. నీలగిరి శ్రేణి 17-ఏలో నాలుగో ప్రాజెక్టుగా ఈ యుద్ధనౌకను ముంబయిలోని మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్)లో నిర్మించారు. స్వదేశీ ఆధునిక సాంకేతికత వినియోగంలో 75 శాతానికిపైగా సూక్ష్మ,చిన్న మధ్య తరహా పారిశ్రామిక రక్షణ ఉత్పత్తుల తయారీ సంస్థలు భాగస్వామ్యం అయినట్లు నేవీ (ఎనిటతిజీని ఔజీలా) వర్గాలు పేర్కొన్నాయి. శత్రువుల రాడార్‌లకు కనిపించకుండా పనిచేసే సామర్థ్యం ఈ వార్‌షిప్ ప్రత్యేకత. ఐఎన్ఎస్ తారాగిరిని గతేడాది నవంబరు 28న నేవీకి అప్పగించారు. 149 మీటర్ల పొడవు, 17.8 మీటర్ల వెడల్పుతో 6,670 టన్నుల బరువుండే ఐఎన్ఎస్ తారాగిరి కంబైన్డ్ డీజిల్/గ్యాస్ ఆధారిత ప్లాంటుతో సముద్ర జలాల్లో గంటకు 28 నాట్స్ వేగంతో ప్రయాణించగలదు. ఇందులో నిశ్శబ్ద ఫిరంగులతో కూడిన ఆధునిక టెక్నాలజీ ఉంది. బరాక్-8 వంటి విమాన విధ్వంసక, 8 బ్రహ్మోస్ నౌకా విధ్వంసక క్షిపణులు ఇందులో ఉన్నాయి. యాంటీ సబ్‌మెరైన్ వార్ఫేర్ వ్యవస్థతోపాటు, శత్రువుల జాడను, ముప్పును ముందే పసిగట్టే రాడార్ వ్యవస్థ ఉంది. అరిదమన్ అనేది ఒక పదం కాదని.. ఒక శక్తి అని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభివర్ణించారు. భారత్ మూడో స్వదేశీ అణు సబ్‌మెరైన్ అరిదమన్ అని తెలిపారు. దీంతో సముద్ర ఆధారిత అణు నిరోధకశక్తి మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో పని చేస్తున్న నావెల్ సైన్స్ అండ్ టెక్నాలజీ లెబొరేటరీ (ఎన్ఎస్‌టీఎల్)ను రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. అందులోని కావిటేషన్ టన్నెల్‌కు సైతం ఆయన శంకుస్థాపన చేశారు. 2016లో ఐఎన్ఎస్ అరిహంత్, 2024 ఆగస్టులో ఐఎన్ఎస్ అరిఘాట్‌ల సరసన తాజాగా ఐఎన్ఎస్ అరిదమన్ చేరింది. అరిదమన్ చేరికతో.. అణుశక్తితో నడిచే బాలిస్టిక్ క్షిపణి జలాంతర్గాములను సొంతంగా నిర్మించి, నిర్వహిస్తున్న అగ్రరాజ్యాలు అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా వంటి ఎంపిక చేసిన దేశాల క్లబ్‌లో భారత్ చేరింది. ఈ జలాంతర్గాములు శత్రువుల కంటపడకుండా నెలల తరబడి సముద్రగర్భంలో ఉంటాయి. శత్రు దేశాల నుంచి అణు దాడి జరిగితే.. సముద్రం లోపలి నుంచే దీటుగా ఇవి బదులిస్తాయి.

# టెక్స్‌టైల్ రంగంలో తెలంగాణ అగ్రగామి

(మొదటి పేజీ తరువాయి)

నిలిపేందుకు ప్రభుత్వ దార్శనికతను పంచుకున్నారు.తెలంగాణకు వస్త్ర రంగంతో ఉన్న చారిత్రక అనుబంధాన్ని గుర్తుచేశారు. భారతదేశానికి అత్యుత్తమ వస్త్రాలను తయారు చేసిన గొప్ప చరిత్ర ఉంది. తెలంగాణ గర్వంగా చెబుతోంది.. టెక్స్‌టైల్ మన డిఎన్ఎలోనే ఉంది. నిజాం కాలంలోనే ప్రపంచ నలుమూలల నుండి వ్యాపారులు హైదరాబాద్ కు వచ్చి వస్త్రాలు, ముత్యాలు కొనుగోలు చేసేవారు అని ఆయన పేర్కొన్నారు. కేవలం పరిశ్రమగానే కాకుండా, ఇది లక్షలాది మందికి జీవనాధారమని.. పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, వరంగల్ దుర్రీస్ వంటివి మన సంస్కృతికి ప్రతీకలని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047' గురించి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధిపై స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను వివరిస్తూ, 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను సీఎం ప్రకటించారు. ఇందులో భాగంగా 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే లక్ష్యం అని పేర్కొన్నారు. ఇంకా 2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాలోనే టెక్స్‌టైల్ రాజధానిగా మార్చడమే మా సంకల్పం అని అన్నారు. అలాగే వరంగల్‌లో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ద్వారా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పత్తి నాణ్యతకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని, పత్తి ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రగామిగా ఉందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడిదారులకు ఆయన పిలుపునిస్తూ.. 'మీకు విజన్ ఉంటే, మేము మీకు సరైన భాగస్వాములం. డీప్ టెక్, ఫార్మా, ఏరోస్పేస్ వంటి రంగాల్లో ఇప్పటికే ముందంజలో ఉన్న తెలంగాణ, ఇప్పుడు టెక్స్‌టైల్ ఎకోసిస్టమ్ ను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. మరోవైపు హైదరాబాద్ ఇప్పుడు ప్రపంచ సినిమా నిర్మాణ కేంద్రంగా ఎదుగుతోందని, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలు ఇక్కడ స్టూడియోలను ప్రారంభించడాన్ని ఆయన ప్రస్తావించారు. టాలీవుడ్, బాలీవుడ్ మాత్రమే కాక హాలీవుడ్ కూడా హైదరాబాద్ ను కేంద్రంగా చేసుకుంటున్న తరుణంలో సినిమా రంగానికి అవసరమైన ఫ్యాషన్ ను కూడా తెలంగాణ నుంచే అందించేలా ప్రోత్సహిస్తామని చెప్పారు.

# కేరళంలో రేవంత్ అబద్ధాల ప్రచారం

- ఆరు గ్యారెంటీలపై అబద్ధాలతో మోసం
- కెసిఆర్ లాగే అబద్ధాల ప్రచారం అందుకున్న రేవంత్
- తెలంగాణలో అమలు చేయని పథకాలను ప్రచారం చేస్తారా..?
- ఇది క్షమించరాని మహాపరాధం...ప్రజలను మోసం చేసే యత్నం
- సిఎం రేవంత్ ప్రచారంపై మండిపడ్డ కిషన్ రెడ్డి



హైదరాబాద్, ఏప్రిల్ 3 : కేరళలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాల ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించారని, ఇది తెలంగాణ ప్రజలను మోసం చేయడమేనని రేవంత్ పర్యటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేరళం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రేవంత్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలు తెలంగాణలో పూర్తిగా విఫలమయ్యాయని.. ఒక్క పథకం కూడా సమర్థవంతంగా అమలు కాలేదన్నారు. అమలు చేయని పథకాలను అమలు చేసినట్టు చెప్పడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డివి మోసం చేసే రాజకీయాలు. గతంలో కేసీఆర్ ఎలా హామీలు ఇచ్చి అమలు చేయలేదో, ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే మార్గంలో నడుస్తున్నారు. అమలు చేయకపోయినా 'చేశామని అనుకోండి' అనే ధోరణి ప్రమాదకరం అని హెచ్చరించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పారు, ఇచ్చారా?. పెన్షన్లు రూ.2,000 నుంచి రూ.4,000 చేస్తామని, దివ్యాంగులకు రూ.3,000 నుంచి రూ.6,000 చేస్తామని చెప్పారు, అమలు చేశారా?. దళిత కుటుంబాలకు రూ.12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు.. ఇచ్చారా?. బీసీలకు రూ.లక్ష కోట్లు కేటాయిస్తామని చెప్పారు.. రెండు సంవత్సరాల పాలనలో ఒక్క ఏడాది కూడా రూ.20 వేల కోట్లు ఇవ్వలేకపోయారు. ఇవన్నీ కేరళ ప్రజలకు చెప్పగలరా?. తెలంగాణలో పెళ్లయిన ఆడబిడ్డలకు తులం బంగారం ఎక్కడ?. ఉచిత ఎలక్ట్రిక్ స్కూటర్లు ఎక్కడ?. నిరుద్యోగ యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ?. నిరుద్యోగ భృతి ఎక్కడ?. ఈ హామీలన్నీ ఎక్కడికి పోయాయి?. ఇవన్నీ చేయకపోయినా.. గ్యారెంటీలు అమలు చేశామని కేరళంలో రేవంత్ రెడ్డి చెప్పడం ఎంత పెద్ద మోసమో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ మాటలను నమ్మకండి. ఇప్పటికే లెఫ్ట్ పార్టీలు కేరళం ప్రజలను మోసం చేశాయి. గత 10 సంవత్సరాలుగా అభివృద్ధిని అడ్డుకున్నాయి. ఇప్పుడు కాంగ్రెస్ వస్తే అవినీతి మరింత పెరుగుతుందన్నారు. రేవంత్ రెడ్డి మాటలకు కేరళంలో విలువ లేదు. ఆయన ఎందుకు అక్కడికి వెళ్లారో అందరికీ తెలుసు. తెలంగాణ నుంచి డబ్బులు పంపుతున్నారనే అనుమానాలు ప్రజల నుంచి వస్తున్నాయి. అందుకే ఆ పార్టీ నాయకులను అక్కడికి పిలుస్తున్నారు. ఉపన్యాసాలు ఇవ్వమని పిలుస్తున్నారు

# ఉమ్మడి పౌరస్మృతితో చొరబాటు దారులకు చెక్

(మొదటి పేజీ తరువాయి)

బిశ్వశర్మ సమగ్ర మ్యాప్ సిద్ధం చేశారని అమిత్‌షా తెలిపారు. దీనిని ముందుకు తీసుకువెళ్లి, సమర్థవంతంగా అమలు చేయాలంటే బీజేపీకే ప్రజలు ఓటు వేయాలని కోరారు. మోదీ నాయకత్వంలో తొలిసారి గిరిజన మహిళ దేశ అధ్యక్షురాలు అయిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నడూ ఆదివాసీ మహిళలను రాష్ట్రపతి చేయలేదని, మోదీ వచ్చాక పరిస్థితి మారిందని, ద్రౌపది ముర్మ దేశానికి తొలి పౌరురాలు అయ్యారని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో యూసీసీని బలవంతంగా రుద్దుతున్నారంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారంలో నిజం లేదన్నారు. యూసీసీ నుంచి ఆదివాసీ ప్రాంతాలను మినహాయిస్తామని చెప్పారు. పొరుగున్న ఉన్న మేఘాలయాలో చొరబాటుదారులు ఇటీవల గరో హిల్స్ అటానమస్ జిల్లా కౌన్సిల్‌లో గిరిజన మహిళలను పెళ్లాడి రాజకీయ పలుకుబడిని సంపాదించే ప్రయత్నం చేశారని, ఇది ఉద్రిక్తతలకు దారితీసిందని అమిత్‌షా చెప్పారు. అస్సాంలో తమకు మరో ఐదేళ్లు అధికారం ఇస్తే యూజీసీని అమలు చేయడంతో పాటు చొరబాటుదారుల నుంచి రాష్ట్రానికి విముక్తి కల్పిస్తామని భరోసా ఇచ్చారు. అస్సాంలో శాంతిని బీజేపీ పునరుద్ధరించిందని, కాంగ్రెస్ తిరిగి వచ్చినా, కొన్ని సీట్లలో నెగ్గినా కూడా తిరిగి రాష్ట్రంలో అస్థిరత నెలకొంటుందని హెచ్చరించారు. అస్సాం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# గ్రూప్-1 ఆశావహులకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

కన్నవారి కష్టంపై ఆధారపడలేక, కొలువు వస్తుందో రాదో అన్న దిగులుతో పదేండ్లు కాలం వెళ్లదీసిన గ్రూప్-1 ఆశావహులకు ఇది పెద్ద ఊరట అని తెలిపారు. ప్రజా ప్రభుత్వం వచ్చీరావడంతోనే నోటిఫికేషన్ ఇచ్చి, పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలో నియామక పత్రాలు అందజేసిందని గుర్తు చేశారు. ఈ నియామకాలను అడ్డుకోవాలనుకున్న దుష్ట శక్తుల కుట్రలను కుతంత్రాలను ఛేదించి, రాష్ట్ర పునర్నిర్మాణంలో తొలి గ్రూప్-1 అధికారులుగా యువతను భాగస్వాములను చేశామని తెలిపారు. వారికి మరోసారి అభినందనలు ప్రకటించారు. ప్రభుత్వ ఆలోచనలు, సంకల్పానికి అనుగుణంగా టీజీపీఎస్సీ వ్యవస్థను ప్రక్షాళన చేసి, నిరుద్యోగ యువతకు వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని పునరుద్ధరించి, అత్యంత పారదర్శకంగా ఈ నియామకాలను పూర్తి చేసిన టీజీపీఎస్సీ చైర్మెన్, ఉద్యోగులు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# రెండో విడత రైతుభరోసాకు రంగం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ఈ నిధులను సేకరించే పనిలో యంత్రాంగం నిమగ్నమైంది. మొత్తం రూ. 9,000 కోట్ల అవసరం ఉన్న ఈ పథకాన్ని, నిధుల లభ్యతను బట్టి ప్రభుత్వం మూడు విడతల్లో పూర్తి చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే ఎకరం లోపు ఉన్న రైతులకు మొదటి విడత నిధులు అందగా, ఇప్పుడు ఒకటి నుంచి ఐదు ఎకరాల వరకు సాగు భూమి ఉన్న రైతులకు ఈ నెల రెండో వారంలో నగదు జమ కానుంది. ఐదు ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న రైతులకు ఈ నెలాఖరు కల్లా వారి వాటా నిధులు అందుతాయి. ప్రస్తుతం అమలులో ఉన్న విధానం ప్రకారం, ప్రతి ఎకరాకు సాగు ఖర్చుల కోసం ప్రభుత్వం రూ. 6,000 ఆర్థిక సాయం అందిస్తోంది. నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకే ఈ నగదు బదిలీ కానుండటంతో ఎక్కడా జాప్యం లేకుండా రైతులకు మేలు జరుగుతుంది.

# కల్తీ మామిడి పండ్లతో జాగ్రత్త

(మొదటి పేజీ తరువాయి)

కృత్రిమంగా పండించి విక్రయిస్తున్న వ్యాపారుల పట్ల జాగ్రత్త అవసరం. ఈ కల్తీ పండ్ల వల్ల ఆరోగ్య సమస్యలు రావడమే కాకుండా క్యాన్సర్ ముప్పు పొంచి ఉంటుందంటున్నారు నిపుణులు. ఈ విషయమై హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ.సజ్జనార్ ఎక్స్ వేదికగా స్పందించారు. వేసవి కాలం రాకతో మామిడి మార్కెట్‌లో సందడి చేస్తోందని సజ్జనార్ అన్నారు. అయితే.. నోరూరించే ఈ ఫలాల మాటున ప్రాణాంతకమైన విషకోరలు దాగున్నాయన్న నిజాన్ని ప్రజల మరవకూడదని హెచ్చరిస్తూ.. 'కల్తీ మామిడి పండ్లతో తస్మాత్ జాగ్రత్త!' అని ఎక్స్ వేదికగా వివరించారు. మార్కెట్లలో ఎక్కడైనా కల్తీ మామిడి పండ్లను విక్రయించినా, ఆ సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100కి గానీ, హెచ్-ఫాస్ట్ ఫోన్ నంబర్ 8712661212కు కాల్ చేయాలని సజ్జనార్ సూచించారు.

# గిరిజనుల రిజర్వేషన్లు పెంచాం

(మొదటి పేజీ తరువాయి)

మా రాజ్యం అంటే ఎవ్వరూ పట్టించుకోలేదు. తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌ది. అన్ని రంగాల్లో కేసీఆర్ వారికి రిజర్వేషన్లు తెచ్చారు. గిరిజనులకు ఇప్పుడు కాంగ్రెస్ చేసింది గుండు సున్నా. ఎస్సీ, ఎస్టీలకు డిక్లరేషన్ ఇచ్చి వారు చేసిందేమీ లేదు. రూ.2,730 కోట్లు ఎస్టీలకు బ్జడెట్‌లో పెట్టి కేవలం రూ.50 కోట్లే ఖర్చు చేశారు.గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.. ఒక్కరికీ ఇవ్వలేదు. పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యకు దూరం చేస్తున్నారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.వేల కోట్లు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు కూడా ఇవ్వడం లేదని ఆక్షేపించారు. సంత్ సేవాలాల్ కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఎస్టీల ఓట్లు కావాలిగానీ, వాళ్ల సంక్షేమం పట్టించుకోరా?అని ప్రశ్నించారు. కేరళలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేశామని బడాయి మాటలు చెబుతున్నారని విమర్శించారు.

## స్కూల్ ఫీజుల నియంత్రణ

# చట్టం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వసూలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ఉన్నప్పుడు ఫీజు నియంత్రణ చట్టం చేయాలని రేవంత్ రెడ్డి పదే పదే మాట్లాడారని గుర్తుచేశారు. ఎవరెంత తిన్నారంటూ అసెంబ్లీలో చర్చ చేసుకున్నారే తప్ప ఫీజుల నియంత్రణపై మాట్లాడలేదని విమర్శించారు. ప్రత్యేక అసెంబ్లీ నిర్వహించి ఫీజు నియంత్రణ చట్టం వెంటనే తేవాలని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఫీజులను పెంచుతున్నాయే తప్ప టీచర్లకు మాత్రం జీతాలు పెంచరని విమర్శించారు. ప్రైవేట్ కాలేజీల్లో ఆహార నాణ్యతను ప్రభుత్వం పట్టించుకోదా అని ప్రశ్నించారు. ప్రైవేట్ పాఠశాలలు, ఆసుపత్రులను సీఎం ప్రారంభిస్తున్నారని... వాళ్ళ దోపిడిని ఎంకరేజ్ చేస్తున్నారా అంటూ నిలదీశారు. ప్రైవేట్ స్కూల్స్ దోపిడీని కంట్రోల్ చేయాలని ప్రభుత్వాన్ని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే స్కూల్స్ ముందు ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. 'అన్ని శాఖలకు ముఖ్యమంత్రే మంత్రిగా ఉండటం మన కర్మ' అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో తనను నిజామాబాద్‌కు పరిమితం చేశారని అన్నారు. ఆంధ్రా, నార్త్ ఇండియా వాళ్ళు ఇక్కడ విద్యా సంస్థలు నెలకొల్పినా తెలంగాణ వాళ్ళకే అవకాశం ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు.అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని.. అధిక ఫీజుల వసూళ్లను కట్టడి చేయాలని కోరారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాత పేరు, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరు ఫ్రీ అయిందని.. ఇప్పుడు దాన్ని ఎవరైనా వాడుకోవచ్చన్నారు. ఆచార్య జయశంకర్ సిద్దాంతాల ప్రకారమే తమ పార్టీ నడుస్తుందని చెప్పారు. తమ పార్టీకి బిహార్ సిద్దాంతకర్త అంటూ ఎవరూ లేరన్నారు. బీఆర్ఎస్ ప్రస్తుతం నిద్రావస్థలో ఉందని విమర్శించారు.

## ఇంట్లో బల్లులు తిరుగుతుంటే ఇరిటేషన్‌గా ఉందా.. అయితే ఈ టిప్స్ మీ కోసమే..!



ఇంట్లో బల్లులు (గాఅఓఖతీంం) తిరుగుతుంటే కొందరికి ఒల్లు జలదరిస్తుంది. కొందరు అవి వంటల్లో ఎక్కడ పడుతాయోనని భయాందోళనకు గురవుతుంటారు. ఈ సమస్యకు చెక్ పెట్టాలంటే కొన్ని చిన్నచిన్న టిప్స్ పాటిస్తే సరిపోతుంది. ఇంటిని శుభ్రంగా ఉంచుకోవడం, బల్లులకు పడని పదార్థాలను ఇంట్లో ఉంచడం ద్వారా సమస్యకు చెక్ పెట్టవచ్చు. మరి బల్లికి పడని ఆ పదార్థాలేమిటో, పాటించాల్సిన టిప్స్ ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..

1. చల్లదనంబల్లులు చల్లదనాన్ని భరించలేవు. ఇవి ఎక్కువగా వేడిగా ఉండే ప్రదేశాల్లో ఉండటానికే ఇష్టపడుతాయి. వేడిగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా చల్లబడితే బల్లులు తట్టుకోలేవు. కాబట్టి ఇంట్లో అప్పుడప్పుడు ఏసీని పెంచండి. దాంతో బల్లులు కనిపించకుండా పోతాయి. లేదంటే ఓ స్ప్రే బాటిల్‌లో చల్లటి నీళ్లు తీసుకుని వాటిపై స్ప్రే చేసినా బల్లులు పారిపోతాయి. 2. నిమ్మ నిమ్మ లాంటి సిట్రస్ జాతి మొక్కల వాసన కేవలం బల్లులే కాదు, ఏ పురుగులకు కూడా పడదు. సిట్రస్ పండ్లను, ఆకులను బల్లులు, పురుగులు అసహ్యించుకుంటాయి. కాబట్టి నిమ్మకాయ ముక్కలనుగానీ, నిమ్మ ఆకులనుగానీ బల్లులు తిరిగేచోట పెడితే అవి రాకుండా ఉంటాయి. అంతేగాక నిమ్మగడ్డిని కాల్చి ఆ పొగ ఇల్లు మొత్తం వ్యాపించేలా చేస్తే కూడా బల్లులు దరిచేరవు. 3. కర్పూరం కర్పూరం వాసన కూడా బల్లులకు అస్సలు పడదు. కర్పూరం వాసన వాటికి ఎలర్జీ ఫీల్‌ను ఇస్తుందట. అందుకే కర్పూరానికి దూరంగా ఉంటాయట. కాబట్టి ఇంట్లో అక్కడక్కడ కర్పూరం బిళ్లలు పెడితే బల్లులు దెబ్బకు పారిపోతాయి. 4. పరిశుభ్రత బల్లులు ఊరికెనే ఇంట్లోకి రావు. మీ ఇంట్లో ఆహారం దొరికితేనే అవి ఇంట్లో దూరుతాయి. చెత్తాచెదారంతో అపరిశుభ్రంగా ఉన్న ఇల్లు బల్లిని ఆహ్వానిస్తుంది. కాబట్టి బల్లులు రావద్దంటే ఇంటిని ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలి. 5. నెమలి ఈకలు వినడానికి వింతగా ఉన్నా నెమలి ఈకలంటే బల్లులకు భయమట. కాబట్టి బల్లులు తిరిగే చోట నెమలి ఈకలను వేలాడదీస్తే అవి పత్తాలేకుండా పారిపోతాయట. మరికొన్ని చిట్కాలుదపెప్పర్ స్ప్రే మంటను కూడా బల్లులు తట్టుకోలేవట. కాబట్టి పెప్పర్ స్ప్రేను చల్లడం ద్వారా బల్లుల సమస్యకు చెక్ పెట్టవచ్చు. కాఫీ, తంబాకు మిక్సింగ్ వాసన కూడా బల్లులకు పడదు. కాబట్టి వాటి మిశ్రమం వాసన చూపిస్తే బల్లులు పారిపోతాయట. ఆపిల్ సైడర్ వెనిగర్ వాసన కూడా బల్లులకు పడదు. కాబట్టి ఆపిల్ సైడర్ వెనిగర్‌ను స్ప్రే చేస్తే బల్లులు పరారవుతాయి.

## డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో ఉపయోగపడే పోషకం ఇది.. ఎందులో లభిస్తుందంటే..?



చక్కెర తినాలనే కోరిక (షుగర్ క్రేవింగ్స్) చాలా మందిలో సాధారణంగా కనిపించే సమస్య. అయితే ఈ కోరికలను అదుపులో పెట్టుకోకుండా తరచుగా తీపి పదార్థాలు తీసుకుంటే, ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం పడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో పోషకాహార నిపుణులు షుగర్ క్రేవింగ్స్‌ను నియంత్రించడానికి సులభమైన మార్గాలను సూచించారు. ముఖ్యంగా క్రోమియం అనే ఖనిజం అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలని నిపుణులు తెలియజేస్తు న్నారు. క్రోమియం శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది ఇన్సులిన్ పనితీరును మెరుగుపరచడంతో పాటు, ఆకలి, తీపి పదార్థాలపై కోరికలను తగ్గించడంలో సహాయపడుతుంది. క్రోమియం పికోలినేట్ అనే రూపంలో ఈ ఖనిజం సప్లిమెంట్లలో ఎక్కువగా లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇది ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారిలో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో ఉపయోగ పడుతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. వీటిని తీసుకోవాలి..క్రోమియం అధికంగా ఉండే ఆహారాలలో బ్రోకలీ ముఖ్యమైనది. ఇది పోషకాలు సమృద్ధిగా ఉండే కూరగాయగా మాత్రమే కాకుండా, రోజువారీ క్రోమియం అవసరాన్ని కూడా కొంతవరకు తీర్చగలదు. అలాగే దాల్చిన చెక్క (సినమన్) కూడా సహజంగా క్రోమియం అందించే పదార్థంగా భావించబడుతుంది. ఇది రుచిని పెంచడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. బెర్రీలు కూడా క్రోమియంకు మంచి వనరులుగా పరిగణించబడుతున్నాయి. బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు వంటి పండ్లు తీపి రుచితో పాటు శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. ఈ ఆహారాలను రోజువారీ డైట్‌లో చేర్చడం ద్వారా శరీరానికి సహజంగా క్రోమియం అందించవచ్చని నిపుణులు చెబుతున్నారు. అయితే ఏ ఆహారం అయినా మితంగా తీసుకోవడం ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. సమతుల్య ఆహారం పాటించడం ద్వారా మాత్రమే షుగర్ క్రేవింగ్స్‌ను నియంత్రించవచ్చు. ఒకే పదార్థంపై ఆధారపడకుండా వివిధ రకాల పోషకాలు ఉన్న ఆహారాలను తీసుకోవడం అవసరం. షుగర్ క్రేవింగ్స్‌ను తగ్గించుకోవచ్చు..ఇంకా ముఖ్యమైన విషయం ఏమిటంటే టైప్–2 డయాబెటిస్ ఉన్న వారిలో క్రోమియం స్థాయిలు తక్కువగా ఉండే అవకాశం ఉందని పరిశోధనలు చెబుతున్నాయి. ఇన్సులిన్ రెసిస్టెన్స్ వంటి సమస్యలతో కూడిన మెటబాలిక్ సిండ్రోమ్‌లో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుంది. వయస్సు పెరుగుతున్న కొద్దీ క్రోమియం స్థాయిలు తగ్గే అవకాశం ఉండటంతో, సరైన ఆహారంతో పాటు అవసరమైతే సప్లిమెంట్లు కూడా తీసుకోవాలని నిపుణులు సూచిస్తు న్నారు. క్రోమియం ఉన్న ఆహారాలను రోజువారీ జీవనశైలిలో చేర్చడం ద్వారా షుగర్ క్రేవింగ్స్‌ను నియంత్రించడంతో పాటు, సమగ్ర ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వైద్యులు తెలియజేస్తున్నారు.

## వారానికి 150 నిమిషాలపాటు వ్యాయామం చేసినా చాలు.. ఎన్నో లాభాలు..

ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడానికి ఎంత వ్యాయామం అవసరమో అందరికీ తెలిసిందే. కానీ వ్యాయామం చేయడానికి సరైన సమయం దొరకక చాలా మంది ఇబ్బందిపడుతూ ఉంటారు. అయితే తాజా పరిశోధనలు ఒక సులభమైన సమాధానాన్ని సూచిస్తున్నాయి. వారానికి సుమారు 150 నిమిషాల వ్యాయామం సరిపోతుందని పరిశోధకులు తెలియజేస్తున్నారు. అమెరికన్ మెడికల్ అసోసియేషన్ ప్రస్తావించిన అధ్యయనం ప్రకారం ఈ స్థాయిలో శారీరక చురుకుదనం పాటించడం వల్ల ముందస్తు మరణ ప్రమాదం గణనీయంగా తగ్గి ఆయుష్షు పెరుగుతుంది. ముఖ్యంగా గుండె ఆరోగ్యం, మొత్తం జీవన నాణ్యత మెరుగుపడుతుందని పరిశోధకులు పేర్కొన్నారు. తీవ్రమైన వ్యాయామాలు లేదా ప్రతిరోజూ జిమ్‌కు వెళ్లాల్సిన అవసరం లేదని స్పష్టమవుతోంది. స్థిరంగా, మితమైన స్థాయిలో కదలికలు కొనసాగించడం ద్వారా కూడా ఆరోగ్యంపై మంచి ప్రభావం ఉంటుంది.వారంలో 5 రోజులు.. రోజుకు 30 నిమిషాలు..ఆరోగ్య నిపుణులు సాధారణంగా వారానికి 150 నిమిషాల మితమైన వ్యాయామాన్ని సిఫార్సు చేస్తున్నారు. అంటే రోజుకు సుమారు 30 నిమిషాలు, వారంలో 5 రోజులు వ్యాయామం చేయడం. వేగంగా నడక, సైక్లింగ్, ఈత లేదా నృత్యం వంటి కార్యకలాపాలు ఈ కోవలోకి వస్తాయి. ఈ అధ్యయనం వివిధ స్థాయిల వ్యాయామం, మరణ ప్రమాదం మధ్య ఉన్న సంబంధాన్ని విశ్లేషించింది. నిరంతరంగా శారీరక చురుకుదనం పాటించే వారికి అన్ని కారణాల వల్ల వచ్చే మరణ ప్రమాదం, ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు గణనీయంగా తగ్గినట్లు కనుగొన్నారు. అదనంగా 150 నిమిషాల కంటే ఎక్కువగా వ్యాయామం చేసే వారికి మరిన్ని లాభాలు ఉంటాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. వారానికి 300 నుంచి 600 నిమిషాల వరకు వ్యాయామం చేసిన వారు మొత్తం మరణ ప్రమాదాన్ని 26 నుండి 31 శాతం వరకు తగ్గించు కున్నట్లు గుర్తించారు. అదే విధంగా పరుగులు, వేగంగా సైక్లింగ్ లేదా కఠిన క్రీడలు వంటి తీవ్ర వ్యాయామాలు కూడా గుండె సంబంధిత మరణాల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయ పడతాయి. తగ్గనున్న ముందస్తు మరణ ప్రమాదం..వ్యాయామం శరీరంపై అనేక విధాలుగా ప్రభావం చూపుతుంది. ఇది గుండె పనితీరును మెరుగుపరచడం, కండరాల ను బలపరచడం, రక్తపోటు, రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఫలితంగా గుండె జబ్బులు, టైప్ 2 డయాబెటిస్, స్థూలకాయం వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. అంతేకాకుండా వ్యాయామం మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని తగ్గించి, మూడ్‌ను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, వ్యాయామం ప్రారంభించడానికి ఎప్పుడూ ఆలస్యం కాదు. మధ్య వయస్సులో లేదా తర్వాత ప్రారంభించినప్పటికీ శారీరక చురుకుదనం పెంచడం ద్వారా ముందస్తు మరణ ప్రమాదాన్ని 20 నుంచి 25 శాతం వరకు తగ్గించుకోవచ్చునని నిపుణులు తెలియజేస్తున్నారు.

# తస్మాత్ జాగ్రత్త.. పిల్లల సరదా ఆట విషాదం కావొద్దు

**మూఢనమ్మకాలను వీడాలి**
**యువత గంజాయి కి బానిస కావొద్దు**
**ఎస్సై చల్ల రాజు**
**వెంకటాపూర్**




విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చేస్తున్న వేసవి సెలవులు రానే వచ్చేస్తున్నాయి. వార్షిక పరీక్షలు దగ్గర పడుడుతుండటంతో స్కూళ్లకు సెలవు ప్రకటించే అవకాశాలు ఉండడంతో విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు సూచించారు. శుక్రవారం వెంకటాపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో దాదాపు నెలన్నర పాటు పిల్లలకు సెలవులు ఉంటాయి. సెలవులు వచ్చేయడంతో ఇక పిల్లలు ఊర్ల బాట పడతారని అమ్మమ్మ వాళ్లింటికి లేదా బంధువుల ఇళ్లకు వెళ్తున్నారు. ఇక సెలవుల్లో పిల్లల ఆటకు అంతే ఉండదు. ప్రస్తుతం చదువు కూడా ఏమీ లేకపోవడంతో ఆటల్లో పడుతుంటారు. ఇందుకు పెద్దలు కూడా అడ్డు చెప్పరు. అయితే ప్రస్తుతం ఎండలు తీవ్రత ఎక్కువగా ఉంది. ఇక ఊర్లల్లోకి వెళ్లే చిన్నారులు వేసవి తాపాన్ని తీర్చుకునేందుకు బావులు, చెరువులు వద్దకు వెళ్తుంటారు. సరదాగా అక్కడ ఈత కొడుతూ ఎండ బారి నుంచి ఉపశమనం పొందుతారు. అయితే బావులు, చెరువుల వద్దకు పిల్లలు వెళ్లినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. లేకపోతే సరదా ఆటలో కూడా ప్రమాదం పొంచి ఉండే అవకాశాలు లేకపోలేదు. ముందుగా జాగ్రత్తలు తీసుకుంటే చెరువుల్లో ఈతకొడుతూ సూపర్‌గా ఎంజాయ్ చేయొచ్చవను కుంటారు. ఈతరాని పిల్లలు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్న కూడా నీటి మునిగిపోయే ప్రమాదం ఉంటుంది. ఇలాంటి వారిని పెద్దలు ఎప్పటికప్పుడు కనిపెడుతూ ఉండాలి. ఒకవేళ చెరువుల వద్దకు వెళ్లి ఈత కొట్టాలని పిల్లలు పట్టుబడితే మాత్రం.. వారిని ఒక్కరినే పంపించకుండా పెద్దవారు కూడా వారి వెంట వెళ్లి జాగ్రత్తగా చూసుకోవాలి. పిల్లల సరదా కుటుంబాల్లో విషాదాన్ని నింపకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిదన్నారు. డ్రగ్స్ వంటి వాటి పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, అలాంటి విక్రయాలు, సేవించే వారికి దూరంగా ఉండాలన్నారు. క్రమశిక్షణతో విద్యలో రాణిస్తూ విజ్ఞానాన్ని సంపాదించేం దుకు కృషి చేయాలని అదే ఉన్నతమైన స్థానంలో నిల బెడుతుందన్నారు. వ్యక్తిగత, సామాజిక ప్రగతికి అడ్డంకి, శాస్త్రీయ దృక్పథానికి విరుద్ధం. చేతబడి, దెయ్యాలు, జ్యోతిష్యం వంటి గుడ్డి నమ్మకాలను విడనాడి, ప్రతి విషయాన్ని హేతుబద్ధంగా ఆలోచించాలి. ఆరోగ్య సమస్యలకు వైద్యులను సంప్రదించాలి, నరదృష్టి, క్షుద్రపూజలు వంటి మూఢాచారాలను పాటించకూడదన్నారు.

# ఇంటింటికి సీపీఐ కులమత అవకాశవాద రాజకీయాలకు చెక్!

**-- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం**
**-- జి. కృష్ణ**




**బాలానగర్ ఏప్రిల్ 04 ( పీపుల్స్ న్యూస్):**మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 1 నుంచి 10 వరకు జరుగుతున్న "ఇంటింటికి సీపీఐ" కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి మండల బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీశ్రీ నగర్‌లో సోమవారం ఉత్సాహభరితంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ శ్రీ శ్రీనగర్ శాఖ కార్యదర్శి కె. మనోచారి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ కూకట్ పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ మాట్లాడుతూ కులమత అవకాశవాద రాజకీయాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మానవ హక్కులు, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సీపీఐ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రధానంగా విద్య, వైద్యం, ఉద్యోగాలపై ఆందోళనలో భాగంగా నేటి విద్యా వ్యవస్థ ప్రైవేట్, కార్పొరేట్, ఇంటర్నేషనల్ పేరుతో ఖరీదైనదిగా మారిందన్నారు. పేదలకు నాణ్యమైన విద్య అందకుండా అడ్డంకులు ఏర్పడుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సదుపాయాల కొరతతో ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్స్ వైపు వెళ్లి అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల కొరతతో యువత నుండి సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల వరకు అందరూ భయాం దోళనలకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వాలపై విమర్శలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని, మెరుగైన వైద్య సదుపాయాలను స్థిరమైన ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంటింటికి పార్టీ –– ప్రజల్లో చైతన్యం ఏప్రిల్ 10 వరకు వాడ వాడల్లో తిరుగుతూ పార్టీ లక్ష్యాలను విధివిధానాలు ప్రజా సమస్యలపై అవగాహన ప్రజలకు తెలియజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి. రాజు గౌడ్, రాములు, ఉమారాణి, సాయమ్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు. ప్రజల హక్కుల కోసం, కులమత రాజకీయాలకు వ్యతిరేకంగా, విద్య––వైద్యం––ఉద్యోగాల సమస్య లపై పోరాటం కొనసాగిస్తామని సీపీఐ నేతలు స్పష్టం చేశారు.

# సనత్‌నగర్‌లో మిన్నంటిన 'గుడ్ ఫ్రైడే' ప్రార్థనల భక్తిశ్రద్ధలతో క్రాస్ ర్యాలీ





**బాలానగర్ ఏప్రిల్ 04 ( పీపుల్స్ న్యూస్):**లోక రక్షకుడు ఏసుక్రీస్తు సిలువ మరణాన్ని స్మరిస్తూ సనత్‌నగర్ నియోజకవర్గంలో 'గుడ్ ఫ్రైడే' వేడుకలను క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సనత్‌నగర్ క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రాస్ ర్యాలీ (సిలువ యాత్ర) స్థానికులందరినీ ఆలోచింపజేసింది. స్థానిక ఇమ్మానుయేల్ ఎం.బి. చర్చి నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీని పాస్టర్ రెవ. ఎ. శ్రీనివాస్ ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రారంభించారు. ఏసుక్రీస్తు తన మరణం ద్వారా మానవాళికి అందించిన త్యాగాన్ని, ఆయన పడిన శ్రమలను గుర్తుచేస్తూ భక్తులు నిశ్శబ్దంగా, భక్తి భావంతో ఆధ్యాత్మికంగా పురవీధుల గుండా సాగారు. ఏసుక్రీస్తు సిలువను మోస్తున్న దృశ్యాలు, ఆయన కష్టాలను ప్రతిబింబించే కథాంశాలు ఈ ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా రెవ. ఎ. శ్రీనివాస్ మాట్లాడుతూ"మానవాళి మనుగడ కోసం, పాప విముక్తి కోసం ఏసుక్రీస్తు తన ప్రాణాలను బలి ఇచ్చారు. ఆయన చూపిన ప్రేమ, దయ, కరుణ మరియు క్షమాగుణం నేటి సమాజానికి ఎంతో అవసరం. క్రీస్తు మార్గంలో నడుస్తూ తోటివారి పట్ల జాలిని ప్రదర్శించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి."ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ పరిధిలోని వివిధ చర్చిల ప్రతినిధులు, క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో ఐక్యంగా పాల్గొన్నారు. ముఖ్యంగా మెథడిస్ట్ చర్చ్, బాప్టిస్ట్ చర్చ్, సి.ఎస్.ఐ చర్చ్, ఇండిపెండెంట్ యునైటెడ్ చర్చ్, సియోన్ చర్చ్, బెతేల్ ప్రేయర్ హౌస్ ఈ కార్యక్రమ నిర్వహణలో రేవ్. కె.జె. క్లైమెంట్, గేర్షోన్ ప్రకాష్, జోవార్ కెన్నెడీ, రాజగోపాల్, కె.సి. నిస్సి జోష్వా, బెంజమిన్ డబెట్టా, కె. సనీల్, బిజి విలియం తదితరులు పర్యవేక్షకులుగా వ్యవహరించి, వేడుకలు విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారు.

# బాలానగర్ లో ఘనంగా హనుమాన్ జయంతి సందర్భంగా భారీ ఎత్తున బైక్ ర్యాలీలో ప్రమోద్ మోడీ



**బాలానగర్ ఏప్రిల్ 04 ( పీపుల్స్ న్యూస్):**లోక రక్షకుడు ఏసుక్రీస్తు సిలువ మరణాన్ని స్మరిస్తూ సనత్‌నగర్ నియోజకవర్గంలో 'గుడ్ ఫ్రైడే' వేడుకలను క్రైస్తవులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సనత్‌నగర్ క్రిస్టియన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రాస్ ర్యాలీ (సిలువ యాత్ర) స్థానికులందరినీ ఆలోచింపజేసింది. స్థానిక ఇమ్మానుయేల్ ఎం.బి. చర్చి నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీని పాస్టర్ రెవ. ఎ. శ్రీనివాస్ ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రారంభించారు. ఏసుక్రీస్తు తన మరణం ద్వారా మానవాళికి అందించిన త్యాగాన్ని, ఆయన పడిన శ్రమలను గుర్తుచేస్తూ భక్తులు నిశ్శబ్దంగా, భక్తి భావంతో ఆధ్యాత్మికంగా పురవీధుల గుండా సాగారు. ఏసుక్రీస్తు సిలువను మోస్తున్న దృశ్యాలు, ఆయన కష్టాలను ప్రతిబింబించే కథాంశాలు ఈ ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా రెవ. ఎ. శ్రీనివాస్ మాట్లాడుతూ"మానవాళి మనుగడ కోసం, పాప విముక్తి కోసం ఏసుక్రీస్తు తన ప్రాణాలను బలి ఇచ్చారు. ఆయన చూపిన ప్రేమ, దయ, కరుణ మరియు క్షమాగుణం నేటి సమాజానికి ఎంతో అవసరం. క్రీస్తు మార్గంలో నడుస్తూ తోటివారి పట్ల జాలిని ప్రదర్శించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి."ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ పరిధిలోని వివిధ చర్చిల ప్రతినిధులు, క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో ఐక్యంగా పాల్గొన్నారు. ముఖ్యంగా మెథడిస్ట్ చర్చ్, బాప్టిస్ట్ చర్చ్, సి.ఎస్.ఐ చర్చ్, ఇండిపెండెంట్ యునైటెడ్ చర్చ్, సియోన్ చర్చ్, బెతేల్ ప్రేయర్ హౌస్ ఈ కార్యక్రమ నిర్వహణలో రేవ్. కె.జె. క్లైమెంట్, గేర్షోన్ ప్రకాష్, జోవార్ కెన్నెడీ, రాజగోపాల్, కె.సి. నిస్సి జోష్వా, బెంజమిన్ డబెట్టా, కె. సనీల్, బిజి విలియం తదితరులు పర్యవేక్షకులుగా వ్యవహరించి, వేడుకలు విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారు.

# అక్రమ నిర్మాణానికి నాయకుల అండ.!

## కమర్షియల్ షెటర్లు, G+3 నిర్మాణం - పట్టించుకోని టౌన్ ప్లానింగ్.





**కుత్బుల్లాపూర్ : ఏప్రిల్ 3 (పీపుల్స్ న్యూస్)** గాజులరామారం సర్కిల్ పరిధిలోని దేవేందర్ నగర్‌లో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. స్థానికుల సమాచారం మేరకు, ఒక నిర్మాణదారుడు భారీ షట్టర్లతో G+3 భవనాన్ని నిర్మిస్తున్నాడు. ముఖ్యంగా ఈ నిర్మాణం గాజులరామారం సర్కిల్ కార్యాలయానికి కూతవేటి దూరంలోనే జరుగుతుండటం గమనార్హం.

అయితే, ఇంత సమీపంలోనే పనులు కొనసాగుతున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం ఇటువైపు దృష్టి సారించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అక్రమ నిర్మాణాల వల్ల ట్రాఫిక్ సమస్యలు, పార్కింగ్ ఇబ్బందులు, డ్రైనేజ్ సమస్యలు వంటి అనేక సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి నిర్మాణాలను అరికట్టడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోందని ప్రజలు మండిపడుతున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే భవిష్యత్తులో సమస్యలు మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

**కార్మికుల ప్రాణాలకు భద్రత ఎక్కడ..?**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ దేవేందర్ నగర్‌లో నిర్లక్ష్య నిర్మాణ పనులుజరుగుతున్న ఒక నిర్మాణం కార్మికుల ప్రాణాలకు ముప్పుగా మారింది. మూడంతస్తుల ఎత్తులో కొనసాగుతున్న ఈ పనుల్లో కార్మికులు ఎలాంటి భద్రతా పరికరాలు లేకుండా





పనిచేస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. హెల్మెట్లు, సేఫ్టీ బెల్టులు, నెట్‌లు వంటి ప్రాథమిక భద్రతా చర్యలు లేకుండానే పనులు సాగుతున్నాయి. స్థానికుల ప్రకారం, నిర్మాణం పూర్తిగా నియమ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతుండగా, కార్మికుల భద్రతపై యజమాని పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నాడని ఆరోపిస్తున్నారు. చిన్నపాటి అప్రమత్తత లేకపోయినా ప్రమాదం జరిగే అవకాశం ఉన్నప్పటికీ, పనులు నిరంతరం కొనసాగుతుండటం గమనార్హం.

ప్రత్యేకంగా, ఎత్తైన ప్రదేశాల్లో పనిచేసే కార్మికులకు భద్రతా పరికరాలు తప్పనిసరి అయినప్పటికీ, ఇక్కడ వాటి లేమి తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఘటనపై టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే స్పందించి, నిర్మాణ స్థలాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై మాత్రమే కాకుండా, కార్మికుల ప్రాణ భద్రతపై కూడా కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు.

కార్మికుల ప్రాణాల కంటే నిర్మాణం ముఖ్యమా..? అనే ప్రశ్న ఇప్పుడు దేవేందర్ నగర్‌లో చర్చనీయాంశంగా మారింది. అధికారులు వెంటనే జోక్యం చేసుకుని ఇలాంటి నిర్లక్ష్యాన్ని అరికట్టకపోతే మరిన్ని ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశముందని హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

# కల్తీ మామిడి పండ్లతో తస్మాత్ జాగ్రత్త!: సజ్జనార్



**హైదరాబాద్ :** వేసవి సీజన్ ప్రారంభమైందంటే చాలు.. సీజనల్ ఫ్రూట్ మామిడికి ఎనలేని ఆదరణ లభిస్తుంది. పండ్లలో రారాజుగా ప్రసిద్ధి చెందిన మామిడిలో రుచి, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తినివ్వడమే కాకుండా జీర్ణక్రియనూ మెరుగుపరుస్తాయి. అయితే.. ఇదే అదనుగా కొందరు వ్యక్తులు కల్తీ మామిడి విక్రయాలకు పాల్పడటం ఆందోళనకు గురిచేసే విషయం. మామిడి పండ్లను రసాయనాలతో(కాల్షియం కార్బైడ్) కృత్రిమంగా పండించి విక్రయిస్తున్న వ్యాపారుల పట్ల జాగ్రత్త అవసరం. ఈ కల్తీ పండ్ల వల్ల ఆరోగ్య సమస్యలు రావడమే కాకుండా క్యాన్సర్ ముప్పు పొంచి ఉంటుందంటున్నారు నిపుణులు. ఈ విషయమై హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ.సజ్జనార్ ఎక్స్ వేదికగా స్పందించారు.వేసవి కాలం రాకతో పండ్లలో రారాజు మామిడి మార్కెట్‌లో సందడి చేస్తోందని సజ్జనార్ అన్నారు. అయితే.. నోరూరించే ఈ ఫలాల మాటున ప్రాణాంతకమైన విషకోరలు దాగున్నాయన్న నిజాన్ని ప్రజల మరవకూడదని హెచ్చరిస్తూ.. 'కల్తీ మామిడి పండ్లతో తస్మాత్ జాగ్రత్త!' అని ఎక్స్ వేదికగా వివరించారు. మార్కెట్లలో ఎక్కడైనా కల్తీ మామిడి పండ్లను విక్రయించినా, ఆ సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100కి గానీ, హెచ్-ఫాస్ట్ ఫోన్ నంబర్ 8712661212కు కాల్ చేయాలని సూచించారు సజ్జనార్.

# 'తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి దీప్తి దొడ్డి కొమురయ్య'



**రామగిరి, ఏప్రిల్ 03 :** దొడ్డి కొమురయ్య తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమర వీరుడిగా నిలిచి, ఆయన త్యాగం ప్రజల్లో స్వేచ్ఛా భావాన్ని, సమానత్వం కోసం పోరాడే స్ఫూర్తిని నింపిందని, ఆయన పోరాట స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తుందని నల్లగొండ జిల్లా యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తరాల పరమేశ్ యాదవ్, టీఎన్జీఓస్ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగెల్లి మురళి, జె.శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 1946 జూలై 4న విసునూరు రామచంద్రారెడ్డి అల్లరి మూకల రౌడీలతో కలిసి సుమారు 40 మంది వచ్చి ప్రజలపై దాడులకు దిగిన ఘటనను గుర్తు చేశారు. ప్రజలతో కలిసి కర్రలు, బడిశెలు, గునపాలతో ప్రతిఘటించిన గుండాలను తరిమికొట్టే ప్రయత్నంలో దొడ్డి కొమురయ్య ముందుండి పోరాడినట్లు వివరించారు.యన ఆశయాలు సామాజిక న్యాయం సాధనకు నేటికీ మార్గదర్శకంగా ఉన్నాయని తెలిపారు.

# అన్ని శాఖలకు ముఖ్యమంత్రే మంత్రిగా ఉండటం మన కర్మ



**హైదరాబాద్, ఏప్రిల్ 3:** రాష్ట్రంలో స్కూల్ ఫీజుల గొడవ నడుస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 39,640 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. వీటిలో 12,061 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయన్నారు. సీబీఎస్సీ సెంట్రల్ సిలబస్ ఉన్న స్కూల్స్‌లో 25 నుంచి 30 శాతం ఫీజులు పెంచి ఇప్పటినుంచే వసూలు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ఉన్నప్పుడు ఫీజు నియంత్రణ చట్టం చేయాలని రేవంత్ రెడ్డి పదే పదే మాట్లాడారని గుర్తుచేశారు. ఎవరెంత తిన్నారంటూ అసెంబ్లీలో చర్చ చేసుకున్నారే తప్ప ఫీజుల నియంత్రణపై మాట్లాడలేదని విమర్శించారు.ప్రత్యేక అసెంబ్లీ నిర్వహించి ఫీజు నియంత్రణ చట్టం వెంటనే తేవాలని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఫీజులను పెంచుతున్నాయే తప్ప టీచర్లకు మాత్రం జీతాలు పెంచరని విమర్శించారు. ప్రైవేట్ కాలేజీల్లో ఆహార నాణ్యతను ప్రభుత్వం పట్టించుకోదా అని ప్రశ్నించారు. ప్రైవేట్ పాఠశాలలు, ఆసుపత్రులను సీఎం ప్రారంభిస్తున్నారని... వాళ్ళ దోపిడిని ఎంకరేజ్ చేస్తున్నారా అంటూ నిలదీశారు.ప్రైవేట్ స్కూల్స్ దోపిడీని కంట్రోల్ చేయాలని ప్రభుత్వాన్ని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే స్కూల్స్ ముందు ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. 'అన్ని శాఖలకు ముఖ్యమంత్రే మంత్రిగా ఉండటం మన కర్మ' అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో తనను నిజామాబాద్‌కు పరిమితం చేశారని అన్నారు. ఆంధ్రా, నార్త్ ఇండియా వాళ్ళు ఇక్కడ విద్యా సంస్థలు నెలకొల్పినా తెలంగాణ వాళ్ళకే అవకాశం ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు.

# 20 ఏళ్ల కిందట తొలగించిన గుడిని.. మళ్లీ అక్కడే ఏర్పాటు చేయిస్తా.. జగ్గారెడ్డి ప్రకటన


**సిద్ధిపేట:** టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. జాతీయ రహదారి విస్తరణ పనులలో భాగంగా సంగారెడ్డిలో 20 ఏళ్ల క్రితం తొలగించిన ఓ గుడిని.. రాబోయే రోజులలో మళ్లీ అదేచోట ఏర్పాటు చేయించాలని జగ్గారెడ్డి ( తూర్పు జయప్రకాష్ రెడ్డి ) నిర్ణయించారు. గతంలో జాతీయ రహదారి విస్తరణ పనులలో భాగంగా తొలగించిన భూ లక్ష్మమ్మ గుడిని.. తిరిగి రోడ్డు పక్కనే గతంలో వున్న చోటే భవిష్యత్తులో ఏర్పాటు చేయించనున్నట్లు ఈ మేరకు ప్రకటించారు. అలాగే రహదారి విస్తరణ పనులలో భాగంగా ఉపాధి కోల్పోతున్న పండ్ల దుకాణాల వ్యాపారులు, పాన్ డబ్బాలు, టిఫిన్ సెంటర్ నిర్వాహకులకు రహదారి విస్తరణ పనులు పూర్తి కాగానే.. రహదారి పక్కనే తిరిగి వాటిని ఏర్పాటు చేయిస్తామని జగ్గారెడ్డి తెలిపారు. నష్టపోతున్నవారు ఈ విషయాన్ని గమనించుకుని.. టీపీసీసీ జనరల్ సెక్రటరీ అనంత కిషన్, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పార్టీ పట్టణ అధ్యక్షుల వద్దకు వెళ్లి



మీరు వివరాలు అందించాలని సూచించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమయంలో సంగారెడ్డిలో రహదారి విస్తరణ పనులు చేపట్టారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ పనులు చేపట్టారు. అప్పుడు సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యేగా జగ్గారెడ్డి ఉన్నారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం సోషల్ మీడియా వేదికగా వీడియో విడుదల చేశారు జగ్గారెడ్డి."2005-2006లో నేను ఎమ్మెల్యే, వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రి. సంగారెడ్డి చౌరస్తా నుంచి పఠాన్ చెర్వు గంగారాం వరకూ రోడ్డు వెడల్పు చేయాలని నిర్ణయించారు. ఈ మార్గాన్ని నాలుగు వరుసలుగా విస్తరించేందుకు అప్పుడు రూ.1000 కోట్లు కేటాయించారు. పనులు ప్రారంభించిన తర్వాత సంగారెడ్డి చౌరస్తాలో భూలక్ష్మమ్మ గుడి మధ్యలో ఉండేది. తప్పనిసరి పరిస్థితులలో భూలక్ష్మమ్మ అమ్మవారి గుడిని అక్కడి నుంచి తీసి, సంగమేశ్వర గుడిలో పెట్టాల్సి వచ్చింది. అమ్మవారి విగ్రహాలను కూడా అక్కడే ఉంచాం.అయితే 2005-06లో తొలగించిన భూలక్ష్మమ్మ విగ్రహాలు, గుడిని మళ్లీ పూర్వపు స్థానంలో ఏర్పాటు చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నాం. ఇప్పుడు ఆ సమయం వచ్చింది. అయితే ఇప్పుడు మళ్లీ రోడ్డు వెడల్పు అవుతోంది. రోడ్డు వెడల్పు పనులలో భాగంగా కొంతమంది పండ్ల దుకాణాలు, టిఫిన్ బండ్లు, పాన్ డబ్బాల నిర్వాహకులు ఉపాధి కోల్పోతున్నట్లు తెలిసింది. అలాంటి వారు వివరాలు అందించండి. రహదారి పనులు పూర్తి కాగానే గుడిని, పండ్ల దుకాణాలు, టిఫిన్ సెంటర్లను ఏర్పాటు చేయిస్తాం. వారికి తిరిగి ఉపాధి కల్పిస్తాం.. అని జగ్గారెడ్డి సూచించారు.

# 'ఇందిరమ్మ' దరఖాస్తుదారులకు అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్లు

**హైదరాబాద్:** హైదరాబాద్‌తో పాటు జిల్లా కేంద్రాల్లో స్థలాల లభ్యత ఉన్నచోట ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల కోసం స్టిల్ట్‌ం9, స్టిల్ట్‌ం5, జీం3 అంతస్థుల్లో అపార్ట్‌మెంట్లు నిర్మించాలని హౌసింగ్ శాఖ ప్రణాళికలు రూపొందించింది. ఎకరానికి స్టిల్ట్‌ం9 అంతస్థుల్లో 200-220 ఫ్లాట్‌లు, స్టిల్ట్‌ం5 అంతస్థుల్లో 150-200, జీం3 విధానంలో 120-150 ఫ్లాట్‌లు నిర్మించి ఇవ్వడానికి సిద్ధమవుతోంది. ఇందుకు సుమారు 415-500 చదరపు అడుగుల మధ్యలో రెండు పడకల గదుల ఇళ్లు ఉండేలా ఆకృతులను రూపొందించనున్నారు. ఇప్పటికే హైదరాబాద్ పరిధిలో 5 మురికి వాడలను, వాంబే, ఈడబ్ల్యూఎస పథకాల కింద నిర్మించి శిథిలావస్థకు చేరిన మరో 12 కాలనీలను



గుర్తించారు.గ్రౌండ్ ఫ్లోర్‌లో గదులు ఉండవు : మేడ్చల్‌జిల్లాలో 28 ప్రాంతాల్లో సర్కారు స్థలాలను గుర్తించారు. సంగారెడ్డి జిల్లా పరిధిలో ఇక్రిశాట్ వద్ద 5 ఎకరాలు, మార్బ్ల నగర్‌లో ఆరు ఎకరాలు, లక్డారంలో 130 ఎకరాల్లో బహుళ అంతస్థుల భవనాలు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం ఓ నిర్ణయానికి వచ్చింది. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, ఆదిలాబాద్‌లలో కూడా ఇదే తరహాలో ఇళ్లను నిర్మించి, పేదలకు ఇవ్వాలని భావిస్తోంది. ఈ స్టిల్ట్ పద్ధతిలో నిర్మించే బహుళ అంతస్థుల్లో గ్రౌండ్ ఫ్లోర్‌లో గదులు ఉండవు. ఇక్కడ వాహనాల పార్కింగ్?, వాణిజ్య సముదాయాల గదులను నిర్మిస్తారు. జీం3 విధానంలో మాత్రం గ్రౌండ్? ఫ్లోర్‌లో గదులను నిర్మించి ఇస్తారు.ఎల్-2 జాబితాకు కేటాయిపులు ఇలా : రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం మొత్తం 77.68 లక్షల దరఖాస్తులు వచ్చాయి. చాలా వరకు ఇళ్లకు అర్హత ఉండి, స్థలాలు లేని దరఖాస్తుదారులు 2.14 లక్షల మంది ఉన్నారు. ప్రస్తుతం స్థలాలు ఉన్నవారికే ఇందిరమ్మ ఇళ్లను కట్టుకోవడానికి ప్రభుత్వం రూ.5 లక్షలను మంజూరు చేస్తోంది. ఇప్పుడు ఎల్-2 జాబితాలోని పేదల కోసం అపార్ట్‌మెంట్‌లు కట్టి, ఫ్లాట్‌లను కేటాయించనుంది. శిథిలావస్థకు చేరిన కాలనీల్లోని వారికి కూడా అవకాశం ఇవ్వనుంది. ప్రస్తుతం బహుళ అంతస్థుల భవనాలకు ఎక్కడెక్కడ ప్రభుత్వ స్థలాలు అనువుగా ఉన్నాయో గుర్తించి నివేదిక సిద్ధం చేయాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్లకు సూచించింది.

# మేడారంలో ఘోర ప్రమాదం.. రాతి కట్టడం పడి బాలుడి కాలు తొలగింపు

**ములుగు, ఏప్రిల్3:** ప్రముఖ పుణ్యక్షేత్రం మేడారంలో తీవ్ర విషాదం నెలకొంది. ఊహించని రీతిలో జరిగిన ప్రమాదం, ఒక చిన్నారి జీవితంలో చీకటిని నింపింది. మేడారం పూజారి సిద్ధబోయిన రమేశ్ కుమార్ కొడుకు యువన్‌పై ఒక్కసారిగా రాతి కట్టడం కూలి పడటంతో ఈ దారుణం జరిగింది. వెంటనే తల్లిదండ్రులు చిన్నారిని ఆసుపత్రికి తరలించారు.స్థానికుల సమాచారం ప్రకారం.. బాలుడు యువన్ ఆడుకుంటున్న సమయంలో సమీపంలోని ఒక రాతి కట్టడం ఒక్కసాస్థానికుల సమాచారం ప్రకారం.. రిగా అతడిపై పడింది. ఈ ప్రమాదంలో బాలుడి కాలు తీవ్రంగా గాయపడింది. ప్రమాదం జరిగిన వెంటనే యువన్ తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. బాలుడిని తల్లిదండ్రులు హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. బాలుడి పిరిస్థితి పరీక్షించిన వైద్యులు, గాయం తీవ్రంగా ఉండటంతో ఇన్ఫెక్షన్ సోకకుండా ఉండేందుకు తప్పనిసరి పరిస్థితుల్లో కాలును తొలగించాల్సి వచ్చిందని వైద్యులు తెలిపారు. తమ కళ్ల ముందు ఆడుకోవాల్సిన బిడ్డ, ఇలా కాలు కోల్పోయి వికలాంగుడిగా మారడాన్ని చూసి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఆస్పత్రి ప్రాంగణంలో వారి ఆవేదన చూసి స్థానికులు సైతం చలించిపోయారు.

## జగన్ అమరావతిని ఇంచు కూడా కదపలేరు



**విశాఖపట్నం, ఏప్రిల్ 3:** పార్లమెంట్‌లో అమరావతి రాజధాని బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు(). ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి( వివిధ సందర్భాల్లో రాజధాని గురించి మాట్లాడిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే విడుదల చేశారు. అమరావతిపై జగన్ మాట్లాడిన మాటలు చూస్తే ఆయన మానసిక పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోందన్నారు. అమరావతిపై జగన్‌లా ఇన్ని ప్రకటనలు చేసిన వ్యక్తి ప్రపంచంలో మరెవరూ ఉండరంటూ ఎమ్మెల్యే వ్యాఖ్యలు చేశారు..ప్రతిపక్ష నాయకుడిగా అమరావతిని అంగీకరించారని.. గెలిచిన తర్వాత మూడు రాజధానులు అన్నారని గంటా శ్రీనివాస్ తెలిపారు. అమరావతి తీర్మానంపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశానికి కూడా హాజరు కాలేదన్నారు. పార్లమెంట్‌లో అమరావతికి వ్యతిరేకంగా ఉన్న ఏకైక పార్టీ వైసీపీ అని తెలిపారు. మొన్నటి వరకు ఉత్తరాంధ్ర అన్న జగన్.. ఇప్పుడు మావిగన్ అని అంటున్నారని అన్నారు. మాజీ సీఎంకు ఏ అంశంపైనా ఒక స్థిరమైన అభిప్రాయం లేదని ఎమ్మెల్యే విమర్శించారు.వైసీపీకి 151 సీట్ల నుంచి 11 సీట్లకు ప్రజలు తీర్పు ఇచ్చినా జగన్ మారడం లేదన్నారు ఎమ్మెల్యే. ఏప్రిల్ 15వ తేదీ లోపు గూగుల్ శంకుస్థాపన చేయొచ్చని వెల్లడించారు. అమరావతి కలల రాజధానిని సాధించుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వం అమరావతి ప్రజలను ఎన్ని ఇబ్బందులు పెట్టిందో అంతా చూశారన్నారు. రాష్ట్రపతి ఆమోదంతో జగన్ రాజధాని అమరావతిని ఇంచు కూడా కదపలేరని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

## ఏపీలో బీర్లు, లిక్కర్ అమ్మకాల్లో ఆల్ టైమ్ రికార్డ్.



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో 2025-2026లో మద్యం అమ్మకాలలో ఆల్ టైమ్ రికార్డ్ నమోదైంది. మొత్తం అమ్మకాలు గణనీయంగా పెరగగా.. బీర్ అమ్మకాలు 70శాతం కంటే ఎక్కువగా పెరిగాయి. అధికారిక లెక్కల ప్రకారం.. బీర్ అమ్మకాలు 70.29శాతం పెరగ్గా.. ఇండియన్ మేడ్ లిక్కర్ ( కేసుల విక్రయాలు మాత్రం 14.59% పెరిగాయి. మొత్తం అమ్మకాల విలువ 6.11% పెరిగినా.. రాబడి కేవలం 4.01% మాత్రమే పెరిగింది.. దీంతో మొత్తం ఆదాయం వృద్ధి 0.68%గా నమోదైంది. అమ్మకాలు భారీగా కనిపిస్తున్నా ఆదాయం మాత్రం పెద్దగా పెరగలేదు. ఏపీ ప్రభుత్వం మద్యాన్ని తక్కువ ధరకు విక్రయిస్తుండటంతో ఆదాయం ఆశించిన స్థాయిలో రాలేదంటున్నారు.మద్యం ప్రియుల ప్రాధాన్యత మారిందని.. అలాగే ప్రముఖ బ్రాండ్‌ల ధరల తగ్గింపుతో రాష్ట్రానికి దాదాపు రూ.972 కోట్ల ఆదాయం సమకూరిందని ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. బీర్ల అమ్మకాలను గమనిస్తే.. ముఖ్యంగా యువత బీర్లు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నట్లు తేలిందన్నారు. అలాగే ప్రభుత్వం నాణ్యమైన మద్యాన్ని అందిస్తుండటంతో అమ్మకాలు పెరిగాయంటున్నారు. 180 ఎంఎల్ బాటిల్ ధర రూ.99 కాగా.. కానీ ఎంఆర్‌పి దాదాపు రూ.442గా ఉంది.. ఈ అమ్మకాల ద్వారా ఆదాయంలో సుమారు 17.64% సమకూరిందని ఆయన వివరించారు. గతంలో ధరలతో పోలిస్తే ప్రముఖ బ్రాండ్‌ల లిక్కర్ ఎంఆర్‌పీని సగటున రూ.160-రూ.180 వరకు తగ్గించడంతో దాదాపు రూ. 972 ఆదాయాన్ని కోల్పోయినట్లు తెలిపారు.బీర్ల అమ్మకాలు 136 లక్షల కేసుల నుంచి 232 లక్షల కేసులకు పెరిగినట్లు తెలుస్తోంది. లిక్కర్ అమ్మకాలు 362 లక్షల కేసుల నుంచి 414 లక్షల కేసులకు పెరిగాయంటున్నారు. 2025-2026లో రూ.31,237 కోట్ల మేర మద్యం విక్రయాలు జరిగాయని సమాచారం.

# పరదా చుట్టి.. రూము కట్టి.

**హైడ్రాకే సవాలుగా?**
**మారిన 307.**
**కూల్చి వేసిన చోటే ..**
**40 గదులు నిర్మాణం .?**
**60 గజాల ఫ్లాట్.. 15 లక్షలు విక్రయం.!?**
**ప్రభుత్వ యంత్రాంగానికి భయపడని కబ్జా రాయుళ్లు.!**



**కుత్బుల్లాపూర్ : ఏప్రిల్ 3 (పీపుల్స్ న్యూస్)** ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతూ కొందరు అక్రమార్కులు కోట్లకు పడగలెత్తుతున్నారు. సవాల్ విసురుతున్నారు. అధికారుల చర్యలు తాత్కాలికంగానే మిగిలిపోతున్నాయని, కబ్జాదారులు మళ్లీ మళ్లీ ఇదే విధంగా



వందల కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములను చదును చేసి అడ్డంగా దోసుకుంటున్న ఘటన కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం సర్వే నెంబర్ 307లో జరుగుతుంది. ఓ ముగ్గురు కబ్జారాయుళ్లు పెద్ద మొత్తంలో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి చేపట్టిన అక్రమ గదులను కొన్ని నెలల క్రితం "హైడ్రా" అధికారులు కఠిన చర్యలు తీసుకుని, నిర్మించిన గదులను నేలమట్టం చేశారు. ప్రభుత్వ భూమిలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని స్పష్టంగా హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, కబ్జాదారుల ధోరణిలో మార్పు కనిపించడం లేదని తెలుస్తోంది. తాజాగా మళ్లీ అదే స్థలంలో నిర్మాణాలు చేపట్టి అధికారులకే నిర్మాణాలు చేపడుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు కఠినంగా స్పందించి, మళ్లీ జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే అడ్డుకోవాలని, పూర్తిగా రక్షించేలా శాశ్వత చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### రాత్రింబవళ్లు 40 గదులు నిర్మాణం.

గాజులరామారం ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. పరదాల వెనుక రేకులతో గదులు నిర్మిస్తూ, పని పూర్తయ్యిన తర్వాత పరదాలను తొలగిస్తూ





నిర్మాణాలను దాచిపెట్టే ప్రయత్నం జరుగుతోందని స్థానికులు అంటున్నారు. ఈ విధంగా ఇప్పటివరకు సుమారు 40కి పైగా కొత్త గదులు నిర్మించబడినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై పలువురు స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ, సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులు, హైడ్రా అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. గతంలో ఇదే ప్రాంతంలో అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకున్నప్పటికీ, ఇప్పుడు మాత్రం అదే తరహా నిర్మాణాలు కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది.


"పరదాల వెనుక నిర్మాణాలు చేపట్టి, పూర్తయ్యాక బయటపెడుతున్నారు. ఇది పూర్తిగా ప్రణాళికాబద్ధంగా జరుగుతున్న అక్రమం" అని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి, అక్రమ నిర్మాణాలను నిలిపివేసి, ప్రభుత్వ భూమిని రక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు తక్షణం విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటారా లేదా అన్నది చూడాల్సి ఉంది.

## మీ పార్టీ అధ్యక్షుడిపై ఆమె నోరు పారేసుకుంటే ఏం చేశారు



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పార్లమెంట్ ఆమోదించడంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు సంబరాలు చేసుకు న్నారు. అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు పార్లమెంట్ ఆమోదం తెలియజేయడంతో రాజకీయ నేతలు స్పందించారు.. ఏపీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అమరావతికి చట్టబ ద్ధత కల్పించడం శుభపరిణామం అన్నారు. అమరావతికి చట్టబద్ధత అంశంపై మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కూడా స్పందించారు.. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూనే ఆయన చేసిన ట్వీట్‌లో కమరావతి అంటూ పదం ఉపయోగించడంపై విమర్శలు వచ్చాయి. ఈ ట్వీట్‌పై దుమారం రేగింది. ఈ క్రమంలో విజయసాయిరెడ్డి తన ట్వీట్‌పై వివరణ ఇచ్చారు.. ఈసారి కూటమితో పాటుగా వైఎస్సార్‌సీపీ టార్గెట్ చేశారు. పార్ల మెంట్ ఉభయ సభల్లో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి బిల్లును ఆమోదించిన కేంద్రప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు అంటూ విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు. అదే సమయంలో 'రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి ఒక సూచన చేశారు.. ప్రభుత్వం కట్టేది అమరావతే తప్ప, కమరావతి కాకుండా చూసుకోండి.. తస్మాత్ జాగ్రత్త' అంటూ ట్వీట్ చేశారు. విజయసాయిరెడ్డి చేసిన ట్వీట్‌లో కమరావతి పదం ఉపయోగించడంపై కొందరు మండిపడ్డారు. తన ట్వీట్‌పై విమర్శలు రావడంతో విజయసాయిరెడ్డి మరోసారి స్పందించారు.'నిన్నటి నా ట్వీట్లో అమరావతిని కమరా వతి కానివ్వ వద్దు అన్న సూచనను చూసి గంగవెర్రులెత్తిన వారంతా, కూటమి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వ్యాఖ్యలకు ఏమి బదులిస్తారు? రాజధాని అమరావతిపై వైసీపీకి స్పష్టత, స్థిరమైన విధానం లేదు, టీడీపీకి చిత్తశుద్ధి ఇసుమంతైనా లేదు' అంటూ కూటమితో పాటుగా వైఎస్సార్‌సీపీని టార్గెట్ చేశారు. 'సాక్షాత్తు మీ వైసీపీ పార్టీ అధ్యక్షుడి పైన రాజ్యసభలో ఒక కాంగ్రెస్ ఎంపీ ఇలా నోరు పారేసుకుంటుంటే వైసీపీ ఎంపీలకు చీమకుట్టినట్లైనా అనిపించలేదా? అడ్డుకోరా? ఖండించరా? మౌన ప్రేక్షకులైనారా?' అంటూ వైఎస్సార్‌సీపీని ప్రశ్నించారు విజయసాయిరెడ్డి.విజయసాయిరెడ్డి వైఎస్సార్‌సీపీలో కీలకంగా వ్యవహరించారు.. ఆయనకు రాజ్యసభ ఎంపీ పదవి దక్కింది. అయితే 2024 ఎన్నికల తర్వాత అనూహ్యంగా విజయసాయిరెడ్డి తన ఎంపీ పదవికి, వైఎస్సార్‌సీపీకి రాజీనామా చేశారు. తాను రాజకీయాలను వదిలేసి పూర్తిగా వ్యవసాయం చేసుకుంటానని ప్రకటించారు. అయితే ఎక్స్ వేదికగా ఏపీలో రాజకీయ పరిణామాలపై విజయసాయిరెడ్డి స్పందిస్తున్నారు.

## నీటిపారుదల శాఖ అధికారులపై మంత్రి నిమ్మల సీరియస్



**విజయవాడ:** ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ అధికారుల తీరుపై మంత్రి నిమ్మల రామానాయుడు సీరియస్ అయ్యారు. విధి నిర్వహణలో అలసత్వంపై మంత్రి ఆగ్రహించారు. నియోజకవర్గాల వారీగా కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడికతీత పనుల అంచనాల తయారీపై అధికారులతో మంత్రి నిమ్మల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంచనాల తయారీపై ఇరిగేషన్ అధికారులు అలసత్వం ప్రదర్శించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏప్రిల్, మే నెలల్లో చేయాల్సిన పనులకు సంబంధించి ఇంకెప్పుడు అంచనాలు రూపొందిస్తారని సీఈలను మంత్రి ప్రశ్నించారు.గతంలో ఏప్రిల్, మేలో చేసే పనులకు జూన్‌లో అనుమతులు ఇచ్చేవారని.. గత ప్రభుత్వంలో వ్యవహరించినట్లుగా ఇప్పుడూ ప్రవర్తిస్తామంటే ఊరుకునేది లేదన్నారు. ఇరిగేషన్ అధికారులు ఇకనైనా తీరు మార్చుకోవాలని మంత్రి నిమ్మల హితవు పలికారు. సమర్పించని సీఈలు సోమవారం నాడు అమరావతి సచివాలయానికి వచ్చి సంజాయిషీ ఇచ్చుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## టీటీడీకి మినీ ట్రక్ విరాళంగా అందజేత



**తిరుమల :** తిరుమల దేవస్థానానికి అశోక్ లేల్యాండ్ సంస్థ శుక్రవారం టీటీడీకి రూ.8.75 లక్షలు విలువైన దోస్త్ ప్లస్ ఎక్సెల్ మినీ ట్రక్ ను విరాళంగా అందించింది.ఈ మేరకు ఆ సంస్థ ఏరియా మేనేజర్ మహ్మద్ నజీరుద్దిన్ శ్రీవారి ఆలయం ఎదుట వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి వాహనం తాళాలను అందజేశారు.తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీతిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 31 కంపార్టుమెంట్లు నిండిపోయాయి . టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. గురువారం స్వామివారిని 62,642 మంది భక్తులు దర్శించుకోగా 23,887 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల రూ.4.18 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.

## గత ప్రభుత్వంలో ఓ మంత్రి నాపై చెయ్యి చేసుకున్నారు



**అమరావతి:** గత ప్రభుత్వ హయాంలో ఇద్దరు మంత్రులు తనపట్ల దారుణంగా ప్రవర్తించారన్నారు శాస నమండలి మాజీ ఛైర్మన్ షరీఫ్. మూడు రాజ ధానుల బిల్లు శాసనమండలికి వచ్చిన సమయ ంలో జరిగిన పరిణామాలపై ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో ఓ మంత్రి తనపై చేయి చేసుకున్నారని.. మరో మంత్రి తనను దారుణంగా దూషిస్తూ తన పుట్టుకను నిందించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ రాజధానికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ ఆమోదం తెలపడంతో రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు జరిగాయి. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లోనూ వేడుకలు నిర్వహించారు. అక్కడ శాసన మండలి మాజీ ఛైర్మన్ ఎంఎ షరీఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. శాసనమండలిలో సిబ్బంది తన దగ్గరకు రాకుండా వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు అడ్డుకుని.. తన పైకి వచ్చారన్నారు షరీఫ్. ఆ పార్టీ సభ్యులంతా కుర్చీలు, బెంచీలు ఎక్కి టేబుల్ మీద కూర్చొన్నారన్నారు. తనను బెదిరించడంతో పాటుగా ప్రలోభపెట్టేందుకు ప్రయత్నించారన్నారు. తనకు డబ్బు లేదని బతుకుదెరువు చూపిస్తామని తనతో చెప్పారని వివరించారు. చివరికి శాసనమండలినే రద్దు చేస్తామని బెదిరించారన్నారు షరీఫ్. అయినా సరే తాను ఎక్కడా నిబంధనలకు విరుద్ధంగా నడుచుకోలేదన్నారు. నమాజ్ చేసుకుని అల్లాను ప్రార్థించుకుని సత్యం వైపునిలబడ్డానన్నారు. ఆనాడు శాసనమండలి ఛైర్మన్ హోదాలో, తనకు ఉన్న అధికారంతో మూడు రాజధానుల బిల్లును ఆమోదించలేదన్నారు. తనకు ఎంత ఒత్తిడి వచ్చినా, బెదిరించినా ధర్మంవైపు నిలబడ్డానని ఎమోషనల్ అయ్యారు. తనను శాసనమండలి ఛైర్మన్ పదవి నుంచి దింపేందుకు కుట్రలు జరిగాయన్నారు. ఎట్టకేలకు ఇప్పుడు అమరావతిని రాజధానిగా చట్టం చేస్తుండటం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు తనకు ఎమ్మెల్సీగా, ఆ తర్వాత మండలి ఛైర్మన్‌గా అవకాశం ఇచ్చారన్నారు షరీఫ్. పార్టీలో చిత్తశుద్ధితో పనిచేసినందుకు ఈ అవకాశం కల్పించారని.. తాను ఆ రుణం తీర్చుకునే అవకాశం శాసనమండలిలో మూడు రాజధానుల బిల్లు చర్చకు వచ్చినప్పుడు లభించిందన్నారు. ఆ రోజు మూడు రాజధానుల బిల్లు సమయంలో.. చంద్రబాబు శాసనమండలిలోని ఎదురుగా గ్యాలరీలో కూర్చున్నారని.. అమరావతిపై ఆయన తపన, ఆలోచన వృథాగా పోకూడదనే చిత్తశుద్ధితో నిర్ణయం తీసుకున్నట్లు షరీఫ్ తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో మూడు రాజధానుల పేరుతో వికేంద్రీకరణ బిల్లును తీసుకొచ్చారు.. అసెంబ్లీలో ఆమోదం తర్వాత శాసనమండలి ఆమోదానికి పంపారు. అయితే శాసనమండలిలో హైడ్రామా నడిచింది. అప్పటి శాసనమండలి ఛైర్మన్ షరీఫ్ తనకున్న విచక్షణాధికారంతో ఈ బిల్లులను సెలెక్ట్ కమిటీకి పంపారు. ఆ తర్వాత నాటకీయ పరిణామాలు జరిగాయి.. గత ప్రభుత్వం శాసనమండలిని రద్దు చేస్తూ తీర్మానం చేసి ఆ తర్వాత వెనక్కు తీసుకుంది. ఆ సమయంలో జరిగిన పరిణామాలను షరీఫ్ ప్రస్తావించారు.

# ప్రభుత్వ భూమి కబ్జా...

## హెచ్ఎండిఏ లేఔట్ పేరిట మోసం.

### సర్వే నంబర్ 170.. మొత్తం 2.22 గుంటలు మాయం.



**కుత్బుల్లాపూర్ : ఏప్రిల్ 3 (పీపుల్స్ న్యూస్)** మోసగాళ్లు రోజురోజుకు కొత్త పుంతలు తొక్కుతూరెచ్చిపోతున్నారు. సులభంగా డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతో అమాయక ప్రజలను మాయమాటలు చెప్పి మోసం చేస్తున్న ఘటనలు పెరుగుతున్నాయి. తాజాగా గాజులరామారం పరిసర ప్రాంతంలో కొందరు కబ్జారాయుళ్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించి,





దానిని హెచ్ఎండిఏ లేఔట్‌గా ప్రచారం చేస్తూ అనేక మంది ప్రజలకు మోసం చేస్తూ ప్లాట్ల విక్రయాలు జరుపుతున్న విషయం వెలుగులోకి వచ్చింది.స్థానికుల సమాచారం ప్రకారం, సర్వే 170 నంబర్లలో గాజులరామరంలో ఉన్న ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసి, ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్లు వేసి, ప్లాట్లు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. అనంతరం "హెచ్ఎండిఏ ఆమోదం పొందిన లేఔట్" అని నమ్మబలికి, కొనుగోలుదారులను ఆకర్షిస్తూ భారీ మొత్తాల్లో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే పలువురు అమాయక ప్రజలు మోసపోయినట్లు సమాచారం. అధికారిక ధృవీకరణ లేకుండానే ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఇప్పుడు ఆందోళన చెందుతున్నారు. ఈ వ్యవహారంపై రెవెన్యూ అధికారులకు







తెలుసా.. ? లేదా అన్నది స్పష్టత లేదు. ఇంత బహిరంగంగా ప్లాటింగ్ జరుగుతున్న రెవెన్యూ అధికారులు ఎందుకు మౌనం గా ఉన్నారన్నది తెలియాల్సివుంది.

ప్రభుత్వ భూములపై కబ్జాలు జరుగుతున్నా సంబంధిత శాఖలు నిర్లక్ష్యం వహించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఇప్పటికే ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

**మాయమాటలకు బలవుతున్నారు...**


రోజురోజుకు భూమి మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం అత్యంత కీలకంగా మారింది. కష్టపడి సంపాదించిన డబ్బును రక్షించుకోవడంలో చిన్న నిర్లక్ష్యమే పెద్ద నష్టాలకు దారితీస్తోంది. ముఖ్యంగా కబ్జా రాయుళ్ల తప్పుడు ప్రచారాలతో ప్రభుత్వ భూములను సైతం ఆక్రమించి, వాటిని హెచ్ఎండిఏ లేఔట్‌లు లేదా అనుమతులు ఉన్న ప్రాజెక్టులుగా చూపిస్తూ అమాయకులను మోసం చేస్తున్నారు.

ఇలాంటి మోసాలకు గురవుతున్న వారికి ఎక్కువగా సరైన సమాచారం లేకపోవడం, ఆకర్షణీయమైన ధరలు, వేగంగా లాభాలు వస్తాయన్న ఆశలతో నిర్ణయాలు తీసుకోవడం వల్లనేనని నిపుణులు చెబుతున్నారు. కేవలం బ్రోకర్ల మాటలు లేదా ప్రచారాలను నమ్మి ప్లాట్లు కొనుగోలు చేయడం ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు.

భూమి కొనుగోలు చేసే ముందు సంబంధిత భూమికి హెచ్ఎండిఏ లేదా ఇతర అధికారిక సంస్థల అనుమతులు ఉన్నాయా లేదా అన్నది తప్పనిసరిగా పరిశీలించాలి. లేఔట్ అప్రూవల్, ల్యాండ్ యూజ్, రిజిస్ట్రేషన్ వివరాలు వంటి అంశాలను అధికారిక రికార్డుల ద్వారా ధృవీకరించుకోవాలని సూచిస్తున్నారు. అవసరమైతే న్యాయ నిపుణుల సలహా తీసుకోవడం ఉత్తమమని చెబుతున్నారు.

ఇక ప్రభుత్వం కూడా ఇలాంటి కబ్జాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మోసపూరిత ప్రకటనలు చేసే వ్యక్తులపై వెంటనే కేసులు నమోదు చేసి, బాధితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.మొత్తానికి, ఆకర్షణీయ ఆఫర్లు చూసి తొందరపడి నిర్ణయాలు తీసుకోవడం కన్నా, పూర్తి స్థాయిలో సమాచారం సేకరించి జాగ్రత్తగా ముందడుగు వేయడం ద్వారా మాత్రమే ఇలాంటి మోసాల నుంచి తప్పించుకోవచ్చు.

# సీబీఎస్ఈలో కీలక మార్పు ఇకపై మూడు భాషల విధానం తప్పనిసరి





**న్యూ ఢిల్లీ :** ద సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) విద్యా విధానంలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి మూడు భాషల విధానాన్ని అమలు చేయబోతుంది. 2031 నాటికి పదో తరగతిలో కూడా మూడు భాషల విధానం అమలయ్యేలా ఈ మార్పు చేపట్టింది. అయితే, ఒకేసారి 2031లో అమలు చేయడం కాకుండా, ఇందుకోసం ఇప్పటినుంచే త్రిభాషా విధానాన్ని అమలు చేయబోతుంది.ఈ విద్యా సంవత్సరం నుంచి ఆరో తరగతిలో మూడు భాషల విధానం అమలవుతుంది. 2026-27కు సంబంధించి, ఆరో తరగతికి, 2027-28లో ఏడో తరగతికి, 2028-29లో ఎనిమిదో తరగతికి, 2029-30 నాటికి తొమ్మిదో తరగతికి, 2031-31 నాటికి పదో తరగతికి మూడు భాషల విధానాన్ని అమలు చేయలని సీబీఎస్ఈ నిర్ణయించింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఆరో తరగతి చదివే వారు మూడు భాషలు చదవాల్సి ఉంటుంది. ఇకపై పదో తరగతి వరకు ప్రతిఏటా ఇలాగే ఈ విధానం అమలవుతుంది. ప్రస్తుతం సీబీఎస్ఈలో రెండు భాషల విధానమే అమలవుతున్న సంగతి తెలిసిందే. ఇంగ్లీష్‌తోపాటు మరో ప్రాంతీయ భాషను మాత్రమే అమలు చేస్తున్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఈపీ) 2020లో వచ్చిన సూచనలకు అనుగుణంగా ఈ మార్పు తీసుకొచ్చింది సీబీఎస్ఈ బోర్డు. బహుభాషా విధానం వల్ల ఉపయోగం ఉంటుందనేది దీని ఉద్దేశం. భారతీయ భాషలకు ఆదరణ కూడా పెరుగుతుందని ప్రభుత్వం కూడా విశ్వసిస్తోంది.

# ఆగి ఉన్న వాహనాన్ని ఢీకొట్టిన లారీ.. కాంగ్రెస్ నేత, ఆయన డ్రైవర్ మృతి





**చండీగఢ్:** కాంగ్రెస్ పార్టీకి చెందిన నేత రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆయన ప్రయాణించిన ఎస్‌యూవీ వాహనం టైర్ రిపేర్ కోసం రోడ్డు పక్కన నిలిచి ఉన్నది. ఒక లారీ వెనుక నుంచి ఆ వాహనాన్ని ఢీకొట్టింది. కాంగ్రెస్ నేతతో పాటు డ్రైవర్ ఈ ప్రమాదంలో మరణించారు. పంజాబ్ కాంగ్రెస్ నేత ఖుష్‌బాజ్ సింగ్ జట్టానా తన ఎస్‌యూవీ వాహనంలో ప్రయాణించారు. గురువారం రాత్రి కుండ్లీ-ఘజియాబాద్-పల్వాల్ ఎక్స్‌ప్రెస్ వేపై వెళ్తుండగా ఆ వాహనం టైర్‌లో గాలిపోయింది. దీంతో రిపేర్ కోసం ఆ వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపారు.కాగా, వేగంగా వచ్చిన లారీ ఆగి ఉన్న ఎస్‌యూవీని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఖుష్‌బాజ్ జట్టానాతో పాటు ఆయన డ్రైవర్ పర్మిందర్ సింగ్ మరణించారు. ఆయన గన్‌మ్యాన్‌కు గాయాలయ్యాయని పోలీస్ అధికారి తెలిపారు. ఖుష్‌బాజ్ జట్టానా వాహనాన్ని ఢీకొట్టిన లారీని గుర్తించినట్లు చెప్పారు. పరారీలో ఉన్న లారీ డ్రైవర్ కోసం వెతుకుతున్నట్లు వెల్లడించారు.మరోవైపు 45 ఏళ్ల ఖుష్‌బాజ్ సింగ్ జట్టానా 2017, 2022 పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో తల్వండి సాబో స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం బఠిండా రూరల్ నుంచి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నారు. ఆయన అకాల మరణంపై పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షుడు అమరీందర్ సింగ్ రాజా వారింగ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 'ఘోర రోడ్డు ప్రమాదంలో చురుకైన, భవిష్యత్తు ఉన్న యువ నాయకుడు ఖుష్‌బాజ్ జట్టానాను కోల్పోవడం చాలా బాధాకరం' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. పంజాబ్ కాంగ్రెస్ నేతలు కూడా ఆయన మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు.

# "హార్మూజ్‌లో నావికులను కోల్పోయిన ఏకైక దేశం మాదే": ఇరాన్ యుద్ధ చర్చల్లో భారత్ ఆవేదన






**న్యూ ఢిల్లీ :** పశ్చిమాసియాలో రగులుతున్న యుద్ధ జ్వాలలు సముద్ర మార్గాలను రక్తసిక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా ప్రపంచ రవాణా సరఫరాకు ఎంతో ముఖ్యమైన హార్మూజ్ జలసంధిని ఇరాన్ తన గుప్పెట్లోకి తీసుకోవడంతో.. ప్రపంచ వాణిజ్యం స్తంభించిపోయింది. ఈ క్రమంలోనే బ్రిటన్ నిర్వహించిన 60 దేశాల ఉన్నత స్థాయి వర్చువల్ సమావేశంలో భారత్ తన గళాన్ని బలంగా వినిపించింది. ఈ యుద్ధంలో పౌరులను, ముఖ్యంగా నావికులను కోల్పోయిన ఏకైక దేశం మాదేనంటూ భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఆవేదన వ్యక్తం చేశారు.60కి పైగా దేశాలు పాల్గొన్న ఈ వర్చువల్ సమావేశంలో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించిన విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. కొనసాగుతున్న సంఘర్షణ ఉధృతిని తగ్గించడానికి దౌత్యమే అత్యంత ఆచరణీయమైన మార్గమని.. భారత్ విశ్వసిస్తోందంటూ వ్యాఖ్యానించారు. అంతేకాకుండా భారతదేశ ఇంధన భద్రతపై ఈ సంక్షోభం చూపే ప్రభావాన్ని, అలాగే గల్ఫ్‌లో వాణిజ్య నౌకలపై జరిగిన దాడుల్లో నావికులను కోల్పోయిన ఏకైక దేశం భారత దేశమేనన్న వాస్తవాన్ని ఆయన నొక్కి చెప్పారు. హార్మూజ్ జలసంధిలో చిక్కుకుపోయిన విదేశీ నౌకలపై జరిగిన దాడుల్లో ఇప్పటి వరకు ముగ్గురు భారతీయ నావికులు మరణించగా.. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు.డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ గణాంకాల ప్రకారం.. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఈ కీలక జలమార్గంలో పౌరులను కోల్పోయిన ఏకైక దేశం భారత్ మాత్రమే. దీన్ని ఉద్దేశించే విక్రమ్ మిస్రీ ఈరకమైన కామెంట్లు చేశారు. అలాగే "అంతర్జాతీయ జల మార్గాల్లో నౌకాయాన స్వేచ్ఛను పునరుద్ధరించడం ఇప్పుడు అత్యంత కీలకం. దౌత్యం, చర్చల ద్వారానే ఈ ఉద్రిక్తతలను తగ్గించగలమని భారత్ విశ్వసిస్తోంది" అని అత్యధికంగా ముడి చమురును దిగుమతి చేసుకునే దేశాల్లో భారత్ ఒకటి. మన దేశ ఇంధన అవసరాలు పశ్చిమాసియా దేశాలతో ముడిపడి ఉన్నాయి. హార్మూజ్ జలసంధి మూతపడటంతో చమురు ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇది భారత ఆర్థిక వ్యవస్థపై నేరుగా ప్రభావం చూపుతోంది. ఈ సంక్షోభం కేవలం యుద్ధం చేస్తున్న దేశాలకే కాకుండాయయయ భారత్ వంటి దేశాల ఇంధన భద్రతకు పెను సవాలుగా మారిందని విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది.

# 2003 నాటి హత్య కేసులో ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి కుమారుడికి శిక్ష




**చండీగఢ్:** ఎన్సీపీ నేత రామావతార్ జగ్గీ హత్య కేసులో ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం అజిత్ జోగి కుమారుడు అమిత్ జోగిని దోషిగా తేల్చింది ఛత్తీస్‌గఢ్ హైకోర్టు. 2003లో అంటే సుమారు 23 ఏళ్ల క్రితం జరిగిన ఈ హత్య కేసులో ఇప్పుడు దోషిని గుర్తించింది హైకోర్టు. మూడు వారాల్లోగా అమిత్ జోగి లొంగిపోవాలని ఆదేశించినట్లు సీబీఐ తరఫు న్యాయవాది వెల్లడించారు.తన తండ్రి స్థాపించిన జనతా కాంగ్రెస్ ఛత్తీస్‌గఢ్ (జే) అధ్యక్షుడిగా ఉన్న అమిత్ జోగిని 2007లో కింది కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. అయితే సీబీఐ చేసిన అప్పీల్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు 2003 నాటి ఈ హత్య కేసు విచారణను హైకోర్టు గత నెలలో తిరిగి విచారణ ప్రారంభించింది. సీబీఐ దరఖాస్తు దాఖలు చేయడంలో తీవ్ర జాప్యం జరిగిన మాట వాస్తవమే అయినప్పటికీ.. ప్రత్యర్థి పార్టీ నేతను హత్య చేసేందుకు కుట్ర పన్నారంటూ అమిత్ జోగిపై ఉన్న ఆరోపణలు అత్యంత తీవ్రమైనవని గతేడాది నవంబర్‌లో సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.తాజాగా గురువారం ఈ కేసును విచారించిన ఛత్తీస్‌గఢ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేష్ సిన్హా, జస్టిస్ అరవింద్ కుమార్ వర్మలతో కూడిన ధర్మాసనం.. అమిత్ జోగిని నిర్దోషిగా విడుదల చేస్తూ గతంలో కింది కోర్టు ఇచ్చిన తీర్పును పక్కనబెట్టింది. ఆయన్ను దోషిగా తేల్చుతూ, లొంగిపోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు సీబీఐ కౌన్సెల్ వైభవ్ ఎ. గోవర్ధన్ పీటీఐకి తెలిపారు. హైకోర్టు తీర్పుపై అమిత్ జోగి స్పందిస్తూ.. తనకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోనే నిర్దోషిగా తేలిన తనను, కనీసం వాదన వినిపించే అవకాశం కూడా ఇవ్వకుండానే దోషిగా ప్రకటించారని పేర్కొన్నారు. ఇది తనకు జరిగిన అన్యాయని పేర్కొన్నారు. నిజం ని, నుంచి తనకు న్యాయం జరుగుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# జుడిషియల్ అధికారుల ఘెరావ్ ఘటనలో మాస్టర్‌మైండ్ అరెస్టు



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా జిల్లాలో ఏడు మంది జుడిషియల్ అధికారుల్ని బుధవారం నిరసనకారులు ఘెరావ్ చేసిన విషయం తెలిసిందే. ఆ ఘటనకు చెందిన మాస్టర్ మైండ్‌ను శుక్రవారం బెంగాల్ పోలీసులు అరెస్టు చేశారు. సిలిగురిలోని బగ్‌డోగ్రా ఎయిర్ పోర్టు నుంచి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని మొఫక్కరుల్ ఇస్లామ్‌గా గుర్తించారు. అతను ఓ అడ్వకేట్. అయితే విమానం ఎక్కేందుకు వెళ్లిన అతన్ని అరెస్టు చేశారు. కాలియాచాక్‌లో జరిగిన ఘటనలో అతనే మాస్టర్‌మైండ్ అని, ఓ బీడీఓ ఆఫీసులో ఏడు మంది జడ్జీలను నిర్బంధించారని, పారిపోయేందుకు అతను ఫ్లైట్ ఎక్కే సమయంలో అదుపులోకి తీసుకున్నట్లు ఓ అధికారి తెలిపారు. అయితే జుడిషియల్ అధికారుల్ని నిర్బంధించిన ఘటనలో ఇప్పటి వరకు పోలీసులు 33 మందిని అరెస్టు చేశారు. దాంట్లో ఓ ఐఎస్ఎఫ్ అభ్యర్థి కూడా ఉన్నారు.

# ఇరాన్ యుద్ధం వేళ పెంటగాన్‌లో ప్రకంపనలు పీట్ హెగ్సెత్ డిమాండ్‌తో అమెరికా ఆర్మీ చీఫ్ రాజీనామా





**అమెరికా:** ఇరాన్‌తో యుద్ధం తీవ్రం అవుతున్న వేళ అమెరికా రక్షణ శాఖ కీలక నిర్ణయాలు అంతర్జాతీయ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ముఖ్యంగా ఆదేశ రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ తనదైన శైలిలో సాయుధ దళాల పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే తాజాగా అమెరికా సైన్యాధిపతి జనరల్ ర్యాండీ జార్జ్‌ను పదవి నుంచి వైదొలగాలని హెగ్సెత్ ఆదేశించగా.. ఆయన తక్షణమే బాధ్యతల నుంచి తప్పుకున్నారు. ఈ విషయాన్ని పెంటగాన్ వర్గాలు అధికారికంగా ధ్రువీకరించాయి.జనరల్ ర్యాండీ విషయాన్ని పెంటగాన్ వర్గాలు అధికారికంగా జార్జ్ నిష్క్రమణ..పదాతిదళ అధికారిగా కెరియర్ ప్రారంభించిన ర్యాండీ జార్జ్.. ప్రఖ్యాత వెస్ట్‌పాయింట్ మిలిటరీ అకాడమీ నుంచి పట్టా పొందారు. ఆపై అమెరికా సైన్యంలో విశేష సేవలు అందించారు. గల్ఫ్ యుద్ధంతో పాటు ఇరాక్, అఫ్గానిస్థాన్ యుద్ధంలోనూ కీలక బాధ్యతలు నిర్వర్తించిన అనుభవం ఆయనకు ఉంది. గతంలో లాయిడ్ ఆస్టిన్ సహాయకుడిగా పని చేసిన ఆయన.. గతేడాది జరిగిన ఉన్నత స్థాయి అధికారుల తొలగింపుల నుంచి బయటపడగలిగారు. అయితే ప్రస్తుత రక్షణ మంత్రి హెగ్సెత్ చేపట్టిన మిలిటరీ ప్రక్షాళనలో భాగంగా ఇప్పుడు ఆయన కూడా పదవిని వదులుకోవాల్సి వచ్చింది. ర్యాండీ అకస్మాత్తుగా బాధ్యతల నుంచి తప్పుకోవడంతో.. అమెరికా ఆయన చేసిన సేవలను కొనియాడుతూ కృతజ్ఞతలు తెలుపుతూ ప్రకటన విడుదల చేసింది.

# ట్రంప్‌కు జ్ఞానోదయం అయ్యేనా ?

పిల్లికి చెలగాటం..ఎలుకకు ప్రాణ సంకటం అన్న చందంగా ఇప్పుడు అమెరికా, ఇరాన్‌ల యుద్ధం తయారయ్యింది. ప్రపంచం అతలాకుతలం అవుతున్నా..ఇరాన్ కోలుకోలేకుండా చేయడమే లక్ష్యంగా ట్రంప్ మూర్ఖంగా ముందుకు సాగుతున్నారు. ట్రంపం ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదు. ఇంటాబయటా నిరసనలు ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నా పట్టించుకోవడం లేదు. ఇకముందు ప్రపంచంలో ఇంధన కొరత తీవ్ర రూపం దాల్చడం ఖాయంగా కనిపిస్తుంది. ఇంధన కొరత అన్ని దేశాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. దీనిగురించి ట్రంప్‌కు పెద్దగా బెంగ లేదు. ప్రజలు ఏమయితే ఏమిటన్న ధోరణిలో ఆయన యుద్ధాన్ని ప్రేరేపించారు. ప్రపంచంలో ఏ దేశంలో ఏమి జరిగినా అది మన ఇంట్లో పొయ్యిలో పిల్లి లేవాలా వద్దా అన్నంత ప్రభావం చూపుతోంది. ఇప్పుటికే మనదేశంలో హోటల్ పరిశ్రమ కుదేలయ్యింది. ఇలాగే యుద్ధం కొనసాగితే దాని ప్రభావం ఎన్నాళ్లు ఉంటుందో చెప్పలేం.ఎందుకంటే యుద్ధం మొదలు పెట్టి ఇరాన్÷-ను దెబ్బతీసినందుకు గాను ఇరాన్ కూడా గట్టిగానే ఎదురిస్తోంది. అంతు చూస్తామని అమెరికాను హెచ్చరి స్తోంది. తమకు నాలుగు వేల కిలోమీటర్ల దూరంలోని డిగో గార్షియా మీద ఇరాన్ చేసిన దాడిని తక్కువగా అంచనా వేయటం తగదని అమెరికా పూర్వ అధ్యక్షుడు బిల్ క్లింటన్ ప్రస్తుత అధ్యక్షుడు ట్రంప్‌కు హితవు పలుకుతున్నాడంటే ఇక పైనైనా ఆచితూచి నిర్ణయం తీసుకోవాల్సిన ఆవశ్యకతను చెప్పడమే! అత్యంత అధునాతన ఎఫ్ 35 యుద్ధ విమానంపై ఇరాన్ దాడి చేసిందన్న వార్త ప్రపంచ దేశాలను ఉలికిపాటుకు గురిచేసింది. యుద్ధ తంత్ర నిపుణులు ఇరాన్ బలిమి లెక్కింపులో అమెరికా వ్యూహాన్ని తప్పుపట్టారు. తాజా వ్యూహంలో హర్మూజ్ జలసంధి ఇరాన్ పట్టు సడలించేందుకు ట్రంపు నానా యాతన పడుతున్నారు. అది సాధ్యం కావడం లేదు. ఇరాన్ తో సత్సంబంధాలు నెరపుతున్న భారత్ వంటి దేశాల నౌకలకే సేఫ్ ప్యాసేజ్ లభించింది. అయినా ప్రపంచవ్యాప్తంగా ఉన్న చమురు సంక్షోభంలో భారత్ కూడా చిక్కుకోక తప్పడంలేదు. కొన్ని నౌకలు భారతీయ పోర్టులకు చేరినా దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల కొరత బ్లాక్ మార్కెట్, రవాణా వాహనాలు చార్జీలు పెంపు వంటి అంశాల నుంచి ఎప్పటికి సాధారణ స్థాయికి చేరుకుంటుందో చెప్పలేం. హర్మూజ్ జలసంధి ఇరాన్ పట్టు నుంచి తప్పించడానికి వెళ్తున్న యుద్ధ విమానాలకు శ్రీలంక అనుమతి నీయకపోవడంతో అమెరికా ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. హర్మూజ్ పై సైనిక చర్యకు ముందుకు రాని నాటో కూటమి దేశాలతో, తమ భద్రతను తామే ఏర్పాటు చేసుకోవాలని ట్రంప్ చేతులెత్తేశారు. ఆయన నిర్ణయాలకు మిత్ర దేశాల వత్తాసు లభించడం లేదు. ఇరాన్ వార్ కారణంగా ఖతార్ ఎల్ఎన్జి ఎగుమతులకు 5 ఏళ్ల పాటు దారి దొరికే పరిస్థితి లేదని తేలిపోయింది. ఇరాన్, అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం మానవ రహిత కార్యాచరణగా సాగుతోంది. కేవలం ఆయా దేశాల మౌలిక వనరుల విచ్ఛిత్తి పైనే దాడిగా చెప్పుకోవాలి. నెల రోజులుగా జరుగుతున్న యుద్ధాన్ని విశ్లేషిస్తున్న వారెవరైనా ఈ యుద్ధం ఆగేందుకు దారి లేదని, ఆపేందుకు ఎవరూ ముందుకు రావడంలేదని వారి వైఖరులే స్పష్టపరుస్తున్నాయి. తాజాగా ఇరాన్ అమెరికా ఉద్రిక్తతలు హిందూ మహా సముద్రానికి విస్తరించాయి. అమెరికా వ్యూహాత్మక సైనిక స్థావరం డిగో గారియాను ఇరాన్ లక్ష్యం చేసుకోవడంతో అమెరికాలో కలవరం బయలుదేరింది. ఇరాన్ వద్ద ఇలాంటి శక్తివం తమైన బాంబులున్నట్లు అంచనా వేయడంలో అమెరికా దాదాపు విఫలమైనట్లే. ఇప్పుడు అమెరికా ఆత్మరక్షణలో పడిపోయింది. అయినా ట్రంప్ తన అహంకారాన్ని వీడడం లేదు. యురేనియం శుద్ధి చేసే సామర్థ్యం ఇరాన్‌కు లేదని, అలాగే బాలిస్టిక్ క్షిపణులు తయారు చేసే సామర్థ్యం కూడా లేకుండా చేసి తాము విజయం సాధించినట్లేనని ఈ మధ్యనే ఇజ్రాయిల్ ప్రధాని బెంజి మెన్ నెతన్యాహు ఒక సందర్భంలో సంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్‌ను అణ్వస్త్ర తయారీ వరకు వెళ్లకుండా చేయడమే తమ అంతిమ లక్ష్య మని అమెరికా ఇజ్రాయిల్ ప్రకటించుకున్నాయి. అదే నిజమైతే ఇప్పుడు వాళ్ళు ఆ దిశగా విజయం సాధించినట్లే. ఇజ్రాయిల్ లక్ష్యం అదే అయినప్పుడు మరికొంత కాలం యుద్ధాన్ని సాగతీయడం



ఉభయులకూ,ద

ఈ ప్రపంచానికీ మంచిది కాదు. టెహ్రాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ సంయుక్తంగా చేపట్టిన యుద్ధం 34వ రోజుకు చేరుకుంది. ఇరుదేశాల పరస్పర దాడుల వల్ల పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఇస్లామిక్ రిపబ్లిక్‌పై అమెరికా జరిపే ఏ భూతల దాడినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాగేర్ గాలిబాఫ్ ప్రకటించారు. ఇందుకోసం 7 మిలియన్ల ఇరానీయులు సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. అమెరికాతో సంప్రదింపుల భాగస్వామిగా పేరు వినిపిస్తున్న మహమ్మద్ బఘేర్ ఖాలిబాఫ్, యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి అమెరికాకు సవాలు విసురుతూ వరుసగా ఆన్‌లైన్ పోస్టులు పెడుతున్నారు. అమెరికా- ఇజ్రాయిల్ తమపై అకారణంగా దాడులు చేస్తున్నాయని ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడుల కారణంగా దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను తిరిగి పునరుద్ధరించడానికి నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందుకోసం దేశ వ్యాప్త కార్యక్రమం చేపట్టాలని నిర్దేశించారు. అమెరికా- ఇజ్రాయిల్ తమ దేశంపై కొనసాగిస్తోన్న నీచమైన, దురాక్రమణ దాడుల ను మొజ్తాబా తీవ్రంగా ఖండించారు. ఇరాన్ అభివద్ధిని విస్తరించడం, ఉజ్వల భవిష్యత్తుకు ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మొత్తంగా అమెరికాను ఎదిరించే సాహసం ఇరాన్ చేస్తోంది. ఇది అమెరికాకు ముఖ్యంగా ట్రంప్‌కు గుణపాఠం కావాలి.

# కువైట్ చమురుశుద్ధి కర్మాగారంపై దాడి

- డ్రోన్లతో విరుచుకు పడ్డ ఇరాన్
- పెద్ద ఎత్తున మంటలు చెలరేగినట్లు కువైట్ ప్రకటన




**కువైట్ సిటీ,ఏప్రిల్3:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. శుక్రవారం కువైట్ లోని ప్రధాన చమురుశుద్ధి కర్మాగారం మీనా అల్-అహ్మదిపై ఇరాన్ డ్రోన్లతో విరుచుకు పడింది. దీంతో ఆ ప్రాంతంలో భారీఎత్తున మంటలు చెలరేగినట్లు కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రకటించింది. మంటలు అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొంది. ఈ దాడిలో ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదని తెలిపింది. ప్రపంచంలోని అతిపెద్ద చమురు శుద్ధి కర్మాగారాల్లో మీనా అల్-అహ్మది ఒకటి. కువైట్ చమురు ఉత్పత్తికి ఇది చాలా కీలకం. మీనా అల్-అహ్మది కర్మాగారం నుంచి రోజుకు 3,46,000 బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేస్తారు. దాదాపు లక్షల బ్యారెళ్ల మేర డీజిల్, ఇతర శుద్ధి చేసిన ఇంధనాలను ఆసియా, యూరప్‌లోని మార్కెట్లకు ఎగుమతి చేస్తూ.. ప్రభుత్వానికి కీలకమైన ఆదాయ వనరుగా నిలుస్తోంది. ఈ కర్మాగారం లేకపోతే అక్కడ ఉత్పత్తి అయ్యే చమురును శుద్ధి చేయలేక బావులను మూసివేయాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. ఇక్కడినుంచి భారత్‌తో సహా ఇతర ప్రపంచదేశాలు చమురు దిగుమతి చేసుకుంటాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రస్తుతం భారత్.. కువైట్ నుంచి చమురు దిగుమతులు నిలిపివేసింది. జాతీయ ఆయిల్ కంపెనీపై డ్రోన్ దాడి జరిగినట్లు కువైట్ న్యూస్ ఏజన్సీ శుక్రవారం పేర్కొంది. దీంతో పలు యూనిట్లలో మంటలు చెలరేగాయని తెలిపింది. ఉదయం మినా అల్-అహ్మదీ ర్గి÷నైరీ లక్ష్యంగా డ్రోన్ దాడి జరిగిందని కువైట్ పెట్రోలియం కార్పోరేషన్ (కెపిసి) మీడియాకు తెలిపింది. ఫలితంగా పలు యూనిట్లలో మంటలు చెలరేగాయని, అత్యవసర బృందాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని పేర్కొంది. గల్ఫ్ భూభాగంపైకి ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్‌లను వైమానిక రక్షణవ్యవస్థ సమర్థవంతంగా అడ్డుకుంటుందని కువైట్ సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. దేశవ్యాప్తంగా సైరన్‌లు మోగుతున్నాయని బహ్రెయిన్ అంతర్గత మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది. మరిన్ని వివరాలు వెల్లడించేందుకు నిరాకరించింది.



# బీటలు వారుతున్న పునాది విద్య!

విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడానికి ప్రాథమిక పాఠశాలలు మొదటి స్తంభాలు. బాలలందరికి ప్రాథమిక విద్య సజావుగా సమకూరితే ఆ జాతికి ఆర్థిక అభ్యున్నతి చేకూరుతుంది. కానీ, మన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉచిత విద్య లభిస్తున్నప్పటికీ అందులో నాణ్యత నేతిబీర చందంగా మారింది. దీనికి ప్రధాన కారణం- తరగతి గదిలో విద్యార్థుల తలకాయల ఆధారంగా ఉపాధ్యాయులను కేటాయించడం. ప్రాథమిక వ్యవస్థలో 30 మందికి ఒక ఉపాధ్యాయుడు అనే నిబంధన కారణంగా చాలా ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్య అందని ద్రాక్షగా మారింది. రాష్ట్రంలో 36శాతం ప్రాథమిక పాఠశాలలు ఒకే ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. 82శాతం ప్రాథమిక బడుల్లో బహుళ తరగతి బోధన నడుస్తున్నది. పిల్లలకు కనీస అభ్యసన సామర్థ్యాలు బోధించడం కూడా కష్టంగా మారింది. ఫలితంగా సమస్యలఒడిలో తొలి చదువులు సతమతమవుతున్నాయి. ఆకునూరి మురళి నేతృత్వంలోని విద్యాకమిషన్ 434 సిఫారసులతో విద్యా విధాన పత్రాన్ని ప్రభుత్వానికి 2026 ఫిబ్రవరి 26న అందించింది. విద్యా కమిషన్ నివేదికలో ప్రాథమిక విద్యకు సంబంధించి అనేక లోపాలను బయటపరిచింది. మధ్యాహ్న భోజనం, బోధనేతర పనులు, వివిధ రకాల నివేదికల తయారీ మొదలైన పరిపాలన పరమైన పనుల ఒత్తిడి వలన కేవలం మూడుగంటలు మాత్రమే బోధనకు సమయం కేటాయిస్తున్నారని నివేదిక తేట తెల్లంచేసింది. అలాగే రాష్ట్రంలో 2554 ప్రాథమిక బడులు ఒకే రూమ్‌తో కొనసాగుతున్నాయి అలాగే 5539 బడులు రెండు రూములతో 2686 బడులు మూడు రూములతో



కొనసాగుతున్నాయని విద్యానివేదిక ప్రాథమిక బడుల లోపాలను ఎత్తిచూపింది.అలాగే రాష్ట్రంలో ఏకోపాధ్యాయ బడులు 36శాతం ఉన్నాయి. ఈ బడులలో ఒకే ఉపాధ్యాయుడు పరిపాలన సంబంధమైన పనులు చూసుకుంటూ పద్దెనిమిది సబ్జెక్టులను బోధిస్తున్నాడు. అలాగే 82శాతం బడులు ఒకరిద్దరు ఉపాధ్యాయులతో నడుస్తున్నవి. గత దశాబ్ద కాలంగా ప్రాథమికబడుల్లో తరగతికి ఉపాధ్యాయుడిని కేటాయించమని ఉపాధ్యాయ లోకం అడుగుతున్న ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో ప్రాథమిక బడుల్లో విద్యార్థుల సంఖ్య అంతకంతకు తగ్గుతున్నది. ప్రధానంగా ఉపాధ్యాయుల కొరత వలన పునాది స్థాయి అయిన ప్రాథమిక విద్య పగుళ్ల బారిన పడుతున్నది. ఇలాంటి కారణాలతో జాతీయ విద్య సర్వేలలో ప్రాథమిక స్థాయిలో రాష్ట్రం ర్యాంకు మెరుగుపడడం లేదు. పూర్వ ప్రాథమిక విద్యను ప్రాథమిక స్థాయికి అనుసంధానం చేయాలనే సిఫారసును విద్యా కమిషన్ తన నివేదికలో వెల్లడించింది.కానీ, తరగతికి ఒక ఉపాధ్యాయున్ని ఇవ్వాలనే అంశాన్ని కూడా చేర్చిస్తే బాగుండేది. పది కంటే తక్కువ విద్యార్థులు ఉన్న ప్రాథమిక బడులను సమీప ప్రాథమిక బడులలో విలీనం చేస్తే మిగులు ఉపాధ్యాయులను సమీప బడికి పంపవచ్చు. ఆ విధంగా 20-50 మధ్య పిల్లలు ఉన్న బడులకు నలుగురు ఉపాధ్యాయులు చొప్పున అలాగే యాభైకంటే ఎక్కువ విద్యార్థులు ఉంటే తరగతికి ఒక ఉపాధ్యాయున్ని ఇస్తే ప్రాథమిక బడులు బాగుపడతాయి. 13244 ప్రయివేటు బడులలో 211705 మంది ఉపాధ్యాయులు పనిచేస్తుంటే 24222 ప్రభుత్వబడులలో కేవలం 110275 మంది ఉపాధ్యాయులు మాత్రమే పని చేస్తున్నారు. ఈ లెక్కన ప్రయివేటు బడులలో ప్రభుత్వ బడుల కంటే టీచర్ల సంఖ్య రెట్టింపు ఉంది. కానీ, ప్రభుత్వ ప్రాథమికబడుల్లో ఒకరిద్దరు టీచర్లతో నెట్టుకొస్తున్నారు. ఇప్పటికైనా విద్యాకమిషన్, రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక విద్యావ్యవస్థ బాగుకోసం ఏం చేస్తే బాగుంటుందో ఉపాధ్యాయులు, మేధావులు, విద్యావేత్తలతో చర్చించి ప్రణాళికలు రూపొందించాలి.

# యుద్ధాలు ఆపాలని ప్రపంచ శాస్త్రవేత్తల వినతి

మానవీయ విలువల్ని దృష్టిలో పెట్టుకుని, ప్రస్తుతం (2026) జరుగుతున్న యుద్ధాలన్నింటినీ తక్షణం ఆపాలని ప్రపంచ శాస్త్రవేత్తలు కోరారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ పరిశోధనాశాలల్లోని శాస్త్రవేత్తలు, వివిధ విశ్వ విద్యాలయాల్లో పరిశోధనలు చేస్తున్న ప్రొఫెసర్లు సంతకాలు చేసి, ఐక్యరాజ్యసమితికి పంపారు. వీరి సంఖ్య నాలుగు వేలకు మించి ఉంది. ఇందులో అన్ని దేశాల వైజ్ఞానికులతో పాటు మన భారతీయ శాస్త్రవేత్తలు కూడా గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. ఇది మనం సంతోషించాల్సిన విషయం. సంతకాలు చేసిన వారిలో నోబెల్ బహుమతి గ్రహీతలు (14), దిరక్ ప్రయిజ్ గ్రహీతలు (34) బ్రేక్ త్రూప్రయిజ్ (20) ఫీల్డ్ మెడల్ (5), ఉల్ఫా ప్రయిజ్ (4) వంటి ప్రతిష్టాత్మకమైన బహుమతులు స్వీకరించిన వారు ఉన్నారు. వీరంతా ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటానియో గుట్రెస్‌కు ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూకు, అతని మిత్రుడికి కలిపి లేఖ రాశారు. లేఖలో వాళ్లు రాసిన అంశాలన్నీ అందరూ ఆలోచించదగినవి. శాస్త్రవేత్త అయినవాడు మొదట మానవవాది అవుతాడని నేను ఎప్పుడూ చెపుతుంటాను. ఆ




విషయమే ఈ నాలుగు వేల మంది శాస్త్రవేత్తల చొరవతో మరోసారి రుజువైంది.అక్టోబర్ 2023లో హమాస్ దాడులు చేసింది నిజమే! దాన్ని శాస్త్రవేత్తలంతా ఖండించారు. అయితే ఆ సాకుతో ఇజ్రాయిల్ ఏళ్లకేళ్లు ఇతర దేశాల మీద దాడులు చేయడం మానవ హననానికి దారితీసింది కదా? దానికితోడు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను యుద్ధంలోకి లాగడం, ఆయన అనాలోచితంగా యుద్ధానికి పూనుకోవడం మనుషులైన వారెవరూ హర్షించరు. నోబెల్ శాంతి బహుమతి కావాలని అంగలార్చినవాడు ఒక "వార్ క్రిమినల్"గా మిగిలిపోవడం ఏమైనా బావుందా? అమెరికన్ పౌరులే జరుగుతున్న యుద్ధాన్ని తీవ్రంగా నిరసిస్తున్నారు కదా? మరి ఆ విషయం అమెరికా అధ్యక్షుడు పట్టించుకోడా? ఇంతెందుకూ? అమెరికా దేశ ఉపాధ్యక్షుడే "యుద్ధం ఒక తప్పుడు నిర్ణయమని"- చెప్పి, తనను తాను ఆ నిర్ణయానికి దూరం చేసుకున్నాడు కదా? ఇప్పుడు తక్షణం యుద్ధం ఆపి, బందీలుగా నిర్భందించిన వారిని వెంటనే విడుదల చేయాలి.

## మేకప్" వేసుకుని పడుకుంటే ఏం జరుగుతుందో తెలుసా? - నిపుణులు ఏం చెప్తున్నారంటే!

: ఈ రోజుల్లో మేకప్ ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగమైపోయింది. అయితే, ఈ విషయంలో కొందరు కొన్ని షార్ట్‌కట్స్ ఫాలో అవుతుంటారు. మరి, ఇవి మంచివో,కావో ఇప్పుడు తెలుసుకుందాం!మేకప్?పై మేకప్ వద్దు : ఆఫీస్ పూర్తవగానే నేరుగా ఫంక్షన్?కు వెళ్లాల్సి వచ్చినప్పుడు, చాలామంది ఉదయం వేసుకున్న మేకప్?పైనే తిరిగి టచప్ చేస్తుంటారు. కానీ, అలా చేయవద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే, మేకప్ పైన వేసే మేకప్ సరిగా సెట్ అవ్వదని సూచిస్తున్నారు. పైగా ఎబ్బెట్టుగా కనిపిస్తుందట. చర్మం బాగా ఎండిపోయినట్లు, నిర్జీవంగా మారిపోవడమే కాకుండా మొటిమలు కూడా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు.సన్?స్క్రీన్ తప్పనిసరి : చాలామంది మేకప్ వేసుకున్నాం కదా, ఇంక సన్?స్క్రీన్ అవసరం ఉండదులే అనుకుంటారు. కానీ, అది మంచిది కాదంటున్నారు నిపుణులు. మిగతా సమయాల్లో ఎలా ఉన్నా మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లాల్సి వస్తే తప్పకుండా సన్‌స్క్రీన్ రాసుకోవాలని సూచిస్తున్నారు. ఎందుకంటే, సూర్యుడి నుంచి వచ్చే అతినీల లోహిత కిరణాల నుంచి చర్మాన్ని రక్షించగలిగేది సన్‌స్క్రీన్ ఒక్కటేనట. సన్‌స్క్రీన్ రాసుకున్న తర్వాత దాని మీద మామూలుగా మేకప్ వేసుకున్నా సెట్ అవుతుందట. వాతావరణం లేదా సీజన్ ఏదైనా, ప్రతిరోజూ సన్‌స్క్రీన్ అప్లై చేయడం తప్పనిసరి అని ఝఎ–శీఎశ్రీఱఅఱఎ పేర్కొంది.సౌందర్య సంరక్షణకు 'రోజ్‌వాటర్' – మీరు ఎలా ఉపయోగిస్తున్నారు



బ్రష్?లు క్లీన్ చేస్తున్నారా? : మనం రోజూ ఉపయోగించే మేకప్ బ్రష్‌లను తరచూ శుభ్రం చేయాలంటున్నారు నిపుణులు. ఎందుకం టే, క్లీన్ చేయని బ్రష్‌లపై బ్యాక్టీరియా చేరుతు ందట. వాటిని తిరిగి ఉపయోగిస్తే లేనిపోని చర్మ సమస్యలు కొని తెచ్చుకున్నట్లే అని చెబుతున్నారు. అందుకే, మేకప్?కి ఉపయోగించే బ్రష్‌లను ఎప్పటికప్పుడు క్లీన్ చేయడం తప్పనిసరి.డ్రయర్‌తో తల ఆరబె డుతున్నారా? : ఉదయాన్నే లేచి, తలస్నానం చేసేసరికే ఆఫీస్‌కు టైం అవుతుంది. ఇక తల ఆరబెట్టుకునే టైం ఉండదు. అందుకే చాలామంది హెయిర్ డ్రయర్‌తో ఆరబెట్టేసి, స్ట్రెయిట్‌నర్‌తో స్ట్రెయిట్ చేసేసి, నచ్చిన హెయిర్ స్టైల్ వేసేసుకుంటారు. కానీ, దానివల్ల జుట్టు ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు నిపుణులు. హెయిర్ డ్రయర్స్, స్ట్రెయిట్?నర్స్, కర్లర్స్ ఇవన్నీ ఎక్కువ వేడిని విడుదల చేస్తాయట. దీంతో జుట్టులో ఉండే సహజ నూనెలు ఆవిరైపో తాయి. కాసేపటికే జుట్టు నిర్జీవంగా గరుకుగ తయారవుతుంది. కాబట్టి, హెడ్‌బాత్? చేసిన తర్వాత జుట్టుని సహజంగా ఆరనిస్తేనే అన్ని విధాలా మేలు. అలాగే, తడిగా ఉన్న జుఇలా చేస్తే మీ చర్మానికి మీరే హాని తలపెట్టినట్లవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో ముందు మీ ముఖానికి ఉన్న మేకప్?ను పూర్తిగా తొలగించుకోవాలట. లేదంటే, మేకప్ అవశేషాలతో చర్మ రంధ్రాలు మూసుకుపోయి మృతకణాలు, మొటిమల సమస్యలు వచ్చే ప్రమాదం ఉందట.గడువు తేదీ గమనిస్తున్నారా? : మేకప్ సామగ్రి కొన్న తర్వాత అవి ఎన్ని రోజులు ఇంట్లో అలాగే ఉన్నా వాటిని వినియోగిస్తునే ఉంటాం. కానీ, వీటి గడువు తేదీని కూడా ఎప్పటికప్పుడు గమనించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఒకవేళ గడువు తేది దాటిన ఉత్పత్తులను ఉపయోగిస్తే అలర్జీలు, చర్మ సంబంధిత సమస్యలు తలెత్తే ప్రమాదం ఎక్కువగా ఉందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి ఎక్స్‌పైరీ తేదీని బట్టి ఏడాదికోసారి మేకప్ ఉత్పత్తులు మార్చడం మంచిదట.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## చంద్రుని చేరుకునే తరుణం ఆసన్నమైంది- 'ఆర్టెమిస్ II కౌంట్‌డౌన్ స్టార్ట్

నాసా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్టెమిస్ ×× మిషన్ ప్రయోగానికి సమయం ఆసన్నమైంది. ఈ మిషన్?ను ఏప్రిల్ 1, 2026న సాయంత్రం 6:24 గంటలకు () లేదా ఏప్రిల్ 2, 2026న ఉదయం 3:54 గంటలకు () ప్రయోగించేందుకు సిద్ధమయింది. ఈ మిషన్ ద్వారా నాసా దాదాపు 53 సంవత్సరాల తర్వాత (1972 నాటి అపోలో 17 తర్వాత) చంద్రుడిపైకి మానవులను మరోసారి పంపించేందుకు ప్రయత్నిస్తోంది. వాస్తవానికి ఈ ఏడాది ప్రారంభంలోనే ఈ మిషన్?ను ప్రయోగించేందుకు ప్లాన్ చేశారు. అయితే ఇంధన లీకేజీలు, ఇతర సాంకేతిక సమస్యల కారణంగా పలుమార్లు వాయిదా వేస్తూ వచ్చారు. ఎట్టకేలకూ ఇప్పుడు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రయోగానికి సంబంధించిన కౌంట్?డౌన్ ప్రారంభమయింది. మిషన్?లో భాగంగా ఏప్రిల్ 2, 2026న ఓరియన్ స్పేıక్రాఫ్ట్‌లో ముగ్గురు పురుషులు, ఒక మహిళ బయలుదేరనున్నారు.క్రిస్టినా కోచ్ (మిషన్ స్పెషలిస్ట్)జెరెమీ హాన్సెన్, కెనడియన్ వ్యోమగామి (మిషన్ స్పెషలిస్ట్)నాసా ఈ నలుగురు వ్యోమగాములను భూమి నుంచి మునుపెన్నడూ లేనంత దూరం పంపించేందుకు ప్రయత్నిస్తోంది. దీనిలో భాగంగా ఓరియన్ స్పేస్?క్రాఫ్ట్ వ్యోమగాములను భూమి నుంచి 2,30,000 మైళ్లకు పైగా ఉన్న చంద్రుడి అత్యంత దూరపు బిందువు వద్దకు తీసుకువెళ్లి, తిరిగి "ఫ్రీ-రిటర్న్" పథంలో భూమికి వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ చారిత్రాత్మక మిషన్?లో వ్యోమగాములు దాదాపు 10 రోజులు చంద్రుని చుట్టూ కక్ష్యలో ప్రయాణించనున్నారు.ఈ స్పేస్ మిషన్?ను రియల్ టైమ్‌లో ట్రాక్ చేసేందుకు వీలుగా నాసా ఇటీవలే "హూ=హూఔ"ని కూడా పరిచయం చేసింది. దీంతో భూమిపై నుంచే "ఆర్టెమిస్ ××" మిషన్‌ను నిజ సమయంలో ట్రాక్ చేసే అవకాశం లభిస్తుంది. ఇంకా చీూహూ యాప్ "ఆగ్మెంటెడ్ రియాలిటీ" ట్రాకర్ ద్వారా ఈ అనుభవాన్ని మరింత విస్తరిస్తోంది. దీనిపై మరిన్ని వివరాలు తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండి.ఈ మిషన్ ఎందుకు?: అన్నీ



సవ్యంగా సాగితే ఈ మిషన్ చంద్రునిపై స్థిరమైన మానవ ఉనికిని స్థాపించాలనే నాసా ఆశయంలో కీలకమైన మైలురాయిగా నిలువనుంది. ఇది భవిష్యత్తు మూన్? మిషన్?లకు మార్గాన్ని సుగమం చేయడంతో పాటు అంగారక గ్రహానికి సిబ్బందితో కూడిన మిషన్‌కు పునాదిగా

## ప్రాణాయామంతో "ఒత్తిడి' తగ్గుతుందా? - నిపుణులు ఏమంటున్నారంటే!



ప్రస్తుతం చాలామంది జీవితాల్లో యోగా ఓ భాగమైపోయింది. దీనివల్ల శారీరకంగానే కాదు, మానసికంగానూ ఎన్నో ప్రయోజనాలను పొందచ్చు. అయితే, యోగా అంటే ఆసనాలు మాత్రమే అనుకుంటారు చాలామంది. దాంట్లో ప్రాణాయామం కూడా ఉంటుంది. యోగాసనాలు శరీరాన్ని ఫిట్?గా, ఆరోగ్యంగా ఉంచడానికి ఉపయోగపడితే ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని కాపాడేందుకు తోడ్పడ ుతుంది. మానవ శరీరంలో ఉండే ప్రాణ, అపాన, సమాన, ఉదాన, వ్యాన అనే పంచ ప్రాణాలను అనుసంధానం చేసేందుకు ప్రాణాయామం ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ పంచ ప్రాణాలు జీవక్రియ, జీర్ణక్రియ, రక్త సరఫరా, నరాల వ్యవస్థ, విసర్జనలు చక్కగా పని చేసేందుకు దోహదపడతాయని అంటున్నారు. ఈ క్రమంలో ప్రాణాయామం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం!గుండె లయ : ప్రాణాయామం హృదయనాళ పనితీరును మెరుగుపరచడంతో పాటు ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇది రక్తపోటు, హృదయ స్పందన రేటును నియంత్రించడం ద్వారా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుందంటున్నారు నిపుణులు. లోతైన శ్వాస అనేది పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థను ప్రేరేపించి శరీరాన్ని ప్రశాంత పరుస్తుందని పేర్కొంటున్నారు. ప్రాణాయామం క్యాన్సర్, హృదయ సంబంధ వ్యాధులతో బాధపడుతున్న వారికి కూడా సహాయపడుతుందని చీధ్యయనం పేర్కొంది.నిద్రలో భయం, హఠాత్తుగా మెలకువ! – 'నైట్ టెర్రర్' వేధిస్తోందా? ఊపిరితిత్తులను ఆక్సిజన్‌తో నింపడానికి : ప్రాణాయామం ప్రధానంగా శ్వాస తీసుకునే పద్ధతిని క్రమబద్ధీకరిస్తుంది. ఇది అతిగా శ్వాస తీసుకోవడాన్ని తగ్గించి, శరీరంలో కార్బన్ డయాక్సైడ్ స్థాయిలను సాధారణ స్థితికి తెస్తుంది. అంతేకాదు, శ్వాసనాళాల సంకోచాన్ని అరికట్టి ఆయాసం రాకుండా చేస్తుందంటున్నారు నిపుణులు. ఇది శ్వాసకండరాల బలాన్ని పెంచి, ఊపిరితిత్తులలోని ఐదు విభాగాలకు ఆక్సిజన్ అందేలా చేస్తుందని చెబుతున్నాం ు.వేగస్ నరాల ఉత్తేజితం: వేగస్ నరం జీర్ణక్రియ, గుండె వేగం, శ్వాస నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. డయాఫ్రమాటిక్ శ్వాస (కడుపు భాగం కదిలేలా, నెమ్మదిగా, లోతుగా పీల్చే శ్వాస) ఈ నరాన్ని ఉత్తేజితం చేసి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుందంటున్నారు నిపుణులు. అలాగే, మెదడు పనితీరును వేగవంతం చేస్తుందట.జీర్ణక్రియ మెరుగుదల: ప్రాణాయామం జీర్ణ అవయవాలకు రక్త ప్రసరణను పెంచుతుంది. పొట్ట భాగంలో జరిగే మృదువైన కదలికల వల్ల గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయంటున్నారు నిపుణులు. ప్రాణాయామం శరీర ప్రసరణ ప్రక్రియను మెరుగుపరుస్తుంది, శ్వాసకోశ వ్యవస్థను పెంచుతుంది, ఉబ్బసం వంటి రోగలక్షణ పరిస్థితులలో సహాయపడుతుందని ర్నల్ ప్రచురించింది.శరీర, మనస్సు ఒత్తిడి నివారణ: రక్తం, ఊపిరితిత్తుల్లో, ఇతర అవయవాల్లో ఆక్సిజన్ సరఫరా వేగంగా జరిగి వాటి పనితీరు మెరగుపడుతుందంటున్నారు నిపుణులు. శరీరంలో సానుకూల, ప్రతికూల ఒత్తిడిపై ఫలితాన్ని చూపిస్తుందని చెబుతున్నారు. శ్వాస వ్యాయామాలు నాడీ వ్యవస్థను శాంతపరిచి, మెదడుకు ఆక్సిజన్ ప్రవాహాన్ని పెంచుతాయట. ప్రాణాయామం ఆందోళన నుంచి ఉపశమనం కలిగించి ప్రశాంత స్థితికి చేరుస్తుంది.ప్రశాంతమైన నిద్ర : ఉదయాన్నే ప్రాణాయామం చేయడం వల్ల రోజంతా క్రమబద్ధమైన లయ ఏర్పడుతుంది. అనులోమ, విలోమ, భ్రమరి వంటి పద్ధతులు శరీరంలో మెలటోనిన్ నిమెరుగుపరుస్తుందంటున్నారు నిపుణులు. అలాగే, మెదడు పనితీరును వేగవంతం చేస్తుందట.జీర్ణక్రియ మెరుగుదల: ప్రాణాయామం జీర్ణ అవయవాలకు రక్త ప్రసరణను పెంచుతుంది. పొట్ట భాగంలో జరిగే మృదువైన కదలికల వల్ల గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయంటున్నారు నిపుణులు. ప్రాణాయామం శరీర ప్రసరణ దకు దోహదపడతాయని నిపుణులు చెబుతున్నారు. భ్రమరి ప్రాణాయామం వల్ల ఏకాగ్రత, నిద్ర నాణ్యత, పారాసింపథెటిక్, శ్వాసకోశ పనితీరు మెరుగుపడుతుందనిప్రచురించింది.గ్లూకోజ్ నియంత్రణ : తక్కువ ఒత్తిడి వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. ఇది కండరాలు, కాలేయంలో గ్లైకోజెన్ నిల్వను మెరుగుపరుస్తుంది. ప్రాణాయామం ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచి శరీరం గ్లూకోజ్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి సహాయపడుతుందంటున్నారు నిపుణుల ు.రోగనిరోధక శక్తి : లోతైన శ్వాస ద్వారా అందే ఆక్సిజన్ వ్యాధికారక క్రిములతో పోరాడటానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. రక్త ప్రసరణ మెరుగుపడటం వల్ల తెల్ల రక్త కణాలు శరీరమంతా వేగంగా సరఫరా చేయబడి, రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలియజేస్తున్నారు.స్పష్టత, ఉత్పాదకత : మెదడుకు ఆక్సిజన్ సరఫరా పెరగడం వల్ల ఏకాగ్రత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, జ్ఞాపకశక్తి మెరుగుపడ ాయంటున్నారు నిపుణులు. ఇది రోజంతా మానసిక స్థిరత్వం, ఉత్సాహంగా ఉంచుతుంది.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## స్వేచ్ఛగా జీవించేందుకే ఎక్కువ ప్రాధాన్యం - "జెన్ జెడ్" కొత్త బాటలు ఇవే!



జెన్ జెడ్‌లు, ఈ పేరు వినగానే గుర్తుకువచ్చేది వారి వింతైన విధానాలే. నచ్చినవి చేస్తూ, స్వేచ్ఛగా జీవించేందుకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. అలాంటి కోవలోకి మరో విప్లవాన్ని తీసుకువచ్చారు. దాన్ని రీసెట్ జనరేషన్ ట్రెండ్?గా పిలుస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!ఐఆర్ = మైక్రో రిటైర్?మెంట్ : టేక్ బ్రేక్ బిఫోర్ యు బ్రేక్ అనే సూత్రంతో నేటి యువత మైక్రో రిటైర్‌మెంట్‌ను తెరమీదకు తెస్తోంది.కెరీర్?లో విరామం అనేది అలసిపోయిన వారికోసం మాత్రమే కాదనీ, లైఫ్?ని డిజైన్ చేసుకునే ప్రణాళికలోనే భాగమని జెన్?జీలు చెబుతున్నారు.ఐదేళ్ల పాటు పనిచేసి 6 నుంచి 12 నెలలు విశ్రాంతి తీసుకుని కొత్త ఉత్సాహం, నైపుణ్యాలతో మళ్లీ పనిలో చేరడమే దీని ఉద్దేశం.ప్రస్తుతం సంపన్న భారతీయులు మొత్తం జీవితంలో రెండు, మూడు విరామాలు తీసుకునే ట్రెండ్ నడుస్తోంది.తొలిసారి తీసుకున్న స్వల్ప విరామం తర్వాత 87 % జీవన నాణ్యత మెరుగుపడి దని నివేదికలు చెబుతున్నాయి.దీనివల్ల మానసిక, శారీరక ఉల్లాసం పెరగడమే ఇందుకు కారణమంటున్నారు నిపుణులు.లెస్ = లివ్ ఈజీ, స్పెండ్ స్మార్ట్ : కంటికి నచ్చినవన్నీ కొనే 'హాల్ కల్చర్'?కు తెరదించుతూ 'లివ్ ఈజీ, స్పెండ్ స్మార్ట్' అనే కొత్త ట్రెండ్ తీసుకువస్తున్నారు.డి-ఇన్ఫ్లూయెన్సింగగా చెప్పుకొంటున్న ఈ పోకడను సామాజిక మాధ్యమాల్లో కూడా మద్దతు లభిస్తోంది. కుప్పలు, కుప్పలుగా వస్తువులను కొనకుండా 'ఇది నాకు నిజంగా అవసరమా?' అని ఆలోచించడమే డీ-ఇన్ఫ్లూయెన్సింగ్.

ఇందులో భాగంగా ఏది తీసుకున్నా 'నాకు ఇది అవసరమా కాదా' అని ఆలోచించి ఖర్చు చేయడమే వీరి సక్సెస్ మంత్రగా చెప్పకొంటున్నారు.ఇలాంటి బంధాలను వదులుకుంటేనే మంచిదట - నిపుణుల సూచనలు ఇవే!జెన్ = జీరో ఎక్సెస్ నాయిస్, ప్రశాంతతే పరమావధి : టార్గెట్?లు, మీటింగ్?లు, డెడ్? లైన్లు ఇలా ఎన్నో కారణాలతో నేటి ఉద్యోగుల్లో ప్రశాంతత కొరవడుతుండటంతో జీరో ఎక్సెస్ నాయిస్ (జెన్) ఫార్ములాను పాటిస్తున్నారు.

మనశ్శాంతినే స్టేటస్ గుర్తుగా మార్చుకోవడం దీని ముఖ్య ఉద్దేశం.దీనికోసం వీలు చేసుకొని మరీ ప్రకృతి ఒడిలో సేద తీరుతూ ప్రశాంతమైన ఉదయాలను ఆస్వాదించడానికి మొగ్గు చూపుతున్నారు.భారత్?లో 'వెల్‌నెస్ టూరిజం' 12 % పెరగడమే ఇందుకు నిదర్శనం.టైడ్ = టైం డిపెండెంట్, డిజిటల్ ఈక్విటీ సమయంపై స్వేచ్ఛ : 9 నుంచి 5 గంటల పని వేళలకు విముఖత ప్రకటిస్తూ టైమ్ డిపెండెంట్, డిజిటల్ ఈక్విట= ఎర్న్ న్యాచురల్లీ, ఎక్జిట్ రెగ్యులర్లీ, గార్డ్ యువర్‌సెల్ఫ్ : ఈ నినాదంతో ఉత్సాహమే నిజమైన సంపద అంటున్నారు.కష్టపడి నెట్టుకొచ్చే విధానం నుంచి వ్యూహాత్మక విరామం వైపు వీరు అడుగులు పడుతున్నాయి.స్వల్పకాలిక హడావుడి కంటే స్థిరమైన విజయాన్ని సాధించడమే లక్ష్యంగా ఈ ట్రెండ్ కొనసాగుతోంది.నిద్ర, విశ్రాంతి వంటివి ప్రస్తుతం ఆకాంక్షిత లక్ష్యాలుగా మారుతున్నాయి. కార్పొరేట్ నిచ్చెన ఎక్కడం కంటే జీవన సమతుల్యత పైనే జెన్?జెడ్?లు ఎక్కువ దృష్టి పెడుతున్నారని కొన్ని సర్వేల్లో తేలింది.ఐపీ=ిికి (టీఐడీఈ) స్వాగతం పలుకుతున్నారు.దీనివారి పరిభాషలో టైడ్ అని పిలుస్తున్నారు. సామగ్రిలో కాదు స్వేచ్ఛలో పెట్టుబడి పెట్టాలి అనేది వీరి నియమంగా మారుతుంది.దీని ద్వారా రియల్ ఎస్టేట్ వంటి స్థిరాస్తుల్లో కాకుండా క్షణాల్లో డబ్బుగా మలచగలిగే స్టాక్స్, సిప్?లో పెట్టుబడులు పెట్టడం ట్రెండ్?గా మారింది.ల కోసం కాకుండా ఇష్టంగా చేయాలనిపించే పని ప్రదేశాన్ని ఎంచుకోవడమే ఇందులోని ముఖ్య ఉద్దేశం.ప్రపంచవ్యాప్తంగా ఉన్న పని ప్రదేశాల్లో ఫ్రీలాన్సింగ్ సేవలు 46.6 శాతం పెరగడం ఈ పోకడను సమర్థిస్తోంది.

ఎనర్జీ = ఎర్న్ న్యాచురల్లీ, ఎక్జిట్ రెగ్యులర్లీ, గార్డ్ యువర్‌సెల్ఫ్ : ఈ నినాదంతో ఉత్సాహమే నిజమైన సంపద అంటున్నారు.కష్టపడి నెట్టుకొచ్చే విధానం నుంచి వ్యూహాత్మక విరామం వైపు వీరు అడుగులు పడుతున్నాయి.స్వల్పకాలిక హడావుడి కంటే స్థిరమైన విజయాన్ని సాధిం చడమే లక్ష్యంగా ఈ ట్రెండ్ కొనసాగు తోంది.నిద్ర, విశ్రాంతి వంటివి ప్రస్తుతం ఆకాంక్షిత లక్ష్యాలుగా మారుతున్నాయి. కార్పొరేట్ నిచ్చెన ఎక్కడం కంటే జీవన సమతుల్యత పైనే జెన్?జెడ్?లు ఎక్కువ దృష్టి పెడుతున్నారని కొన్ని సర్వేల్లో తేలింది.ఐపీ= ఇంటెన్షనల్ పేరెంటింగ్ : తక్కువ మంది పిల్లలు, అదీ ఆలస్యంగా, అంటూ ఇంటెన్షనల్ పేరెంటింగ్ అనే ధోరణి జెన్? జెడ్?లో పెరుగుతోంది.

ఆర్థికంగా, మానసికంగా సిద్ధపడిన తర్వాతే అదీ ముప్పై, నలభై ఏళ్లకైనా సరే అప్పుడే పిల్లల్నికంటున్నారు.ఎక్కువ మంది సంతానం కంటే ఒక్కరిని కని అన్ని సౌకర్యాలు అందించడం మంచిదని వీరు భావిస్తున్నారు.మన దేశంలో నలభై ఏళ్ల తర్వాతే తొలి బిడ్డకు జన్మనిచ్చే మహిళల సంఖ్య గణనీయంగా పెరగడమే దీనికి నిదర్శనం.ఆర్థిక ప్రణాళిక ఉంటేనే :ఈ రీసెట్ పద్ధతి వినడానికి బాగున్నా, దీని వెనుక ఆర్థిక ప్రణాళిక పక్కాగా ఉండాల్సిందే.అందుకే యువత ఫైనాన్షియల్ ఇండిపెండెన్స్, రిటైర్ ఎర్లీ సూత్రాన్ని అమలు చేస్తోంది.తక్కువ వయసులోనే అవసరమైన పొదుపు చేస్తున్నారు. తద్వారా ఉద్యోగం వదిలేసినా, ఆర్థికంగా ఇబ్బంది పడకుండా జాగ్రత్త పడుతున్నారు.కంపెనీలు కూడా ఈ మార్పును గమనించి, తమ ఉద్యోగులకు తగిన విరామాలు ఇచ్చేలా పాలసీలను మారుస్తున్నాయి.40 ఏళ్ల సుదీర్ఘ ఉద్యోగం కంటే, చిన్నచిన్న విరామాలు మనిషిని మరింత సమర్థంగా మారుస్తాయని నేటి తరం నమ్ముతుంది.

# ప్రజాపాలనతో ప్రజలకు ఒరిగిందేమీ లేదు

**– సిపిఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి**





**ములుగు జిల్లా (ప్రతినిధి) :** ప్రణాళిక లేని ప్రజాపాలనతో ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి అన్నారు
గురువారం పసర గ్రామపంచాయతీ ప్రజా పాలన గ్రామసభ రసవత్తరంగా కొనసాగింది ఈ సభకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ పలు సమస్యలపై ప్రశ్నల వర్షం కురిపించారు ప్రభుత్వం అన్ని వర్గాల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందిందని అన్నారు కోట మరియు శ్రీరామ్ పతి కాలువ క్రింద పంట పొలాలు ఎండిపోయాయని అన్నారు రైతులకు సాగునీరు అందించడంలో నీటిపారుదల శాఖ ఏ ఈ నీ నిలదీశారు అదేవిధంగా గత సంవత్సరం వడగండ్ల వానతో నష్టపోయిన పంట పొలాలకు ఒక రూపాయి కూడా నష్టపరిహారం అందలేదని అన్నారు ఈ విషయంలో ప్రజలు ప్రభుత్వ విధానంపై అసహనం వ్యక్తం చేశారు ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల పాలనలో ఒక ఎకరాకు కూడా పట్టా రాలేదని భూభారతి అమలు చేయడంలో ప్రభుత్వ విధానం లోపబూఇష్టంగా ఉన్నదని విమర్శించారు సదా బైనమాలపై నిలదీశారు కొత్త దరఖాస్తు చేసుకున్న ఏ ఒక్కరికి పెన్షన్ రాలేదని మండిపడ్డారు గ్యాస్ బుక్ చేసుకున్న తర్వాత 45 రోజులకి వస్తుందని,గ్యాస్ సబ్సిడీ పడటం లేదని ప్రజలు ఆరోపించారు ప్రభుత్వ పాఠశాలలో హెడ్మాస్టర్ పరిస్థితి ఘోరంగా ఉందని పేద బడుగు బలహీన వర్గాలు స్కూల్లో చదువుతున్నారని స్కూలుకు రావటం లేదనే పేరుతో విద్యార్థులకు టిసి ఇచ్చి పంపించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు పాఠశాలకు 25 ట్యాబులు వచ్చిన నేటి వరకు విద్యార్థులకు ఎందుకు అందించలేదని ప్రశ్నించారు మూడో వార్డు సభ్యుడు మువ్వా రామారావు మాట్లాడుతూ రెండు మూడో వార్డులలో కరెంటు పోలు లేక ప్రజలు చీకట్లోనే మగ్గుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు ఎస్సీ కాలనీలో కరెంటు వైర్లు కిందికి వేలాడబడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల మురళి విద్యుత్ శాఖ అధికారులను ప్రశ్నించారు ప్రజా పాలన నామ మాత్రమే అని ప్రజాపాలనతో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని ప్రజల సమయాన్ని వృధా చేశారని పలువురు విమర్శించారు గ్రామ సభకు అధికారుల హాజరు శాతం సరిగా లేదని సమాధానం దాటవేత
ధోరణి ఉందని ప్రజలు విమర్శించారు.

# డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో ఉపయోగపడే పోషకం ఇది.. ఎందులో లభిస్తుందంటే



చక్కెర తినాలనే కోరిక (షుగర్ క్రేవింగ్స్) చాలా మందిలో సాధారణంగా కనిపించే సమస్య. అయితే ఈ కోరికలను అదుపులో పెట్టుకోకుండా తరచుగా తీపి పదార్థాలు తీసుకుంటే, ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం పడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో పోషకాహార నిపుణులు షుగర్ క్రేవింగ్స్‌ను నియంత్రించడానికి సులభమైన మార్గాలను సూచించారు. ముఖ్యంగా క్రోమియం అనే ఖనిజం అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలని నిపుణులు తెలియజేస్తున్నారు. క్రోమియం శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది ఇన్సులిన్ పనితీరును మెరుగుపరచడంతో పాటు, ఆకలి, తీపి పదార్థాలపై కోరికలను తగ్గించడంలో సహాయపడుతుంది. క్రోమియం పికోలినేట్ అనే రూపంలో ఈ ఖనిజం సప్లిమెంట్లలో ఎక్కువగా లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇది ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారిలో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో ఉపయోగపడుతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి.వీటిని తీసుకోవాలి..క్రోమియం అధికంగా ఉండే ఆహారాలలో బ్రోకలీ ముఖ్యమైనది. ఇది పోషకాలు సమృద్ధిగా ఉండే కూరగాయగా మాత్రమే కాకుండా, రోజువారీ క్రోమియం అవసరాన్ని కూడా కొంతవరకు తీర్చగలదు. అలాగే దాల్చిన చెక్క (సినమన్) కూడా సహజంగా క్రోమియం అందించే పదార్థంగా భావించబడుతుంది. ఇది రుచిని పెంచడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. బెర్రీలు కూడా క్రోమియంకు మంచి వనరులుగా పరిగణించబడుతున్నాయి. బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు వంటి పండ్లు తీపి రుచితో పాటు శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. ఈ ఆహారాలను రోజువారీ డైట్‌లో చేర్చడం ద్వారా శరీరానికి సహజంగా క్రోమియం అందించవచ్చని నిపుణులు చెబుతున్నారు. అయితే ఏ ఆహారం అయినా మితంగా తీసుకోవడం ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. సమతుల్య ఆహారం పాటించడం ద్వారా మాత్రమే షుగర్ క్రేవింగ్స్‌ను నియంత్రించవచ్చు. ఒకే పదార్థంపై ఆధారపడకుండా వివిధ రకాల పోషకాలు ఉన్న ఆహారాలను తీసుకోవడం అవసరం.
షుగర్ క్రేవింగ్స్‌ను తగ్గించుకోవచ్చు..ఇంకా ముఖ్యమైన విషయం ఏమిటంటే టైప్-2 డయాబెటిస్ ఉన్నవారిలో క్రోమియం స్థాయిలు తక్కువగా ఉండే అవకాశం ఉందని పరిశోధనలు చెబుతున్నాయి. ఇన్సులిన్ రెసిస్టెన్స్ వంటి సమస్యలతో కూడిన మెటబాలిక్ సిండ్రోమ్‌లో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుంది. వయస్సు పెరుగుతున్న కొద్దీ క్రోమియం స్థాయిలు తగ్గే అవకాశం ఉండటంతో, సరైన ఆహారంతో పాటు అవసరమైతే సప్లిమెంట్లు కూడా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. క్రోమియం ఉన్న ఆహారాలను రోజువారీ జీవనశైలిలో చేర్చడం ద్వారా షుగర్ క్రేవింగ్స్‌ను నియంత్రించడంతో పాటు, సమగ్ర ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వైద్యులు తెలియజేస్తున్నారు.

# వేసవిలో ఈ కూరగాయలను తింటే ఎంతో మేలు.. అనేక లాభాలను అందిస్తాయి..



చాలా మంది ఆహారంగా తీసుకునే ఆనపకాయ, కాకరకాయ, టిండా వంటి కూరగాయలు వేసవికాలంలో అత్యంత ఉపయోగకరమైన ఆహారంగా గుర్తింపు పొందుతున్నాయి. ఇవి సుమారు 90 నుంచి 92 శాతం వరకు నీటితో ఉండటం వల్ల శరీరాన్ని చల్లగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా డీహైడ్రేషన్ సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ఇవి సహజ హైడ్రేషన్ వనరులుగా ఉపయోగపడతాయి. దేశవ్యాప్తంగా వేడి ప్రభావం పెరుగుతున్నదని జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం కూడా హెచ్చరించింది. 2025లో నమోదైన 7,192 హీట్ స్ట్రోక్ కేసుల్లో 14 మరణాలు సంభవించడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది. భారత వాతావరణ శాఖ కూడా ఇటీవల హెచ్చరికలు జారీ చేయడంతో ఈ వేసవిలో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆహారపు అలవాట్లపై దృష్టి పెట్టడం చాలా అవసరం. ముఖ్యంగా శరీరాన్ని చల్లబరచే, నీటి శాతం అధికంగా ఉండే సీజనల్ ఆహారాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.నీటి శాతం ఎక్కువగా ఉన్నవి..ఆనపకాయ కుటుంబానికి చెందిన కూరగాయలు వేసవిలో శరీరానికి సహజంగా నీరు అందించే సీక్రెట్ వెపన్ గా పనిచేస్తాయని నిపుణులు తెలియజేస్తున్నారు. ఇవి తక్కువ కాలరీలను కలిగి ఉండటంతోపాటు సులభంగా జీర్ణమవుతాయి. శరీరంలో మెటబాలిజాన్ని సమతుల్యం చేయడంలో కూడా ఇవి సహాయపడతాయి. ఈ కూరగాయల్లో విటమిన్ సి, ఫైబర్, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు, బి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడం, రోగనిరోధక శక్తిని పెంచడం, శక్తి స్థాయిలను నిలుపుకోవడంలో సహాయపడతాయి. ఆనపకాయ వేసవిలో ఎక్కువగా లభించే కూరగాయల్లో ఒకటి. ఇందులో 90-96 శాతం వరకు నీరు ఉండటం వల్ల శరీరానికి తక్షణ హైడ్రేషన్ అందుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు ఆమ్లత్వాన్ని తగ్గిస్తుంది. ఫైబర్ అధికంగా ఉండటంతో తృప్తిని కలిగించి, బరువు నియంత్రణలో కూడా సహాయపడుతుంది. లివర్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా ఆనపకాయ ఉపయోగపడుతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి.అనేక వ్యాధులకు ఔషధాలుగా..కాకరకాయ చేదు రుచితో ఉండటంతో చాలామంది దూరంగా ఉంచినా ఇందులో ఉన్న బయో యాక్టివ్ సంయోగాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఫ్లేవనాయిడ్స్, ఆల్కలాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్స్ వంటి పదార్థాలు క్యాన్సర్, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల నివారణలో సహాయపడతాయి. ఇది శరీరంలో వాపులను తగ్గించడంలో కూడా ఉపయోగపడుతుంది.

## శ్రీ రామ్ స్వామి వారి కళ్యాణ మహోత్సవం మరియు బండ్లు తిరుగుట కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన

**– మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు**



**–మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం, బీచ్ రాజు పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని, జరుపుల తండా లో.శ్రీ రామ్ స్వామి వారి కళ్యాణ మహోత్సవం, మరియు బండ్లు తిరుగుట కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిం చిన.మ హబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ గుడిపూడి నవీన్ రావు వారి వెంట.గ్రామ సర్పంచ్ జరుపుల పద్మబిబద్రు, ఉప సర్పంచ్ అఖిల్, రామారావు, బిక్కు, రామ్ కిషన్, రాములు, భాష, రమేష్, నరేష్, సురేష్, కోటేష్, తదితరులు పాల్గొన్నారు..

## తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి హంద్రీనీవా కాలవ నుండి రెండు టీఎంసీల ప్రాజెక్టు నిర్మించాలి


**– పత్తికొండ నియోజకవర్గం బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి**



**తుగ్గలి ఏప్రిల్ 03:–**తుగ్గలి మండలంలో గత ఖరీఫ్ సీజన్లో అధిక వర్షాలు నేపథ్యంలో భారీగా నష్టపోయిన తుగ్గలి మండల రైతాంగాన్ని ఆదుకునేందుకు మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని పత్తికొండ నియోజకవర్గం బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి, డిమాండ్ చేశారు. తుగ్గలి మండలంను కరువు మండలం గా ప్రకటించాలని డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి మాట్లాడుతూ, గత వ్యవసాయ సీజన్ లో ముఖ్యంగా ఖరీఫ్ సీజన్ నందు ఆగస్టు మాసం నుండి అక్టోబర్ నెల వరకు అతివృష్టి నేపథ్యంలో ఖరీఫ్ సీజన్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆయన పేర్కొన్నారు ఎకరాకు 8 నుండి 10 కింటాలు రావలసిన పత్తి మూడు నాలుగు క్వింటాలకే పరిమితమైందని అదేవి ధంగా ఇతర వాణిజ్య పంటలు, వేరుశనగ, కంది ,ఆముదము జొన్న, మొక్కజొన్న వంటి పంటల దిగుబడి భారీగా పడిపోయిందని పెట్టుబడులు మాత్రం వేలకు వేలు పెట్టి దిగుబడి లేక రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. కావున ప్రభుత్వం స్పందించి తుగ్గలి మం దలాన్ని కరువు మండలం గా ప్రకటించి రైతుకు పంట నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమా ండ్ చేశారు. హంద్రీనీవా కాలువకు నుండి సాగునీరు వస్తున్న రెండు టీఎంసీల ప్రాజెక్టు నిర్మించాలని కార్యాచరణ చేపట్టాలని దీని నుండి 20 గ్రామాలు రైతులు బాగుపడతారు అని బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి డిమాండ్ చేశారు,
పంట కాలువలు లేని నేపథ్యంలో రైతుల ఒదరికీ సాగునీరు రావడంలేదని ఇది ప్రభుత్వం గమనించాలని ఆయన కోరారు. వాస్తవ పరిస్థి తుల్లో గమనించి తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు,

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల సొంతింటి కల సాకారం నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం

**– ప్రారంభించిన ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా**



**చౌటుప్పల్,ఏప్రిల్ 03, :**కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నిరుపేదల సొంతింటి కల సాకారం అవుతుందని ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా అన్నారు.
చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామంలో బోనకుర్తి సునీత-హరికృష్ణ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సర్పంచ్ జువ్వి నర్సింహ్మా హాజరై ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు.గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జువ్వి నర్సింహ్మా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ పథకంలో భాగంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో బోనకుర్తి సునీత-హరికృష్ణలు ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకున్నారన్నారు. పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, నిరుపేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. త్వరలోనే రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరి కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. గ్రామంలోని ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పక్కీరు శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు ఊదరి శ్రీనువాస్, ఐతరాజు లింగస్వామి శారద, రాచకొండ భార్గవ్, జీడిముడ్ల శోభ కొండల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వల్లబోతు నారాయణ,గ్రామ మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉప సర్పంచ్ లు బత్తుల శ్రీహరి, కొంతం బుచ్చిరెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఊదరి శంకర్, ఊదరి నర్సింహ, డాకొజీ సతీష్ వల్లబోతు నరేష్, సురేష్, జంగం సందీప్ బత్తుల వినోద్,తదితరులు పాల్గొన్నారు

## నేడే పత్తికొండలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగే పూజలకు తరలిరండి

**– వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షుడు జిట్టా నగేష్ యాదవ్**
**– వైసీపీ మండల కన్వీనర్ అట్ల గోపాల్ రెడ్డి**



**పత్తికొండ ఏప్రిల్ 03 :–**పత్తికొండ పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయములో శనివారం ఉదయం 9.000 గంటలకు మాజీ శాసన సభ్యురాలు, వైయస్సార్సీపి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి చెరుకులపాడు శ్రీదేవమ్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించడం జరుగుతుంది. పవిత్రమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా ఉన్న విఆర్ నాయుడు పరాయి మహిళల పట్ల వ్యవహరించిన తిరుపట్ల ఆయనను తొలగించేందుకు చంద్రబాబు నాయుడు కు దేవుడు బుద్ధి చెప్పాలని ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.కావున వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు అందరూ హాజరై పత్తికొండ పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని వైయస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్ , వైసీపీ మండల కన్వీనర్ అట్లా గోపాల్ రెడ్డి కోరారు.

# రైతులకు అండగా బిఆర్ఎస్

**- కడ్లాపూర్, రాపోల్, రైతులకు సబితా రెడ్డి పరామర్శ**
**- ఇండస్ట్రియల్ పార్క్ కొసం రైతుల పొట్ట కొడతారా..**
**- మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**







**పరిగి మార్చి 31 :** అధర్య పడొద్దు అండగా ఉంటాం రైతులకు ధహిర్యం చెప్పిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, వికారాబాద్ జిల్లా పరిగి మండలం కడ్లాపూర్, రాపోలు, రైతుల భూములను ఇండస్ట్రియల్ పార్కు పేరుతో రైతుల నుండి దౌర్జన్యంగా భూసేకరణ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రకు నిరసనగా నోటిఫికేషన్, ను వెంటనే రద్దు చేయాలని కడ్లాపూర్, రాపోల్, రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష 11వ రోజుకు చేరింది. శుక్రవారం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మెతుకు ఆనంద్, లతో కలిసి రెండు గ్రామాలకు వెళ్లి వ్యవసాయ భూములను పరిశీలించి రైతులను పరామర్శించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లా పరిగి మండలం కడ్లాపూర్, రాపోల్, గ్రామాలలో చిన్న కారు రైతులకు ఉన్న కాస్త వ్యవసాయ భములను ఇండస్ట్రియల్, పార్క్ పేరుతో దౌర్జన్యంగా భూములు, తీసుకునేందుకు ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, నిజంగా ప్రజలు, రైతుల మేలు కోరితే ఈ అసంబద్ధమైన భూసేకరణకు ఇచ్చిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని సబితా రెడ్డి, కోరారు.

**- రైతుల భూములు లాక్కోవడం దుర్మార్గమైన చర్య.. మెతుకు ఆనంద్**

ఎన్నికల సమయంలో రైతుల సంక్షేమం, భూమి రక్షణ, న్యాయమైన పరిహారం, పారదర్శక విధానాలు అమలు చేస్తామని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హామీలన్నిటిని తుంగలో తొక్కుతూ.. పేదల భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలు అమలు చేయడం దుర్మార్గమైన చర్య అని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షులు మెతుకు ఆనంద్, అన్నారు. భూ సేకరణలో చట్టబద్ధమైన ప్రక్రియలను పక్కనపెట్టి సోషల్ ఇంపాక్ట్ అసెస్మెంట్, నిర్వహించకపోవడం, గ్రామ సభ అనుమతి తీసుకోకపోవడం సరికాదన్నారు. సరైన పరిహారం, పునరావాసం ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మెతుకు ఆనంద్, అన్నారు.

**- పరిశ్రమలకు పంట భూములు లాక్కుంటారా.. మాజీ ఎమ్మెల్యే**

మీ కార్పొరేట్ సంస్థలకు గతంలో ఇండస్ట్రియల్, పార్కు కోసం సేకరించిన భూములను అప్పగించండి. పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, వికారాబాద్ జిల్లాలో టీజీఐఐసి దగ్గర ఇండస్ట్రియల్ కారిడార్ కోసం 320 ఎకరాల భూమి ఉన్నది. ఆ భూమిని కేటాయించకుండా లగచర్ల, లో రైతుల నుండి భూమిని సేకరించిన కాంగ్రెస్ ప్రభుత్వం, మళ్ళీ 20-30 కిలోమీటర్ల దూరంలోనే ఉన్న కడ్లాపూర్, రాపోల్, గ్రామాలలో 1200 ఎకరాల భూసేకరణకు నోటిఫికేషన్ ఇవ్వడం ఎంతవరకు సమంజసం అంటూ మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, మండిపడ్డారు. ఈ భూములే రైతులకు జీవనాధారం వాటిని కోల్పోతే కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు. రైతుల అభిప్రాయాలను పట్టించుకోకుండా నోటిఫికేషన్ జారీ చేయడం ప్రజా స్వామ్యానికి విరుద్ధమన్నారు. తక్షణమే భూ సేకరణ ప్రక్రియను నిలిపి వేసి, ఇప్పటి వరకు జారీ చేసిన నోటిఫికేషన్, ను రద్దు చేయాలని, మహేష్ రెడ్డి, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కడ్లాపూర్ రాపోలు గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమకు త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే ఘనంగా పరిశుద్ధ మందిరాలలో ఆరాధనలు





**వికారాబాద్ ఏప్రిల్ 4:** ఏసుక్రీస్తు ప్రేమకు త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే అని ఆయనను సిలువ వేసిన రోజును మంచి శుక్రవారం అని ఎల్ షాద్దాయ్ రాజనా మందిరం పాస్టర్ జి డానియల్ సూచించారు.వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని ఇప్పాయిపల్లి గ్రామంలో ఎల్ షాద్దాయ్ ప్రార్ధన మందిరంలో శుక్రవారం కుల్కచర్ల ముజాహిద్పూర్ అంతారం సాల్వ్ డ్ గ్రామంలకు చెందిన ఏసుక్రీస్తు భక్తులు గుడ్ ఫ్రైడే ఆరాధనలో పాల్గొని గుడ్ ఫ్రైడే ఆరాధనలు జరిగాయి. రెవరెండ్ జి డానియల్ రాజ్ ఆధ్వర్యంలో ఇప్పాయిపల్లి గ్రామంలోని ఎల్ షాద్దాయ్ ప్రార్థన మందిరంలో ఏసుక్రీస్తు లోకంలోని ప్రతి మానవుని పాపముల గురించి ప్రాణం పెట్టాడని ఆయన ఒక దైవ కుమారుడని ఆయన యొక్క ప్రాణ త్యాగం వలన మానవాళికి పాపక్షమాపణ వచ్చిందని బోధనలు చేశారు. ఆయన యందు విశ్వాసముంచిన వారు నిత్యజీవం లభిస్తుందని వారు తెలిపారు. శుక్రవారం ఆయనను సిలువ వేయబడిన రోజుని గుడ్ ఫ్రైడే అని తిరిగి మరల ఆయన మూడవ దినమున అంటే ఆదివారం పునరుత్తానం తిరిగి లేచిన రోజును ఈస్టర్ డే ను జరుపుకుంటారు.మరల ఆయన భూలోకానికి రాబోతున్నాడని వారు బోధనలు చేశారు. శుక్రవారం మరణించి మూడవ దినము అంటే ఆదివారం తిరిగి లేచిన రోజును ఈస్టర్ అని, ఈస్టర్ను పవిత్ర దినముగా యేసు క్రీస్తును నమ్మిన భక్తులు విశ్వసించి పాటిస్తారు. ఈ కార్యక్రమంలో సంఘ విశ్వాసులు సంఘ పెద్దలు ఏసుక్రీస్తు భక్తులు తదితరులు పాల్గొన్నారుద

# సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన

**- విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు**
**- అవగాహన కార్యక్రమంలో షీ టీం ఇన్చార్జ్ నర్సింలు**




**పరిగి ఏప్రిల్ 4 :** సైబర్ నేరగాళ్ల పట్ల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన షీటీం కళ బృందం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు, వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ గల బాలికల వసతి గృహంలో విద్యార్థులకు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల, గంజాయి, డ్రగ్స్, వంటి మాదకద్రవ్యాలు, మహిళలపై జరుగుతున్న దాడులు, డ్రంక్ అండ్ డ్రైవ్, వంటి అంశాలపై షీ టీం కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి షీటీం ఇన్చార్జి నర్సింలు, మాట్లాడుతూ... విద్యార్థినులు, యువతులు, మహిళల రక్షణే ధ్యేయంగా సర్కారు వేర్వేరుగా షీటీం, భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ రెండింటి విధానాలు వేరైనా ఆడపడుచులకు భద్రత, న్యాయం, వైద్యంతో పాటు మానసిక ధైర్యాన్ని అందిస్తున్నాయి. ఆకతాయిల ఆగడాలు, వారి వికృత చేష్టలతో బాధపడుతున్నామని విద్యార్థినులు, యువతులు, మహిళలు ఫిర్యాదు చేస్తే షీటీం బృందాలు మఫ్టీలో రంగంలోకి దిగుతాయి. నిఘా పెట్టి ఆకతాయిలను వలపన్ని పట్టుకుంటారన్నారు. ప్రాంతం,టైమ్? ఇవన్నీ ఫిర్యాదులో తెలియజేస్తే పోలీసులే అన్నీ చూసుకుంటారు. ఆకతాయిల నుంచి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తెలెత్తకుండా చర్యలు చేపడతమని ఆయన తెలిపారు.

**- బాల్య వివాహాలు నేరం**

చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారు. లైంగిక సంపర్కంతో బాటు, గర్భవతులు కావడం, హెచ్.ఐ.వి, రక్త హీనత సోకడానికీ, భగంధరమనే వ్యాధిరావడానికి అవకాశం ఎక్కువ ఉంది. ఈ బాలికలకు హోదా శక్తి, పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు, లైంగిక వేధింపులకు గురవుతారు. బాల్య వివాహాలతో చదువు ఆగిపోవడం, వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుంది. లేత వయస్సులో ప్రసూతి మరణాలు, శిశు మరణాలు అధిక శాతంలో సంభవిస్తాయి

**- మత్తు పదార్థాలు హానికరం**

మత్తు పదార్థాలు, గంజాయి శరీరానికి హాని చేస్తుంది. జీవితాలను అంధకారంలోకి నెట్టి వేస్తాయని పేర్కొన్నారు. క్షణికవేశంలో చేసిన పొరపాట్లకు జీవితాంతం పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. గంజాయికి అలవాటుపడి మానుకోలేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్‌లో ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, సాగు, విక్రయాలను చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్, ఉపాధ్యాయ బృందం, షీ టీం కళాబృందం, సభ్యులు సావిత్రి, శోభా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య జయంతిని శివాజీ మహారాజ్ వర్ధంతిని జరుపుకున్న నాయకులు



**ఏప్రిల్ 4:చౌడాపూర్** మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య జయంతి, అలాగేఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి నీ యువజన సంఘాల నాయకులు శుక్రవారం జరుపోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుదా పోరాటము రావడానికి భూమి భూక్తి విముక్తి ఉద్యమంగా మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వం ప్రదాన కారణంమని మధ్యయుగ భారతదేశ చరిత్రలో శివాజీ మహరాజ్ ప్రముఖ స్థానం వహించాడని, మొగలులను దీటుగా ఎదుర్కొని వారిపై పోరాటాన్ని సాగించిన ధీశాలి శివాజీ అని వారు అన్నారు. ఈయన పశ్చిమ భారతదేశంలోని మరాతా రాజ్యాన్ని స్థాపించాడు. గొప్ప విజేత, మంచి పరిపాలనా దక్షుడిగా పేరొందారు. ఆత్మస్థైర్యం, పట్టుదల, ధైర్యసాహసాలతో తన అధికారాన్ని విస్తృతం చేసుకున్నాడు. శివాజీ రాజ్యం పేరు 'స్వరాజ్య'. ఈయన ప్రధాన లక్ష్యం హిందూ ధర్మ పరిరక్షణ అని మహనీయుల ఆశయలాకోసం ప్రతి ఒక్కరు ముంధుకుసాగలని కోరడం జరిగింది .ఈ కార్యక్రమములో వికారాబాద్ జిల్లా మాల మహానాడు అద్యక్షులు బి.వెంకటేష్ యువ నాయకులు రాజలింగం బోయిని బాలరాజు కుమ్మరి లక్ష్మయ్య మహేష్ మధు రవి మరియు చిన్నారులు తదితరులు పాల్గోనడం జరిగింది.

# మొలకలను మీరు ఎలా తింటున్నారు.. నేరుగా తినకూడదు, ఎందుకంటే

మొలకలు (స్ప్రౌట్స్) ఆరోగ్యకరమైన ఆహారంగా చాలా కాలంగా మంచి పేరు సంపాదించుకున్నాయి. సలాడ్లు, చాట్స్, బ్రేక్‌ఫాస్ట్ బౌల్స్‌లో వీటిని ఎక్కువగా ఉపయోగిస్తారు. ఎక్కువగా ముడిగా తింటేనే ఆరోగ్యానికి మంచిదని చాలా మంది భావిస్తారు. బరువు తగ్గేందుకు, క్లీన్ ఈటింగ్ డైట్‌లో కూడా స్ప్రౌట్స్‌ను విస్తృతంగా సూచిస్తారు. అయితే ఆహారం ఎంత ముఖ్యమో దాన్ని ఎలా తీసుకుంటామన్నది కూడా అంతే ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. స్ప్రౌట్స్ పోషకాలను కలిగి ఉన్నప్పటికీ, ప్రతిరోజూ ముడిగా తినడం మంచిది కాకపోవచ్చునని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముడి మొలకలు తినడంలో ఒక ముఖ్యమైన సమస్య బ్యాక్టీరియా ప్రమాదం. మొలకలు వేడి, తేమ ఉన్న వాతావరణంలో పెరుగుతాయి. ఇదే పరిస్థితులు ఈ.కోలి, సాల్మొనెల్లా వంటి హానికర బ్యాక్టీరియా పెరగడానికి అనుకూలంగా ఉంటాయి.

ప్రోటీన్‌కు ప్రధాన వనరు కాదు..మొలకలు తయారీ సమయంలో కలుషితం అయితే ఈ బ్యాక్టీరియా వేగంగా పెరిగే అవకాశం ఉంటుంది. కేవలం నీటితో కడగడం వల్ల ఇవి పూర్తిగా తొలగిపోవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే మొలకలను తేలికగా ఆవిరి పట్టించడం లేదా వేయించడం ద్వారా తినడం సురక్షితమైన మార్గంగా భావిస్తున్నారు. స్ప్రౌట్స్‌ను ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారంగా చాలా మంది భావిస్తారు. అయితే ఇది పూర్తిగా నిజం కాదని కూడా నిపుణులు చెబుతున్నారు. 100 గ్రాముల స్ప్రౌట్స్‌లో కేవలం 3-4 గ్రాముల ప్రోటీన్ మాత్రమే ఉంటుంది. ఇది ఇతర ప్రోటీన్ వనరులతో పోలిస్తే తక్కువ. అందువల్ల స్ప్రౌట్స్‌ను ప్రధాన ప్రోటీన్ వనరుగా కాకుండా, ఉపాహారంగా మాత్రమే తీసుకోవడం మంచిది. సరైన ప్రోటీన్ కోసం పప్పులు, పనీర్, గుడ్లు, టోఫు, శనగలు వంటి ఆహారాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.సున్నితమైన జీర్ణ వ్యవస్థ ఉంటే..అంతేకాకుండా ముడి మొలకలు జీర్ణక్రియపై కూడా ప్రభావం చూపవచ్చు. వీటిలో అధికంగా ఫైబర్, ఫెర్మెంటబుల్ కార్బోహైడ్రేట్లు ఉండటం వల్ల కొందరికి జీర్ణ సమస్యలు రావచ్చు. ముఖ్యంగా సున్నితమైన జీర్ణ వ్యవస్థ ఉన్నవారికి లేదా ×దీూ వంటి సమస్యలు ఉన్నవారికి ఉబ్బరం, గ్యాస్, కడుపు నొప్పి వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కనుక మొలకలను తేలికగా వండి తీసుకోవడం వల్ల సులభంగా జీర్ణమవుతాయి.

ఎలా తినాలి..?మొలకలను నిల్వ చేయడం కూడా చాలా ముఖ్యమైన విషయం. ఫ్రిజ్‌లో ఉంచడం వల్ల బ్యాక్టీరియా పెరుగుదల కొంత వరకు తగ్గుతుంది, కానీ పూర్తిగా ఆగదు. అందుకే మొలకలను ఫ్రిజ్‌లో ఉంచి



24 నుంచి 48 గంటల్లోపే ఉపయోగించడం మంచిది. ఎక్కువ రోజుల పాటు నిల్వ ఉంచితే అవి చెడిపోయే ప్రమాదం ఉంటుంది. స్ప్రౌట్స్ పోషకాలు ఉన్న ఆహారం అయినప్పటికీ, వాటిని ఎలా తింటామన్నది చాలా ముఖ్యం. ముడిగా కాకుండా తేలికగా వండి తినడం, సరైన విధంగా నిల్వ చేయడం ద్వారా వాటి ప్రయోజనాలను సురక్షితంగా పొందవచ్చని పోషకాహార నిపుణులు తెలియజేస్తున్నారు.

# కేకేఆర్‌పై గెలుపుతో నేను సంతోషంగా లేను..

**• సన్‌రైజర్స్ కెప్టెన్ ఇషాన్ కిషన్ కీలక కామెంట్స్**

ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు గెలుపు బోణీ కొట్టింది. గురువారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 65 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించడం పట్ల ఎస్ఆర్‌హెచ్ కెప్టెన్ ఇషాన్ కిషన్ ఆనందాన్ని వ్యక్తం చేశాడు. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 226 పరుగులు చేసింది. సన్‌రైజర్స్ ప్లేయర్లలో హెన్రిచ్ క్లాసెన్ (35 బంతుల్లో 52 రన్స్) హాఫ్ సెంచరీ సాధించాడు. అభిషేక్ శర్మ (21 బంతుల్లో 48 రన్స్), ట్రావిస్ హెడ్ (21 బంతుల్లో 46 రన్స్). నితీశ్ కుమార్ రెడ్డి (24 బంతుల్లో 39 రన్స్) వేగంగా ఆడారు. కేకేఆర్ బౌలర్లలో బ్లెస్సింగ్ ముజరబాని 4, వైభవ్ అరోరా 2, కార్తిక్ త్యాగి, అనుకుల్ రాయ్‌లు చెరో వికెట్ పడగొట్టాడు. 227 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో కోల్‌కతా నైట్‌రైడర్స్ 16 ఓవర్లలో 161 పరుగులకు ఆలౌటైంది. కేకేఆర్ బ్యాటర్లలో అంక్రిష్ రఘువంశీ (29 బంతుల్లో 52) హాఫ్ సెంచరీ చేయగా.. రింకూ సింగ్ (25 బంతుల్లో 35 పరుగులు) రాణించాడు. సన్‌రైజర్స్ బౌలర్లలో జయదేవ్ ఉనాద్కత్ 3, మలింగ, నితీశ్‌కుమార్ రెడ్డిలు చెరో 2, హర్ష్ దూబె ఓ వికెట్ తీశారు. అయితే మ్యాచ్ అనంతరం ఎస్ఆర్‌హెచ్ కెప్టెన్ ఇషాన్ కిషన్ మాట్లాడుతూ.. ఐపీఎల్ 2026 సీజన్‌లో గెలుపు బోణీ కొట్టడం సంతోషాన్ని ఇచ్చిందన్నాడు. ఈ గెలుపు క్రెడిట్ ఓపెనర్లదేనని చెప్పుకొచ్చాడు. జట్టు ప్రదర్శనపై ఆనందాన్ని వ్యక్తం చేశాడు. కానీ వ్యక్తిగతంగా తన ఆటతీరు పట్ల సంతోషంగా లేనన్నాడు. గ్రౌండ్‌లో టీమ్ చూపిన నిబద్ధత పట్ల సంతోషంగా ఉన్నానని.. ప్రతి ఒక్కరు తమ శక్తి వంచన లేకుండా గెలుపు కోసం కృషి చేశారన్నాడు. టీమ్ నుంచి తాను కోరుకున్నది కూడా అదేనని.. ఇక ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మలు అద్భుతంగా ఆడారని మెచ్చుకున్నాడు. వారి దూకుడు కారణంగా పవర్ ప్లేలో 80 పరుగులు వచ్చాయన్నాడు. దీంతో మిగిలిన బ్యాటర్లు సింగిల్స్ తీసుకోవడానికి, పిచ్ ఎలా ఉందో అర్థం చేసుకోవడానికి అదనపు సమయం దొరికిందన్నాడు. వీరిద్దరితో పాటు ఆఖరిలో హెన్రిచ్ క్లాసెన్, నితీశ్ రెడ్డిలు గొప్పగా ఆడారన్నాడు. మొత్తంగా ఇది జట్టు విజయం అని చెప్పుకొచ్చాడు. ఇక కేకేఆర్ ఆటగాడు ఫిన్ అలెన్ ఎంతటి ప్రమాదకర ఆటగాడో అందరికి తెలుసునన్నాడు. అతడు ఒక్కసారి చెలరేగితే ఆపడం చాలా కష్టమన్నాడు. అయితే.. హర్ష్ దూబె అద్భుతమైన బంతితో అతడిని బోల్తా కొట్టించాలని తెలిపాడు. ఇక తమ బౌలర్లు అందరూ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేశారన్నాడు. ప్రతి మ్యాచ్ నుంచి తాము ఎన్నో అంశాలను నేర్చుకుంటామన్నాడు. ముఖ్యంగా ఫీల్డింగ్‌లో తాము ఇంకాస్త మెరుగుపడాల్సి ఉందన్నాడు. ఎక్స్‌ట్రాల రూపంలో 20కి పైగా పరుగులు ఇవ్వడం సరికాదన్నాడు. ఓ టీ20 మ్యాచ్‌లో 20 లేదా 10 పరుగులు కూడా పెద్ద ముప్పుగా మారుతుందన్నాడు. కాబట్టి ఫీల్డింగ్‌ను మెరుగుపరచుకునేందుకు ప్రయత్నిస్తామన్నాడు ఇషాన్ కిషన్.





# ఆర్‌సీబీతో మ్యాచ్‌కు ధోని రీఎంట్రీ..?

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరగబోయే మ్యాచ్ కోసం చిన్నస్వామి స్టేడియం సిద్ధమవుతోంది. ఈ మ్యాచ్‌ను చూడటానికి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ధోనీ కండరాల నొప్పితో బాధపడుతున్నాడు. అందుకే, అతనికి రెండు వారాల పాటు విశ్రాంతి తీసుకోమని సలహా ఇచ్చారు. అయితే, ఇప్పుడు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగే మ్యాచ్‌కు అతను అందుబాటులో ఉంటాడా లేదా అనే దానిపై ఆసక్తి నెలకొంది. రాజస్థాన్ రాయల్స్ చేతిలో చెన్నై ఘోర పరాజయం చవిచూసింది. నేడు (ఏప్రిల్ 3) చెన్నై, పంజాబ్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో తిరిగి ఫామ్‌లోకి రావాలని సీఎస్‌కే చూస్తోంది. ధోనీ కొంత మార్గదర్శకత్వం అందించి ఉంటాడని ప్రేక్షకులు భావిస్తున్నారు. అయితే, అతను నేటి మ్యాచ్‌కు అందుబాటులో ఉంటాడా లేదా అనేది సందేహాస్పదంగా ఉంది. ధోనీ ఇటీవల అక్కడ ఒక ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నాడు. ఇది అభిమానులకు శుభవార్త. చెన్నై సూపర్ కింగ్స్ ప్రదర్శన పేలవంగా ఉంటే జట్టును కాపాడటానికి ధోనీ బరిలోకి దిగవచ్చని ఈ రోజుకీ అంటున్నారు. అలాంటప్పుడు, బెంగాల్‌లో జరగనున్న మ్యాచ్‌కు ధోనీ హాజరవుతాడు. ఆర్‌సీబీ, సీఎస్‌కేల మ్యాచ్ అయినా, అభిమానులు దానిని బద్ధ శత్రువుల మధ్య పోరుగా భావిస్తారు. గత సీజన్‌లో, ఆర్‌సీబీతో జరిగిన రెండు మ్యాచ్‌లలోనూ చెన్నై ఓడిపోయింది. ఈసారి కూడా అదే ఫామ్‌ను

# నా బౌలింగ్‌లో మార్పుల వెనుక ఓ 'మిస్టరీ మ్యాన్'

**• నితీష్ కుమార్ రెడ్డి ఇంట్రెస్టింగ్ కామెంట్స్**



కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన పోరులో నితీష్ కుమార్ రెడ్డి అద్భుతమైన ప్రతిభను కనబరిచాడు. తొలుత బ్యాటింగ్‌లో 39 పరుగులు చేసిన నితీష్, ఆ తర్వాత బౌలింగ్‌లోనూ రెండు కీలక వికెట్లు తీసి సన్‌రైజర్స్ గెలుపులో కీలక పాత్ర పోషించాడు. గత సీజన్‌లో గాయాల కారణంగా ఇబ్బంది పడిన ఈ యువ ఆటగాడు, ఈ ఏడాది తన బౌలింగ్ శైలిని పూర్తిగా మార్చుకుని ప్రత్యర్థి బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. తన బౌలింగ్ మెరుగుపడటం వెనుక ఒక ప్రత్యేక వ్యక్తి ఉన్నారని నితీష్ వెల్లడించడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. విజయం అనంతరం నితీష్ మాట్లాడుతూ.. తన బౌలింగ్ మెరుగుదలపై పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. "నేను నా బౌలింగ్ విషయంలో నిరంతరం శ్రమిస్తుంటాను. గత ఏడాది గాయాల వల్ల సాధన చేయడానికి తగిన సమయం దొరకలేదు. కానీ ఈ సీజన్ ప్రారంభానికి ముందు ఒక వారం పాటు ఒక ప్రత్యేక వ్యక్తి పర్యవేక్షణలో శిక్షణ తీసుకున్నాను. ఆయన ఇచ్చిన సూచనలు ఇప్పుడు మైదానంలో అమలు చేస్తున్నాను. అయితే ఆ వ్యక్తి ఎవరనేది ఇప్పుడే బయట పెట్టను, త్వరలోనే వెల్లడిస్తాను" అని నితీష్ సస్పెన్స్ మెయింటైన్ చేశాడు. ఈడెన్ గార్డెన్స్ పిచ్ బ్యాటింగ్, బౌలింగ్ రెండింటికీ అనుకూలంగా ఉంటుందని నితీష్ పేర్కొన్నాడు. బ్యాటింగ్ చేస్తున్న సమయంలోనే పిచ్ నెమ్మదిగా ఉందని గమనించినట్లు చెప్పాడు. "కోల్‌కతా బౌలర్లు స్లో బౌన్సర్లు వేయడం చూశాక, మేము బౌలింగ్ చేసేటప్పుడు కూడా అదే వ్యూహాన్ని అనుసరించాలని నిర్ణయించుకున్నాను. రింకూ సింగ్ వంటి ప్రమాదకరమైన బ్యాటర్ వికెట్‌ను స్లో బంతి ద్వారానే పడగొట్టాను. పిచ్ పరిస్థితులను గౌరవించి బౌలింగ్ చేయడం వల్లే ఫలితం దక్కింది" అని వివరించాడు. హెన్రిచ్ క్లాసెన్‌తో కలిసి ఆడటం గొప్ప అనుభూతిని ఇచ్చిందని నితీష్ తెలిపాడు. సీనియర్ ఆటగాళ్లు ఇచ్చే సూచనలు యువ ఆటగాళ్లకు ఎంతో ఉపయోగపడతాయని అన్నాడు. అలాగే తమ బౌలింగ్ విభాగంపై వస్తున్న విమర్శలను ఆయన కొట్టిపారేశాడు. జయదేవ్ ఉనద్కత్ వంటి సీనియర్లతో పాటు హర్షల్ పటేల్, డేవిడ్ పైన్ వంటి నాణ్యమైన బౌలర్లు తమ జట్టులో ఉన్నారని, హైదరాబాద్‌లోని ఫ్లాట్ వికెట్లపై బౌలింగ్ చేయడం ఒక సవాల్ అని నితీష్ స్పష్టం చేశాడు.



## అభిషేక్ శర్మ జరిమానా
# కట్టాల్సిందే!

ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా నిన్న ఏప్రిల్ 2న ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ మధ్య ఆసక్తికర పోరు జరిగింది. ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ 65 రన్స్ భారీగా తేడాతో ఘనవిజయం సాధించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ తొలి బోణీ కొట్టింది. అయితే తొలి గెలుపు ఆనందంలో ఉన్న ఎస్ఆర్‌హెచ్ ఓపెనర్ అభిషేక్ శర్మకు మాత్రం ఎదురుదెబ్బ తగిలింది. అభిషేక్ శర్మ మ్యాచ్ ఫీజులో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) గట్టి షాక్ ఇచ్చింది. ఐపీఎల్ నిబంధనలను ఉల్లఘించిన కారణంగా మ్యాచ్ ఫీజులో కోత విధిస్తున్న ఐపీఎల్ నిర్వాహకులు తెలిపారు. ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అభిషేక్ శర్మ ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లు ఐపీఎల్ నిర్వాహకులు తేల్చారు. అందుకు అనుగుణంగా అభిషేక్ మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించేందుకు బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. దీంతో పాటు అభిషేక్ శర్మకి కూడా తన ఖాతాలో ఒక డీమెరిట్ పాయింట్ బీసీసీఐ చేర్చింది. ఐపీఎల్ రూల్స్‌లోని ఆర్టికల్ 2.3 కింద లెవెల్ 1 నేరానికి పాల్పడినట్లు అభిషేక్ శర్మ అంగీకరించినట్లు తేలింది. మ్యాచ్ రిఫరీ విధించిన జరిమానాకు అభిషేక్ శర్మ స్వీకరించడంతో ఇందులో తదుపరి విచారణ లేకుండా పోయింది. అయితే అభిషేక్ శర్మ ఏ కారణంగా జరిమానా విధించారో అనే విషయాన్ని ఐపీఎల్ తన అధికారిక ప్రకటనలో స్పష్టంగా చెప్పలేదు. అయితే ఆర్టికల్ 2.3 అనేది సాధారణంగా మ్యాచ్ జరగుతున్న సమయంలో అనుచిత భాషను మాట్లాడినా.. లేదా అసభ్య పదజాలంతో దూషించే వంటి



# నా సక్సెస్ చూసి కుళ్లుకుంటున్నారు: రహానే

ఐపీఎల్ 2026లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఈ పరాజయంతో పాటు కెప్టెన్ అజింక్య రహానే స్లో బ్యాటింగ్ (10 బంతుల్లో 8 పరుగులు)పై విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై స్పందించిన అజింక్య రహానే తన విమర్శకులను ఏకిపారేశాడు. తనపై కావాలనే ఓ ఎజెండాతో కొందరు నెగిటివ్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తాను సాధించిన విజయాలు, క్రికెట్లో సాధించిన గుర్తింపును చూసి కొందరు అసూయ పడుతున్నారని.. అందుకే చిన్న చిన్న వైఫల్యాలను కూడా పెద్దవి చేసి చూపిస్తున్నారని రహానే మండిపడ్డాడు. తాను క్రీజులో ఉండటం ఇష్టం లేని వారే ఇటువంటి విమర్శలకు దిగుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశాడు. అజింక్య రహానే తన స్లో బ్యాటింగ్ గురించి విమర్శలను తోసిపుచ్చాడు. 2023 సీజన్ నుంచి టీ20ల్లో తన స్ట్రైక్ రేట్ మునుపటి కంటే చాలా మెరుగుపడిందని, అత్యుత్తమంగా ఉందని రహానే గుర్తు చేశాడు. విమర్శలు చేసేవారు బహుశా తన గణాంకాలను సరిగ్గా చూడటం లేదని లేదా కావాలనే కళ్లు మూసుకుటున్నారని ఎద్దేవా చేశాడు. పవర్ ప్లేలో భారతీయ బ్యాటర్లలో అభిషేక్ శర్మ తర్వాత అత్యధిక స్ట్రైక్ రేట్ తనకే ఉందని.. ఇది తన ఆటలో వచ్చిన సానుకూల మార్పుకు నిదర్శనమని రహానే స్పష్టం చేశాడు. ఒక బ్యాటర్‌గా ప్రతి మ్యాచ్‌లోనూ ఒకే విధమైన వేగంతో ఆడటం సాధ్యం కాదని అజింక్య రహానే అభిప్రాయపడ్డాడు. కొన్ని సార్లు పిచ్ పరిస్థితులు లేదా బౌలర్ల వ్యూహాల నేపథ్యంలో బ్యాటింగ్‌లో ఫ్లో దొరకదని.. ఎస్ఆర్‌హెచ్ మ్యాచ్‌లో అదే జరిగిందని వివరించాడు. తన గురించి మాట్లాడే వారికి కనీస గేమ్ సెన్స్ ఉందో లేదో అని రహానే ప్రశ్నించాడు. రహానే తన సంప్రదాయక ఆటను వదిలి ఇంతలా మెరుగుపడతాడని విమర్శకులు ఊహించలేదని.. అందుకే ఇప్పుడు ఏ చిన్న అవకాశం దొరికినా విమర్శించడానికి సిద్ధమవుతున్నారని అజింక్య రహానే చురకలు అంటించాడు. తనపై వస్తున్న నెగిటివ్ కామెంట్లను తాను పట్టించుకోనని అజింక్య రహానే తేల్చి చెప్పాడు. "ప్రజలు నా గురించి పాజిటివ్‌గా మాట్లాడుకున్నా, నెగిటివ్‌గా మాట్లాడుకున్నా నాకు సంతోషమే.. కనీసం నా గురించి చర్చిస్తున్నారు కదా" అని రహానే పేర్కొన్నాడు. స్టేడియం బయట జరిగే ప్రచారాల కంటే, తన స్వయంకృషిపైనే తనకు నమ్మకం ఎక్కువని రహానే స్పష్టం చేశాడు. గత పదేళ్లుగా క్రికెట్ ఆడుతున్న తనకు ఏం చేయాలో, ఎలా ఆడాలో బాగా తెలుసని, విమర్శకుల సూచనలు తనకు అవసరం లేదని రహానే తెగేసి చెప్పాడు. ముంబై ఇండియన్స్‌పై 40 బంతుల్లో 67 పరుగులు చేసి అదరగొట్టిన అజింక్య రహానే.. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విఫలమవ్వడం కేకేఆర్ అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది. పవర్ ప్లే తర్వాత అజింక్య రహానే స్ట్రైక్ రేట్ ఒక్కసారిగా పడిపోవడం జట్టుకు సమస్యగా మారుతోంది. 227 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కెప్టెన్ ఆరంభంలోనే తడబడటం జట్టు ఓటమికి ఓ ప్రధాన కారణమైంది. వరుస ఓటములతో సతమతమవుతున్న కేకేఆర్.. తన కెప్టెన్ నుంచి కేవలం మాటలే కాకుండా మైదానంలో మెరుపు ఇన్నింగ్స్‌లను కూడా ఆశిస్తోంది.

# షాహిద్ అఫ్రిదిపై పాక్ ప్రజల ఆగ్రహం!

పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది తాజాగా సోషల్ మీడియాలో విడుదల చేసిన ఓ వీడియో సందేశం పట్ల పాక్ ప్రజలు తీవ్ర ఆగ్రవేశాలకు లోనవుతున్నారు. షాహిద్ అఫ్రిది ఇంధన ధరల పెంపుపై చేసిన కామెంట్లు ఆ దేశంలో పెనుదుమారాన్ని రేపుతున్నాయి. పాకిస్థాన్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరిన వేళ.. ఆయన ప్రభుత్వానికి మద్దతు తెలపాలని కోరడం ఈ వివాదానికి కారణమైంది. అంతర్జాతీయంగా నెలకొన్న యుద్ధ వాతావరణం వల్ల ఇంధన సంక్షోభం ఏర్పడిందని.. ఇతర దేశాలతో పోలిస్తే పాకిస్థాన్ పరిస్థితి మెరుగ్గా ఉందని షాహిద్ అఫ్రిది పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వం తీసుకునే కఠిన నిర్ణయాలను ప్రజలు సహనంతో స్వీకరించాలని, దేశాభివృద్ధి కోసం అందరూ సహకరించాలని అఫ్రిది పిలుపునిచ్చారు. ప్రస్తుతం పాకిస్థాన్ ప్రభుత్వం పెట్రోల్ ధరలను భారీగా పెంచింది. లీటరు పెట్రోల్‌పై 137 రూపాయలు, డీజిల్‌పై 184 రూపాయలు అదనపు భారం మోపడంతో కొత్త ధరలు వరుసగా.. రూ.458.40, రూ.520 లకు చేరుకున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇంధన ధరలు పెరగడంతో నిత్యావసర ధరలు కూడా భారీగా పెరిగాయి. ద్రవ్యోల్బణంతో సతమతమవుతున్న సామాన్య పౌరుడికి లీటరు పెట్రోల్ కోసం 450 రూపాయలకు పైగా వెచ్చించడం పెను భారంగా మారింది.



# ధనుష్ సెట్‌లో చాలా నిశ్శబ్దంగా ఉంటాడు
## : సంయుక్త మీనన్



మలయాళ చిత్ర పరిశ్రమ నుండి వచ్చి, టాలీవుడ్‌లో వరుస విజయాలతో 'గోల్డెన్ లెగ్'గా గుర్తింపు తెచ్చుకున్న అందాల నటి... సంయుక్త మీనన్. బింబిసార, విరూపాక్ష వంటి చిత్రాలతో తెలుగు పరిశ్రమలో ఆమె స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. పవర్ స్టార్ పవన్ చిత్రం 'భీమ్లా నాయక్'తో సంయుక్త రేంజ్ నెక్ట్స్ లెవెల్ కి వెళ్లింది. తమిళనాడులో కూడా సంయుక్తకు భారీ ఫాలోయింగ్ ఉంది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ... ధనుష్ సరసన 'సార్' (తమిళంలో వాతి) చిత్రంలో నటించిన అనుభవాన్ని ఆమె పంచుకుంది.

"ధనుష్ తో పనిచేయడం నాకు ఒక గొప్ప పాఠం లాంటిది. ఆయన సెట్‌లో చాలా నిశ్శబ్దంగా ఉంటారు. కానీ కెమెరా ముందుకు రాగానే అద్భుతమైన శక్తిని ప్రదర్శిస్తారు. ఆయన కథను ఎంచుకున్నారంటే అందులో కచ్చితంగా ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది" అని సంయుక్త ప్రశంసించింది. భవిష్యత్తులో మళ్ళీ ఆయనతో కలిసి నటించాలనే కోరికను ఆమె వ్యక్తం చేసింది.



వెంకీ అట్లూరి దర్శకత్వంలో వచ్చిన 'సార్' చిత్రం విద్యా వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతూ రూ. 100 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. ఇందులో మీనాక్షి అనే బోటనీ లెక్చరర్ పాత్రలో సంయుక్త ఒదిగిపోయింది. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, కథాబలమున్న సినిమాలను ఎంచుకోవడమే తన విజయ రహస్యమని ఆమె స్పష్టం చేసింది.





# యోధుడిగా సాయి దుర్గ తేజ్..
## ఆసక్తి రేపుతున్న కొత్త సినిమా కాన్సెప్ట్ పోస్టర్!

సుప్రీం హీరో, మెగా మేనల్లుడు సాయి దుర్గ తేజ్ తన కెరీర్‌లో 19వ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. చూఞ19 అనే వర్కింగ్ టైటిల్‌తో రానున్న ఈ సినిమాకు సంబంధించిన కాన్సెప్ట్ పోస్టర్‌ను చిత్ర బృందం సోషల్ మీడియాలో విడుదల చేసింది. ఈ పోస్టర్ సినిమాపై ఒక్కసారిగా అంచనాలను పెంచేసింది. యుగాల నాటి రహస్యాలు, ఊహకందని శక్తుల నేపథ్యంలో ఈ చిత్రం ఉండబోతోందని స్పష్టమవుతోంది.విడుదలైన పోస్టర్‌లో సాయి తేజ్ ఒక దట్టమైన అటవీ ప్రాంతంలో శక్తివంతమైన యోధుడిలా నిలబడి ఆకాశం వైపు చూస్తూ కనిపించారు. ఆకాశంలో వింత మేఘాలు, ఒక రహస్య పర్వతం, కాంతి పుంజాలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. దీనికి 'యుగాల నాటి రహస్యాలు.. ఊహకు అందని అపరిమితమైన శక్తి' అనే క్యాప్షన్ జోడించడంతో ఇదొక మైథలాజికల్ టచ్ ఉన్న కాస్మిక్ అడ్వెంచర్ డ్రామా అని తెలుస్తోంది. ఇటీవల 'క' చిత్రంతో విజయం సాధించిన యువ దర్శకులు సుజిత్, సందీప్ ఈ ప్రాజెక్ట్‌కు దర్శకత్వం వహించనున్నారు.

ఈ సినిమాతో సాయి తేజ్ నిర్మాతగా కూడా మారుతుండటం విశేషం. తన తల్లి పేరు మీద 'విజయదుర్గ ప్రొడక్షన్స్' అనే బ్యానర్‌ను స్థాపించి, ఈ చిత్రానికి నిర్మాణ భాగస్వామిగా వ్యవహరిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. త్వరలోనే నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను వెల్లడిస్తామని చిత్ర యూనిట్ తెలిపింది.

## అద్దెకు స్వస్తి.. వాటా పద్ధతిలోకి
# సింగిల్ స్క్రీన్ థియేటర్లు



హైదరాబాద్‌లోని పలు సింగిల్ స్క్రీన్ థియేటర్లు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఇప్పటివరకు కొనసాగిన అద్దె విధానానికి స్వస్తి పలికి, మల్టీప్లెక్స్‌ల తరహాలో పర్సెంటేజీ విధానంలో సినిమాలను ప్రదర్శించాలని నిర్ణయించాయి. నగరంలోని మొత్తం 23 థియేటర్లలో శుక్రవారం నుంచే ఈ కొత్త విధానం అమల్లోకి వచ్చినట్లు తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఓ ప్రకటనలో తెలిపింది.ఇంతకాలం సినిమా ప్రదర్శన కోసం పంపిణీదారులు థియేటర్ల యాజమాన్యాలకు రోజువారీగా లేదా వారానికి ఇంత అని అద్దె చెల్లించేవారు. అయితే పెరిగిన నిర్వహణ ఖర్చులు, సిబ్బంది జీతాలతో ఈ విధానం భారంగా మారిందని, థియేటర్ల మనుగడ కష్టమవుతోందని యాజమాన్యాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలోనే పర్సెంటేజీ విధానంలోకి మారాలని నిర్ణయించాయి.కొత్త విధానం ప్రకారం, సినిమా విడుదలైన మొదటి వారం వసూళ్లలో 60 శాతం, రెండో వారం 50 శాతం, మూడో వారం 40 శాతం చొప్పున వాటాను డిస్ట్రిబ్యూటర్లకు ఇవ్వనున్నారు. మిగిలిన వాటాను థియేటర్ యజమానులు తీసుకుంటారు. ప్రముఖ పంపిణీదారులు సునీల్ నారంగ్, శిరీష్ రెడ్డి వంటి వారు ఈ నిర్ణయానికి మద్దతు తెలిపారు. అయితే, మైత్రీ మూవీ మేకర్స్‌కు చెందిన పంపిణీదారు శశిధర్ రెడ్డి ఈ కొత్త నిబంధనలకు అంగీకరించలేదని సమాచారం.ప్రస్తుతానికి 23 థియేటర్లతో ప్రారంభమైన ఈ విధానాన్ని, భవిష్యత్తులో దశలవారీగా తెలంగాణలోని అన్ని సింగిల్ స్క్రీన్ థియేటర్లకు విస్తరించనున్నట్లు ప్రదర్శనకారులు తెలిపినట్టు ఫిల్మ్ ఛాంబర్ తన ప్రకటనలో పేర్కొంది.

# సోషల్ మీడియా క్వీన్‌గా హెబ్బా సందడి





: సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా, హెబ్బా సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తన రెగ్యులర్ అప్డేట్స్, వెకేషన్ ఫోటోలు మరియు గ్లామరస్ ఫోటోషూట్‌లను ఎప్పటికప్పుడు ఫ్యాన్స్‌తో పంచుకుంటూ ఉంటుంది. అందుకే ఆమెకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలోయింగ్ కూడా భారీగానే ఉంది. తాజాగా చేసిన ఈ బోల్డ్ ఫోటోషూట్ ఆమె ఫ్యాషన్ సెన్స్‌ను మరోసారి నిరూపించింది. ట్రెండీ అవుట్‌ఫిట్‌లను క్యారీ చేయడంలో తనకు సాటి ఎవరూ లేరని ఈ చిన్నది మరోసారి ప్రూవ్ చేసుకుందిప్రస్తుతం హెబ్బా పటేల్ కేవలం సినిమాలకే కాకుండా వెబ్ సిరీస్‌లపై కూడా దృష్టి పెడుతోంది. నటనకు స్కోప్ ఉన్న పాత్రలను ఎంచుకుంటూనే, అప్పుడప్పుడు స్పెషల్ సాంగ్స్‌లో మెరుస్తూ తన గ్లామర్ పవర్‌ను చూపిస్తోంది. కెరీర్ ఆరంభంలో వచ్చినంత సక్సెస్ ఇప్పుడు లేకపోయినప్పటికీ, తన క్రేజ్ ఏమాత్రం తగ్గలేదని తాజాగా వైరల్ అవుతున్న ఫోటోలే సాక్ష్యం. భవిష్యత్తులో మరిన్ని విభిన్నమైన ప్రాజెక్టులతో తెలుగు ప్రేక్షకులను పలకరించేందుకు హెబ్బా సిద్ధమవుతోంది. గ్లామర్ తో గెలుస్తున్న కుమారి: హెబ్బా పటేల్ తన బోల్డ్ లుక్స్‌తో ఎప్పుడూ ట్రెండింగ్‌లో ఉండటం కొత్తేమీ కాదు. కానీ ఈ సమ్మర్ లో ఆమె ఇస్తున్న స్టిల్స్ మాత్రం నెక్ట్స్ లెవల్‌లో ఉన్నాయి. తన అందచందాలతో సోషల్ మీడియాను షేక్ చేస్తున్న ఈ కుమారి రాబోయే సినిమాలతో బాక్సాఫీస్ వద్ద కూడా ఇలాగే అదరగొట్టాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఇక ఏది ఏమైనా, తన గ్లామర్ దాడితో హెబ్బా మరోసారి ఇంటర్నెట్ సెన్సేషన్ అయిపోయింది.

# మగవాళ్లకు ఒక రూల్.. ఆడవాళ్లకు ఒక రూలా?
## : సమాజంపై మంచు లక్ష్మి ఫైర్



ప్రముఖ సినీ నటుడు మంచు మోహన్ బాబు తనయగా కాకుండా, నటిగా, నిర్మాతగా తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న మంచు లక్ష్మి ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఇటీవల 'ఆదిపర్వం', 'దక్ష' చిత్రాలతో అలరించిన ఆమె, మార్చి చివరి వారంలో 'లేచింది మహిళా లోకం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె, మన సమాజం మహిళలను చూసే దృక్పథంపై నిప్పులు చెరిగారు.

సమాజం మహిళలను జడ్జ్ చేసే విధానాన్ని లక్ష్మి తప్పుబట్టారు. "మగవాళ్లు ఏదైనా బోల్డ్ నిర్ణయాలు తీసుకుంటే అది గొప్ప అని ప్రశంసిస్తారు. అదే ఆడవాళ్లు చేస్తే మాత్రం రకరకాలుగా మాట్లాడుకుంటారు. 'మేము చేస్తే సంసారం.. మీరు చేస్తే ఆ వ్యవహారం' అనే విధంగా ఉంటుంది. ఆ సామెతను నా నోటితో పూర్తిగా చెప్పను కానీ, మీకు అర్థమైందని అనుకుంటున్నాను" అని ఆమె చమత్కరిస్తూనే గట్టి కౌంటర్ ఇచ్చారు. ఆడవాళ్లు ఇలాగే ఉండాలి, ఇలాగే ప్రవర్తించాలి అని రూల్స్ రాసింది ఎవరని ఆమె ప్రశ్నించారు.తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఒక ఆసక్తికర విషయాన్ని లక్ష్మి పంచుకున్నారు. "నా పెళ్లి సమయంలోనే నా భర్తకు ఒక మాట చెప్పాను. నువ్వు ఏ పని చేస్తావో.. అదే పని నేను కూడా చేయగలను అని గుర్తుంచుకోమన్నాను" అని తెలిపారు. తన మాటల ప్రభావమో ఏమో కానీ, తన భర్త ఏదైనా చేయడానికి జంకుతారని, తను చేస్తే లక్ష్మి కూడా చేస్తుందనే భయం ఆయన మనసులో ఉంటుందని ఆమె సరదాగా పేర్కొన్నారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com